ఈ పేపర్ కోసం www.visionandhra.in చూడండి




# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

ప్రజా వాణి PRAJAVANI

శుక్రవారం 01 మార్చి 2024 | సంపుటి: 25 సంచిక: 291

Friday 01 March 2024 | Vol.No 25 Issue No 291

హైదరాబాద్ Hyderabad

పేజీలు: 12+8

వెల: రూ.4.00

PUBLISHED FROM: HYDERABAD,NALGONDA

www.visionandhra.in


## నిధుల సమస్యలపై ఫైనాన్స్ కమిషన్‌కు వెళ్లాలి

### ప్రత్యేక దేశం అంటూ విభజన చేస్తారా

### ఎంపి సురేశ్ తీరుపై మండిపడ్డ నిర్మలాసీతారామన్



బెంగళూరు,ఫిబ్రవరి29: దేశ విభజన వ్యాఖ్యలు చేసిన కర్ణాటకకు చెందిన కాంగ్రెస్ ఎంపీ డీకే సురేశ్‌పై కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ మండిపడ్డారు. ఆ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఓ కార్యక్రమంలో పాల్గొన్న సీతారామన్ నిధుల కేటాయింపుపై వివరణ ఇచ్చారు. బడ్జెట్ కేటాయింపుల్లో తమకు అన్యాయం జరుగుతోందని, ఇదే కొనసాగితే.. దక్షిణాది రాష్ట్రాలతో ప్రత్యేక దేశం ఏర్పాటు చేయాలనే డిమాండ్ పెరుగుతుందని ఇటీవల సురేశ్ 6

## జెనీవా వేదికగా మరోమారు పాక్‌కు చెంపదెబ్బ

### ఘాటుగా విమర్శలను తిప్పికొట్టిన భారత్

జెనీవా,ఫిబ్రవరి29 : అంతర్జాతీయ వేదికపై భారత్ ను దోషిగా నిలబెట్టాలని ప్రయత్నించిన 6

## తెలంగాణలో మెగా డిఎస్సీ నోటిఫికేషన్

# 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి చర్యలు

### ప్రకటనను విడుదల చేసిన సిఎం రేవంత్ రెడ్డి

### మార్చి 4నుంచి ఎప్రిల్ 2 వరకు దరఖాస్తుల స్వీకరణ

*నిరుద్యోగులకు తీపి కబురు అందింది. ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న వారికి తెలంగాణలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలైంది. డీఎస్సీ నోటిఫికేషన్ ను సీఎం రేవంత్‌రెడ్డి తన నివాసంలో విడుదల చేశారు. 11వేల 62 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. వీటిలో స్కూల్ అసిస్టెంట్ 2,629, భాషా పండితులు 727, పీఈటీలు 182, ఎస్జీటీలు 6,508, ప్రత్యేక కేటగిరీలో స్కూల్ అసిస్టెంట్లు 220, ఎస్జీటీలు 796 పోస్టులు ఉన్నాయి. గతంలో అప్లై చేసుకున్న వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదు. కొత్తగా దరఖాస్తు చేసుకునే వాళ్లు మాత్రం రూ.1000 ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. మార్చి 4వ తేదీ నుంచి ఏప్రిల్ 2 వరకు దరఖాస్తులు అన్ లైన్ లో స్వీకరిస్తారు. రాష్ట్ర వ్యాప్తంగా 11 చోట్ల ఆన్ లైన్ లో డీఎస్సీ పరీక్ష నిర్వహిస్తారు. పరీక్ష తేదీలను త్వరలో ప్రభుత్వం ప్రకటించనుంది. అభ్యర్థుల వయోపరిమితిని 18 ఏళ్ల నుంచి 46గా నిర్ధారించారు. కాగా గతేడాది సెప్టెంబరు 6న 5 వేల 89 పోస్టులతో జారీ చేసిన డీఎస్సీ ప్రకటనను ఫిబ్రవరి 28 బుధవారం రాత్రి రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.*




హైదరాబాద్,ఫిబ్రవరి29 : తాజాగా పోస్టులను అదనంగా పెంచి నోటిఫికేషన్ ఇచ్చింది. వీటిల్లో గత కేసీఆర్ ప్రభుత్వం జారీ చేసిన 5,089 పోస్టులు కూడా ఉన్నాయి. ఈ పోస్టులకు అదనంగా 4,957 టీచర్ పోస్టులు, మరో 1, 016 స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ పోస్టులు కలిపి మొత్తం 11, 062 పోస్టులకు కొత్త నోటిఫికేషన్‌ను ప్రభుత్వం జారీచేసింది. డీఎస్ డీఎస్సీ-2024 ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ మార్చి 4 నుంచి ప్రారంభంకానుంది. ఏప్రిల్ 2 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. అభ్యర్థులు దరఖాస్తు ఫీజు కింద రూ.1000 చెల్లించాల్సి ఉంటుంది. ప్రభుత్వ ఉద్యోగాలకు వయోపరిమితి పెంచిన నేపథ్యంలో 46 సంవత్సరాల వయసు ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే పరీక్షల తేదీలను ప్రభుత్వం ఇంకా వెల్లడించలేదు. త్వరలోనే తెలియజేస్తామని ప్రకటించింది. మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నల్లగొండ, సంగారెడ్డి జిల్లా కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించనున్నారు. గతేడాది 6

## శభాష్ పోలీస్ వీరులారా ?

### యువరైతు ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్



కరీంనగర్, ఫిబ్రవరి29 : ఓ కానిస్టేబుల్ సాహస కృత్యం వ్యక్తి ప్రాణాలు నిలిపింది. దీంతో ఇప్పుడు ఆ కానిస్టేబుల్‌ను అంతా అభినందిస్తు న్నారు. వివరాల్లోకి వెళితే..ఇంటిలో జరిగిన చిన్న గొడవ కారణంగా మనస్థాపానికి గురయ్యారు ఒక యువకుడు. దీంతో తన పొలంలో పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలో పడిపోయాడు. ఆతనిని గమనించిన పోలీస్ కానిస్టేబుల్ భుజాలపై ఎత్తుకొని పొలాల గట్ల పై నుండి రెండు కిలోమీటర్ల మేర పరుగెత్తుకుంటూ ఆసుపత్రికి తీసుకెళ్లాడు. వెంటనే చికిత్స అందించడంతో ఆ వ్యక్తి ప్రాణాలు కాపాడగలిగాడు. ఈ సంఘటన కరీంనగర్ జిల్లా వీణవంక మండలంలో చోటు చేసుకుంది. కరీంనగర్ జిల్లా వీణవంక మండలం బేతిగల్ గ్రామానికి చెందిన కుర్ర సురేష్ అనే వ్యక్తి ఇంట్లో కుటుంబ సభ్యులతో గొడవపడి పొలం 6

## భద్రాద్రి రామాలయంలో భారీ మోసం

### 18 లక్షల నగదును పక్కదారి పట్టించిన ఘనుడు



భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి29 : భద్రాద్రి రామాలయంలో భారీ మోసం వెలుగుచూసింది. ఆలయంలో కీలక బాధ్యతలు నిర్వర్తించే అధికారి చేసిన అవినీతి దందా ఆలస్యంగా బయటపడింది. మూడేళ్ల క్రితం సత్రం నిర్మాణానికి దాతలు రూ.18 లక్షల నగదును ఆలయానికి ఇచ్చారు. అయితే ఆ నిధులను సదరు ఉద్యోగి పక్కదారి పట్టించారు. భద్రాద్రి రామాలయం వద్ద గల సౌమిత్రి సదనం పక్కన నిర్మిస్తున్న సత్రానికి గత మూడేళ్ల క్రితం హైదరాబాద్‌కు చెందిన దాతలు 6

## కార్పోరేటర్ల భర్తల భూదందా

### వివాదాలు సృష్టించి డబ్బులు దండుకునే యత్నం

### ముగ్గురిని అరెస్ట్ చేసిన పోలీసులు



కరీంనగర్, ఫిబ్రవరి29 : కరీంనగర్ పట్టణంలో భూవివాదాలు సృష్టించి, అక్రమ వసూళ్లకు పాల్పడిన కేసులో పోలీసులు మరో ముగ్గురు కార్పొరేటర్ల భర్తలను అరెస్ట్ చేశారు. ఇదే కేసులో ఇద్దరు పరారీలో ఉన్నారు. బుధవారం అరెస్టయిన వారిలో 25 డివిజన్ కిసాన్ నగర్ కార్పొరేటర్ సరిత భర్త ఎడ్ల అశోక్, రెండో డివిజన్ తీగలగుట్టపల్లి కార్పొరేటర్ లావణ్య 6

# దమ్ముంటే రాండి... మల్కాజిగిరిలో తేల్చుకుందాం

### పదవులకు రాజీనామా చేసి బరిలోకి దిగుదాం

### కాళేశ్వరంపై నిజాలు చెప్పి గుట్టు విప్పుతాం

### నీళ్లు ఇవ్వలేని దుస్థితిలో సర్కార్

### డబ్బుల కోసమే బిల్డర్లకు వేధింపులు

### రేపు వారు రోడ్డెక్కడం ఖాయం

### మీడియాతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్



హైదరాబాద్,ఫిబ్రవరి29 : దమ్ముంటే రండి..మల్కాజిగిరిలో తేల్చుకుందాం.. అంటూ సిఎం రేవంత్‌కు కెటిఆర్ సవాల్ విసిరారు. తెలంగాణలో ఒక్క ఎంపీ సీటు అయినా గెలిచి చూపించాలని భారాసకు సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరిన నేపథ్యంలో.. ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఘాటుగా స్పందించారు. మీకు ధైర్యముంటే సీఎం, ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేయండి.. నేను సిరిసిల్ల ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా. ఇద్దరం కలిసి మల్కాజిగిరిలో ఎంపీగా పోటీ చేసి తేల్చుకుందాం అని ప్రతి సవాల్ విసిరారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, ముందు రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఆడబిడ్డలకు రూ.2,500 సహా ఇచ్చిన 420 హామీలు అమలు చేయాలని హితవు పలికారు. మాది మేనేజ్‌మెంట్ కోటా అయితే.. రాహుల్, ప్రియాంకా గాంధీది ఏం కోటా రేవంత్‌ది పేమెంట్ కోటానా.. అలా సీటు తెచ్చుకున్నందుకు రేవంత్.. దిల్లీకి పేమెంట్ 6

### నేడు బిఆర్ఎస్ కాళేశ్వరం టూరు

రంగారెడ్డి-పాలమూరుకు కాంగ్రెస్ నేతల పిలుపు

### ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లు విడుదల చేయండి

డిప్యూటి సిఎం భట్టికి కెటిఆర్ వినతి

## రానున్నది కురుక్షేత్ర యుద్ధమే

### నిజం గెలవాలి కార్యక్రమంలో భువనేశ్వరి



6

## ధరణి సమస్యల పరిష్కారానికి మార్గదర్శకాలు

### 1 నుంచి 9 వరకు ధరణిపై రాష్ట్రవ్యాప్త సదస్సులు

హైదరాబాద్,ఫిబ్రవరి29 : తెలంగాణలో ధరణి సమస్యల పరిష్కారానికి రేవంత్ ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేసింది. ఈ మేరకు కలెక్టర్లకు సీసీఎల్ఏ 6

## పోలీసు పాత్రలపై వివాదాస్పద వ్యాఖ్యలు

### క్షమాపణలు చెప్పిన నాగబాబు



హైదరాబాద్,ఫిబ్రవరి29 : సినీ నటుడు నాగబాబు కామెంట్స్ ఎప్పుడూ వివాదాలు రేపుతూనే ఉంటాయి. చిరంజీవి, పవన్ కల్యాణ్ స్పందించని విషయాల్లోనూ నాగబాబు రియాక్ట్ అవుతూ ఉంటారు. మెగా ఫ్యామిలీ తరపున తన వాయిస్ ను బలంగా వినిపిస్తూ ఉంటారు. అలాగే తన తమ్ముడు పవన్ 6

## నేటినుంచి ఎపిలో ఇంటర్ పరీక్షలు

### అమల్లో నిముషం నిబంధన

### సెంటర్ల వద్ద 144 సెక్షన్ అమలు

అమరావతి,ఫిబ్రవరి29 .: ఏపీలో మార్చి 1న శుక్రవారం నుంచి ప్రారంభంకానున్న ఇంటర్ వార్షిక పరీక్షల నిర్వహణకు ఇంటర్మీడియట్ బోర్డు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసింది. నిముషం నిబంధనతో పాటు, సెంటర్ల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. 6

# పవన్ వామనుడు కాదు... శల్యుడు

### జగన్‌ను తిట్టడానికే సభ పెట్టినట్లుంది

### సినిమా డైలాగులు బట్టీకొట్టిన పవన్

### మాజీమంత్రి పేర్నినాని ఘాటు విమర్శలు

అమరావతి,ఫిబ్రవరి29 : పురాణాల్లో పవన్‌ను పోల్చాలంటే శల్యుడి పాత్ర ఒక్కటే ఉందని మాజీ మంత్రి పేర్ని నాని ఎద్దేవా చేశారు. పవన్ తనకు తాను వామనుడినని చెప్పుకుంటున్నారని, కానీ ఆయన శల్యుడికన్నా తక్కువేనని అన్నారు. టీడీపీ, జనసేన సభలో కేవలం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నామస్మరణజే చేశారు. వారికి ఎందుకు ఓటు వేయాలో చెప్పలేకపోయారని వ్యాఖ్యలు చేశారు. గురువారం మాజీ మంత్రి పేర్ని నాని మీడియాతో మాట్లాడుతూ.. ప్రజల 6



## నిరుద్యోగులను నిరాశపర్చిన మెగా డిఎస్సీ

### 4 లక్షల మందికి 11,062 పోస్టుల నియామకమా

### బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ట్వీట్



హైదరాబాద్,ఫిబ్రవరి29 : మెగా డీఎస్సీ నోటిఫికేషన్ చాలా మంది బీఎడ్ అభ్యర్థులకు నిరాశ మిగిల్చిందంటూ సీఎం రేవంత్ రెడ్డిని ట్యాగ్ చేస్తూ బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ట్వీట్ 6

FORM IV

Statememt about ownership and other particulars about newspaper VISION ANDHARA to be published in the first issue every year after the last day of Fevruary

| | |
|---|---|
| 1. Place of its publication | : HYDERABAD |
| ADDRESS | : H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, |
| 2. Periodicity of its publication | : Daily |
| 3. Printer's Name | : J.NARENDER |
| Nationality | : Indian |
| Address | : PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020. |
| 4. Publisher's Name | : J.NARENDER |
| Nationality | : Indian |
| Address | : H.NO.2-2-184/A/2 Bagh Ambarpet HYDERABAD-500013 |
| 5.Editor's Name | : J.NARENDER |
| Nationality | : Indian |
| Address | : H.NO.2-2-184/A/2 Bagh Ambarpet HYDERABAD-500013 |
| 6.Names and addresses of individuals who own the newspaper and partners of shareholders holdinf More than one per cent of the total capital | : J.NARENDER Indian : H.NO.2-2-184/A/2 Bagh Ambarpet HYDERABAD-500013 |

I,J.NARENDER hereby declare that the particulars given above are true to the best of my Knowledge and belief.

Date : 01-03-2024

Sd/-

Signature of Publisher

# షర్మిల.. ఎక్కడ నుంచి పోటీ..?

కడప, : సార్వత్రిక ఎన్నికల గడువు సమీపిస్తున్న ఏపీలో రాజకీయ పార్టీలన్ని దూకుడు పెంచాయి. అన్ని పార్టీలు ప్రచార కార్యక్రమాలతో పాటు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల్ని ప్రకటిస్తున్నాయి. ఈ క్రమంలోనే లో కాంగ్రెస్ పార్టీలో కూడా ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తోంది. పిసిసి అధ్యక్షురాలిగా వైఎస్.షర్మిల బాధ్యతలు చేపట్టిన తర్వా త పార్టీ కార్యక్రమాల్లో దూకుడు పెరిగింది.దాదాపు పదేళ్లుగా ఏపీలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా నిస్తేజమై పోయింది. పార్టీ క్యాడర్ మొత్తం చెల్లాచెదురైపోయింది. ఒకప్పటి కాంగ్రెస్ శ్రేణులన్నీ వైసీపీ వెంట వెళ్లిపోయాయి. దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీని వెన్నంటి ఉన్న వర్గాల్లో చాలా వరకు జగన్ వెంట నడిచాయి. కాంగ్రెస్ పార్టీకి బలమైన ఓటు బ్యాంకులుగా ఉన్న మైనార్టీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలను జగన్ తన వైపు తిప్పుకోవడంలో విజయం సాధించారు.ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో అనూహ్యంగా ఏపీ కాంగ్రెస్‌లోకి వైఎస్ షర్మిల వచ్చారు. జనవరిలో ఆమె పిసిసి పగ్గాలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించారు. జిల్లా పర్యటనలతో పార్టీలో ఉత్సాహం నింపే ప్రయత్నం చేస్తున్నారు.పదునైన విమర్శలతో ప్రభుత్వంపై విరుచుకు పడుతున్న షర్మిల రాజకీయంగా కూడా వేడి పుట్టిస్తున్నారు. షర్మిల రాకతో ఏపీ రాజకీయాల్లో కొత్త పరిణామాలు ఉంటాయని కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నాయి. ఈ క్రమంలో సార్వత్రిక ఎన్నికల్లో షర్మిల పోటీ చేస్తుందా లేదా అనే చర్చ విస్తృతంగా జరుగుతోంది.షర్మిల వైఎస్సార్ తెలంగాణ పార్టీతో తెలంగాణలో రెండేళ్ళ క్రితమే క్రియాశీల రాజకీయాల్లో అడుగు పెట్టినా ఇప్పటి వరకు ఒక్క ఎన్నికలో కూడా పాల్గొనలేదు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ విజయావకాశాలను దెబ్బ తీయకూడదనే ఉద్దేశంతో పోటీ నుంచి తప్పుకుంటున్నట్టు ప్రకటించారు. ఆ తర్వాత తెలంగాణలో కాంగ్రెస్ విజయం సాధించింది.తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కొద్ది రోజులకే ఆమె ఏపీకి తిరిగి వచ్చేశారు. ఏపీ కాంగ్రెస్‌లో తన రాజకీయ అస్తిత్వాన్ని వెదుక్కుం టున్నారు. షర్మిల ఇప్పుడు ఎన్నికల్లో పోటీ చేస్తారా లేదా విషయంలో ఆ పార్టీ ముఖ్య నాయకుల్లో కూడా క్లారిటీ లేదు. ప్రస్తుతం ప్రధాన ప్రతిపక్షాలైన వైసీపీ, టీడీపీ వైఫల్యాలను ఎండగడుతున్న షర్మిల వచ్చే ఎన్నికల్లో ఎక్కడ నుంచి పోటీ చేస్తారనేది అందరిలో ఆసక్తి కలిగిస్తోంది .కాంగ్రెస్ పార్టీలో చేరే సమ యంలో షర్మిలకు రాజ్యసభ సభ్యత్వం దక్కు తుందని ప్రచారం జరిగింది. ఇటీవల రాజ్యసభ ఎన్నికల్లో ఆమెకు అవకాశం దక్కలేదు. దీంతో ఏపీలో జరిగే ఎన్నికల్లో షర్మిల పాల్గొంటారా లేదా అనేది ఆసక్తికరంగా మారింది.ఏపీ కాంగ్రెస్‌లో ప్రస్తుతం వన్ వే కమ్యూనికేషన్ మాత్రమే నడుస్తోందని ప్రచారం జరుగుతోంది. కాంగ్రెస్ పార్టీ వ్యవహారాలకు భిన్నంగా షర్మిల వ్యవహార శైలి ఉందనే ప్రచారం కూడా ఉంది. రఘువీరా రెడ్డి, కేవీపీ వంటి ఒకరిద్దరికి మాత్రమే షర్మిల అందుబాటులో ఉంటారని పార్టీలో ఇతర నాయకులు ఎవరికి ఆమెతో చర్చించే అవకాశం కూడా ఉండదని ప్రచారం జరుగుతోంది.పార్టీ కార్యక్రమాల నిర్వహణపై షర్మిల సిబ్బంది నుంచి అందే సమాచారం ఆధారంగా మిగిలిన వారు సమన్వయం చేసుకుంటున్నారని చెబుతున్నారు. వచ్చే ఎన్నికల్లో షర్మిల పోటీ చేస్తే మిగిలిన వారికి కూడా ఉత్సాహాన్నిస్తుందని చెబుతున్నారు. మరోవైపు షర్మిల ప్రచారానికే పరిమితం కావొచ్చనే వాదన కూ? ఉంది.కొద్ది రోజులుగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న షర్మిల కుమారుడి వివాహం పూర్తైన వెంటనే నేరుగా విజయవాడ వచ్చారు.

# పక్కా ప్రణాళిక లేకపోవడమే ఇబ్బంది



**యదార్ధవాది ప్రతినిధి, ఫిబ్రవరి 28:** వ్యవసాయ ప్రణాళికలను తయారు చేయకుండా రైతుల ఇష్టా నిష్టాలపై వ్యవసాయ ఉత్పత్తులను సాగించింది. అంత కుముందు ఉన్న వ్యవసాయ ప్రణాళికలను 2021 ?22 నుండి పూర్తిగా ఎత్తి వేసింది. మార్కెట్ ధరలను బట్టి రైతులు పంటలు పండించడమే తప్ప ప్రణాళికా బద్ధంగా వ్యవసాయ ఉత్పత్తి జరగలేదు. వ్యవసాయ ప్రణాళిక ద్వారా రాష్ట్రంలో వ్యవసాయ ఉత్పత్తులు చేయాలని జరిపిన ఆందోళనలు ప్రభుత్వం పట్టించుకోలేదు. వరి, పత్తి పంటలకు ఇచ్చిన ప్రాధాన్యం ఇతర పంటలకు ఇవ్వలేదు. రాష్ట్రంలో సాగుభూమి 21163 లక్షల ఎకరాలు కాగా, వాస్తవంగా సాగుచేసింది 11123 లక్షల ఎకరాలు మాత్రమే. అందులో యాసంగి 70 లక్షల ఎకరాలు మాత్రమే సాగయింది. అనగా వానాకాలం, యాసంగి కలిసి 200 లక్షల ఎకరాలు మాత్రమే సాగయింది. చాలామంది రైతులు చవిటి భూములలో కూడా పత్తి లాంటి పంటలు వేసి నష్టపోతున్నారు. ఏ భూమిలో ఏ పంటలు వేయాలన్నది భూసార పరీక్షలు నిర్వహించి ప్రభుత్వం ప్రణాళిక రూపొందించాలి. భూసార పరీక్షలు జరిపి రైతులకు 'సాయిల్ హెల్త్ కార్డు' ఇవ్వాలి. భూసార పరీక్షలు జరపడం పదేళ్లుగా అమలు చేయనందున రైతులు తమకు తోచిన పంటలు పండిస్తున్నారు. పప్పులు, నూనెలు, ముతకధాన్యాల ఉత్పత్తులు హెచ్చుతగ్గులకు గురవు తున్నాయి. ముతక ధాన్యాల ఉప ఉత్పత్తులు దిగుమతులు చేసుకుంటున్నాము. ఒకవైపున జనాభా 1.9 శాతం పెరుగుతుండగా వ్యవసాయ భూమి విస్తీర్ణం తగ్గుతున్నది. పెరుగు తున్న జనాభాకు అనుగుణంగా వ్యవసాయ ఉత్పత్తి, ఉత్పాదకతలు నిరంతరం పెరగాలి. ఇందుకుపంటల పరిశోధనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపాలి. 2014 తర్వాత నుంచి వ్యవసాయ పరిశోధనా ఫలితాలను కూడా దిగుమతి చేసు కున్నాము. మోన్‌శాంటో, డ్యూపాంట్, కార్గిల్, సింజెంటా, బేయర్ లాంటి సంస్థలు వ్యవసాయ పరిశోధనలు చేసి లాభాలు సంపాదిస్తున్నాయి. రాష్ట్ర వాతావారణానికి అనుకూలంగా ప్రాంతీయంగా వ్యవసాయ పరిశోధనలు జరగాలి. ఇతర దేశాలలోని పరిశోధనా ఫలితాలను వినియోగించడం ద్వారాపంటల ఉత్పత్తులు దెబ్బతిని రైతులు నష్ట పోతు న్నారు. ప్రతి మూడువేల ఎకరాలకు ఒక ఏఈఓను (వ్యవసాయ విస్తరణాధికారి) నియమించాలని రైతులు ఆందోళన నిర్వహించారు. అయినప్పటికీ నేటికీ తగినంతమంది వ్యవసాయ అధికారులను గత ప్రభుత్వం నియమించలేదు. హార్టికల్చర్ శాఖలో 2179 పోస్టులకు గాను 901 ఖాళీగా ఉన్నాయి. వ్యవసాయ శాఖలో 2,800 పోస్టులు ఖాళీలున్నాయి. రాష్ట్రంలో 1,167 గోదాముల ద్వారా 24.74 లక్షల మెట్రిక్ టన్నుల నిల్వ సౌకర్యాన్ని కల్పిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఇందులో 2014 వరకు 710 గోదాములలో 7.39 లక్షల మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం మాత్రమే ఉంది. ఆ తర్వాత ప్రకటించిన 457 గోదాముల నిర్మాణం నేటికీ పూర్తికాలేదు. వ్యవసాయ ఉత్పత్తులను గ్రేడింగ్ చేసి బాక్సులు లేదా సంచులలో నింపి గోదాములలో నిల్వ చేయాలి. వ్యవసాయ ఉత్పత్తులను ప్రాసెస్ చేసి అదనపు ఆదాయం వచ్చేవిధంగా ప్రణాళికను రూపొందించి ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయాలి.వ్యవసాయ ప్రణాళికలో పంట రుణాలుఅత్యంత కీలకమైనవి. రిజర్వు బ్యాంకు ఆదేశాల ప్రకారం బ్యాంకుల వాణిజ్య వ్యాపారంలో 40 శాతం వ్యవసాయ రంగానికి రుణాలివ్వాలి. అందులో 18 శాతం పంటరుణాలు ఇవ్వాలి. అందుకు తగినవిధం గా ప్రతి ఏటా మే నెలలో వ్యవసాయ రుణ ప్రణాళికను తయారుచే యాలి. కానీ వ్యవసాయ శాఖ ఆగస్టులో రుణప్రణాళికను విడుదల చేస్తున్నది. వ్యవసాయ బడ్జెట్ తగినంత కేటాయించకపోవడం వల్ల వ్యవసాయా భివృద్ధికి, నూతన టెక్నాలజీని వినియోగించడానికి ఆటంకాలు ఏర్పడుతున్నాయి. 2023?24లో రూ. 18,370 కోట్లు కేటాయింపులు చూపారు. కానీఇందులో రైతుబంధు రూ. 11,704 కోట్లు, రైతు బీమా రూ. 1,167 కోట్లు, వ్యవసాయ రుణమాఫీ రూ. 4,692 కోట్లు, మొత్తం రూ. 17,565 కోట్లు కేటాయించారు.ఈ పథకా లను మినహాయిస్తే వ్యవసాయానికి కేటాయించింది రూ. 807 కోట్లు మాత్రమే. వ్యవసాయ ప్రణాళికను శాస్త్రీయంగా రూపొందించడం వలన వ్యవసాయ ఉత్పత్తులు పెరగడానికి రాష్ట్రంలో వాతావరణ అనుకూలత ఉంది. సమ శీతోష్ణ వాతావరణం వలన రాష్ట్రంలో విత్తనోత్పత్తితో పాటు వాణిజ్య పంటలకు, హార్టికల్చర్ పంటలకు అవకాశాలున్నాయి. వాతావరణాన్ని బట్టిపంటలు పండించేందుకు తగిన శిక్షణనివ్వాలి. ప్రభుత్వ రంగంలోని పరిశోధనా కేంద్రాలకు శాస్త్ర వేత్తలను, నిధులను కేటాయించి అధికోత్పత్తికి దోహదం చేయాలి.

## బ్రహ్మముహూర్తమే మేలు !

తిరుమల, :బ్రహ్మ ముహూర్తం లేదా బ్రాహ్మీ ముహూర్తం అన్నది మన సంస్కృతిలో బాగా ప్రాచర్యం కలిగిన అంశం. దీనికి ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి. కశ్యప బ్రహ్మ, వినతల తనయుడు అనూరుడు. సూర్యుని సారథిగా తన పుత్రున్ని చూడాలన్న కోరికతో వినత తన అండం ముందుగా పగులగొట్టి సగం శరీరం ఉన్న అనూరుడిని బయటకు తెచ్చింది. బ్రహ్మ దేవుడు అనూరుడిని ,సూర్యునికి సారథిగా నియమించి , నీవు భూలోకంలో మొదటగా కనిపించిన కాలాన్నే బ్రహ్మ ముహూర్తం అంటారు. ఈ సమయంలో గ్రహాలు,నక్షత్రాలు ఎటువంటి చెడు చేయలేవని వరమిచ్చాడు. ఒక పనిని ప్రారంభించడానికి ఒక సమయాన్ని అనుకొంటూ ఉంటాం. అలా నిర్ణయించుకున్న సమయాన్ని ముహూర్తం అంటారు. ఏదైనా ఒక పని చేయాలనుకోన్నప్పుడు ఎలాంటి ఆటంకాలు కలుగకుండా ఒక మంచి సమయాన్ని చూసుకొని దానిని మంచి ముహూర్తంగా నిర్ణఇస్తారు. తెల్లవారుజామును సూర్యోదయానికి ముందు ఉన్న కాలం మంచి ముహూర్తం అంటారు. తెల్లవారుజామును రెండు భాగాలుగా విభజించారు. తెల్లవారుజామున రెండు ఘడియల ముందు కాలాన్ని 48 నిమిషముల ముందు కాలాన్ని ఆసురీ ముహూర్తం అని ఆసురీ ముహూర్తానికి ముందు 48 నిమిషముల ముందు కాలాన్ని బ్రహ్మ ముహూర్తం అంటారు. ప్రతి దినం బ్రహ్మ ముహూర్తమున ప్రారంభించిన పనులు నిర్విరామంగా, ఎటువంటి ఆటంకము లేకుండా జరుగుతాయంటారు. ఎక్కువమంది నూతన గృహప్రవేశంనకు ఈ సమయాన్ని ఎన్నుకుంటారు. ఈ సమయంలో పనులో చేస్తే మన మేధస్సుకు, భగవంతుని ఆశీస్సులు తోడవుతాయని అంటారు. ఆ సమయం ప్రశాంతంగా ఉంటుంది. సత్వగుణ ఆవిర్భావానికి అనుకూలంగా ఉంటుంది. రోజూ ఆ సమయంలో నిద్ర లేవడం ఉత్తమం. ధ్యానానికి, చదువుకోవడానికి ఆ రోజు చేయవలసిన సత్కార్యాలను నిర్ణయించుకోవడానికి అది ఉత్తమ కాలం. బ్రహ్మ ముహూర్తంలో ప్రారంబించాబోయే పనికి తిథి, వార, నక్షత్ర, దుర్ముహూర్త ములను చూసుకోవలసిన పని లేదు. మంచి పని చేయాల్సివచ్చినా , లేదా కొత్త గా ఏదైనా కొనిగోలు చేసి ఉపయోగించాల్సి వచ్చినా , ఆటంకాలు కలుగుతాయేమో అన్న సందేహం లేకుండా ప్రారంభించవచ్చు.

# డేంజర్ లో అమ్మాయిలు..

## 27 జిల్లాల్లో మగపిల్లలే ఎక్కువ

హైదరాబాద్, : : సమాజంలో భద్రత లేదు. చివరికి తల్లి కడుపులో కూడా రక్షణ లేదు. ఇలా అయితే ఆడపిల్లల పరిస్థితి ఏంటమ్మా.. కార్తికేయ సినిమాలో నిఖిల్ పలికిన డైలాగ్ ఇది. అచ్చం ఆ డైలాగ్ లాగే తెలంగాణ రాష్ట్రంలో పరిస్థితులు ఉన్నాయి. వారసుడు, ఇంటికి రక్షకుడు, ఇంకా రకరకాల మెరిట్స్ తో మగ పిల్లలు మాత్రమే కావాలనుకునే తల్లిదండ్రుల వల్ల.. ఆడపిల్లలు పుట్టడం లేదు. ఫలితంగా తెలంగాణ రాష్ట్రంలో లింగ నిష్పత్తి వ్యత్యాసం ఆందోళనకర స్థాయికి చేరుతోంది. రాష్ట్రంలో పలు జిల్లాల్లో పిల్లల జననాల్లో 78% మగ పిల్లలు ఉండడం విశేషం. పెద్దపల్లి జిల్లాలో నమోదయిన జననాల్లో 69 శాతం అబ్బాయిలే పుట్టారంటే అక్కడ పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. దర్జాగా జరుగుతున్న లింగ నిర్ధారణ పరీక్షలే ఇందుకు కారణంగా తెలుస్తోంది. ఈ వ్యత్యాసం ఇలాగే ఉంటే యువకులకు భవిష్యత్తులో పెళ్లిళ్లు అవడం కష్టమే.ఇటీవల రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ఈ -బర్త్ పోర్టల్ గణాంకాలు విడుదల చేసింది. ఈ ప్రకారం జనవరిలో జన్మించిన పిల్లల్లో 52 శాతం మగ పిల్లలే ఉన్నారు. గత నెలలో రాష్ట్రవ్యాప్తంగా 9,986 జననాలు నమోదయ్యాయి. ఇందులో 5,181 మంది అబ్బాయిలు పుట్టారు. 4,805 మంది అమ్మాయిలు జన్మించారు. ఇంతటి వ్యత్యాసం సమాజానికి మంచిది కాదని వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే సమాజంలో మగ పిల్లల సంఖ్య అధికంగా ఉంది. ఆడపిల్లల సంఖ్య తగ్గుతోంది. ఇటీవలి గణాంకాల ప్రకారం రాష్ట్రంలో ప్రతి 1,000 మంది అబ్బాయిలకు 988 మంది అమ్మాయిలున్నారు.. దీనివల్ల చాలామంది యువకులకు పెళ్లిళ్లు జరగడం లేదు. దీంతో వారు పెళ్లి కానీ ప్రసాదు ల్లాగానే మిగిలిపోతున్నారు.ప్రణాళిక సంఘం గణాంకాల ప్రకారం బాలల లింగ నిష్పత్తికి సంబంధించి వెయ్యి మంది బాలురకు 932 బాలికలు ఉన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి 1000 మంది పురుషులకు 999 మంది స్త్రీలు ఉన్నారు. పట్టణ ప్రాంతాల్లో వెయ్యి మంది పురుషులకు 970 మంది స్త్రీలున్నారు. ఇక వైద్య ఆరోగ్యశాఖ ఈ బర్త్ పోర్టల్ జనవరి లెక్కల ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో నమోదైన జననాల ప్రకారం 78 శాతం మంది అబ్బాయిలే జన్మించారు. అత్యంత మారుమూల జిల్లా అయిన ములుగులో మాత్రం పరిస్థితి ఇందుకు విరుద్ధంగా ఉంది. అక్కడ అబ్బాయిల కంటే అమ్మాయిలే ఎక్కువగా జన్మించడం విశేషం. పెద్దపల్లి జిల్లాలో అబ్బాయిల జననాల రేటు ఎక్కువగా ఉంది. మహబూబాబాద్ లో 60%, నల్లగొండ లో 56%, సూర్యాపేట లో 55%, ఆదిలాబాద్, మేడ్చల్ లో 54 %, ఖమ్మం, మంచిర్యాల జిల్లాల్లో 53% అబ్బాయిలే పుట్టారు. ములుగు జిల్లాతో పాటు నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, కామారెడ్డి జిల్లాల్లో మగ పిల్లల కంటే అమ్మాయిల జననాలే ఎక్కువగా నమోదయ్యాయి.ఇక రాష్ట్రంలో ఏడు జిల్లాల్లో ఆడపిల్లల జననాల శాతం అధికంగా నమోదయింది. జయశంకర్ భూపాలపల్లి 62 %, నిర్మల్ 54.2%, వికారాబాద్ 53%, కొమరం భీం ఆసిఫాబాద్, భద్రాద్రి కొత్తగూడెం 52%, జగిత్యాల 51%, రాజన్న సిరిసిల్ల 51.55% గా ఆడపిల్లల జననాలు ఉండడం విశేషం. ఏడు జిల్లాల్లో నాలుగు జిల్లాలు ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్నవే. అయినప్పటికీ అక్కడ ఆడపిల్లల జనాలు అధికంగా ఉండడానికి ప్రధాన కారణం ఆసుపత్రులు తక్కువగా ఉండటం. మిగతా ప్రాంతాల్లో ప్రైవేటు ఆసుపత్రులు ఎక్కువగా ఉండడం, లింగ నిర్ధారణ కేంద్రాలు అడ్డగోలుగా గర్భస్రావాలు చేయడం వల్ల ఆడపిల్లల సంఖ్య తగ్గుతోందని వైద్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# చంద్రబాబుకు బిగ్ టాస్క్



విజయవాడ, : తెలుగుదేశం పార్టీకి పెద్ద అండ సోషల్ మీడియా. ఆ పార్టీకి చెందిన సోషల్ మీడియా ఇటీవల కాలంగా బలంగా పనిచేస్తోంది. మరోవైపు ఓ జర్నలిస్టుల బృందం సైతం సహకారం అందిస్తుంది. మంచి పదజాలాలతో సాగే కథనాలు దర్శనమిస్తుంటాయి. అదే సమయంలో ఎల్లో మీడియాలో.. పొత్తులపై కథనాలు, భాగస్వామ్య పార్టీలపై ఒత్తిళ్లతో ఒక రకమైన హైప్ క్రియేట్ చేసే పనిలో ఒక టీం పని చేస్తుందని ప్రచారం జరుగుతోంది.సీట్ల సర్దుబాటులో భాగంగా జనసేనకు తెలుగుదేశం పార్టీ 24 అసెంబ్లీ, మూడు పార్లమెంట్ స్థానాలను కేటాయించిన సంగతి తెలిసిందే. దీనిపై జనసైనికుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. ఇంత తక్కువ సీట్లు కేటాయిస్తారా అన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. దీనిని అలుసుగా చేసుకుని ప్రత్యర్థి పార్టీల సోషల్ మీడియా రెచ్చిపోతోంది. ఈ తరుణంలో పవన్ ప్రత్యేక ప్రకటన చేశారు. గత ఎన్నికల్లో జనసేనకు ఒక్క సీటు కూడా ఇవ్వలేదని.. అందుకే ఎక్కువ సీట్లు డిమాండ్ చేసే పొజిషన్లో జనసేన లేకపోయిందని పరోక్షంగా వ్యాఖ్యానించారు. ఇప్పుడు దీనినే హైప్ చేసేందుకు చంద్రబాబు ప్రత్యేక టీం రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది. 24 అసెంబ్లీ సీట్లు జనసేనకు ఇవ్వడం సముచితమేనని.. ఈ స్థానాల్లో జనసేన ను గెలిపించి పవన్ స్టామినాను పెంచాలని.. అదే జరిగితే వచ్చే ఎన్నికల్లో జనసేన బలీయమైన శక్తిగా ఎదుగుతుందని.. పవన్ ముఖ్యమంత్రి అయ్యే ఛాన్స్ ఉంటుందని ప్రచారం ప్రారంభించినట్లు తెలుస్తోంది. జనసైనికుల్లో ఉన్న అసంతృప్తిని తొలగించడం అన్నది ఈ బృందం ముఖ్య ఉద్దేశం.ఇప్పటివరకు పొత్తులపై బిజెపి ముందుకు రావడం లేదు. అగ్రనేతలు పెద్దగా స్పందించడం లేదు. దీంతో బిజెపి వైసిపి ట్రాప్ లో ఉందని.. జగన్ కు ఇబ్బంది పెట్టే ఉద్దేశం బిజెపికి లేదని తెలుగుదేశం సోషల్ మీడియా ఒక రకమైన ప్రచారం చేయడం ప్రారంభించింది. అయితే దీని వెనుక సైతం పెద్ద టాస్క్ ఉన్నట్లు తెలుస్తోంది. బిజెపిని అచేతనం చేసి ఇచ్చిన సీట్లు తీసుకోవాలని ఒత్తిడి పెంచడం.. లేకుంటే బిజెపి, వైసిపి ఒక్కటేనని చెప్పి.. టిడిపి,జనసేన మాత్రమే కలిసి పోటీ చేయడం. ఈ రెండు ఉద్దేశాలతో చంద్రబాబు టీం, సోషల్ మీడియా, ఎల్లో మీడియా సమన్వయంతో ముందుకు సాగనున్నట్లు తెలుస్తోంది. చంద్రబాబు పక్కా వ్యూహంతోనే.. పొత్తులో సింహభాగం ప్రయోజనాలను టిడిపి పొందాలని.. ఓట్ల బదలాయింపు సక్రమంగా జరపాలని ఈ బృందానికి టాస్క్ ఇచ్చినట్లు సమాచారం. వారం రోజుల పాటు ఈ బృందం ఏపీలో పని చేయబోతుంది.

# పవన్ కళ్యాణ్ కు ముద్రగడ లేఖ

కిర్లంపూడి : పవన్ కళ్యాణ్ కు కాపు ఉద్యమనేత మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం లేఖ రాసారు. 2019 ఎన్నికల ముందు కవాతు సందర్భంగా కిర్లంపూడి వస్తానని కబురు పంపారు. అయోధ్య వెళ్లి వచ్చిన తర్వాత కిర్లంపూడి వస్తానని మరొకసారి కబురు పంపారు. ఎటువంటి కోరికలు లేకుండా మీతో కలుస్తానని చెప్పాను. అన్ని వర్గాలకు న్యాయం జరగడం కోసం పార్టీని ముందుకు తీసుకెళ్లేందుకు నా వంతు కృషి చేయాలని ఎటువంటి ఫలితం ఆశించకుండా సేవా మీతో చేయించాలని అనుకున్నాను. మన ఇద్దరి కలయిక జరగాలని యావత్ జాతి బలంగా కోరుకున్నారు. వారందరి కోరిక మేరకు నా గతం, నా బాధలు, అవమానాలు, ఆశయాలు, కోరికలు అన్ని మరచి మీతో ప్రయాణం చేయడానికి సిద్ధపడ్డాను. రాష్ట్రంలో ఒక కొత్త రాజకీయ వరవడి తీసుకురావాలని చాలా బలంగా ప్రయత్నం చేద్దామని ఆశించాను. మీరు కూడా అదే ఆలోచనలో ఉన్నారని నమ్మాను, కానీ దురదృష్టవశాత్తు నాకు ఆ అవకాశం మీరు ఇవ్వలేదు. చంద్రబాబు నాయుడు జైల్లో ఉన్నప్పుడు టిడిపి క్యాడర్ మొత్తం బయటికి రావడానికి భయపడి ఇంటికే పరిమితమయ్యారు. అటువంటి కష్ట కాలంలో మీరు జైలుకు వెళ్లి వారికి భరోసా ఇవ్వడం అన్నది సామాన్య విషయం కాదు. చంద్రబాబు పరపతి విపరీతంగా పెరగడానికి ఎవరు ఎన్ని చెప్పినా మీరే కారకులని బల్లగుద్ది చెప్పగలను. ఏపీ ప్రజలు ఇంచుమించుగా అందరూ మిమ్మల్ని ఉన్నత స్థానంలో చూడాలని తహతహలాడారు.

# సంపాదకీయం

## కుడితిలో పడ్డ ఎలుకలా బిఆర్ఎస్ !

సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ తెలుగు రాష్ట్రాలలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతు న్నాయి. పొత్తులు పొడుస్తున్నాయి. పొత్తులు లేనిదే ముందుకు కదలలేని పరిస్థితి ఉందన్నది స్పష్టం. అయితే ఇరు రాష్ట్రాల్లో కాంగ్రెస్ కేవలం లెఫ్ట్ పార్టీలతోనే వెళుతోంది. ఎపిలో కేవలం టిడిపి, జనసేన పొత్తులు మాత్రమే ఖరారు అయ్యాయి. బిజెపి పొత్తుల కోసం ఈ రెండు పార్టీలు ఎదురు చూస్తున్నాయి. అయితే బిజెపి చేరితే లెఫ్ట్ పార్టీలు దూరంగా ఉండనున్నాయి. దీంతో అవి అనివార్యంగా కాంగ్రెస్‌తో కలసి వెళతాయి. అలాగే కాంగ్రెస్ కూడా ఎవరో ఒకరు తోడుగా ఉండాలనే కోరుకుంటోంది. మొత్తంగా ఎపిలో వైసిపి ఒంటరి పోరుకు సిద్దం అయ్యింది. మొత్తంగా సమయం దగ్గర పడడంతో పరిణామాలు ఎలా ఉండ బోతున్నాయన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఇటు తెలంగాణ, అటు ఆంధ్రప్రదేశ్‌లో కూడా భిన్నమైన పరిస్థితి ఏర్పడింది. ఇకపోతే తెలంగాణలో కాలంమారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో బిఆర్ఎస్ పార్టీ ఇబ్బందికర పరిస్థితిని ఎదుర్కొంటోంది. ఈ పరిస్థితులలో లోక్‌సభకు ఎన్నికలు జరగనుండడంతో బీఆర్ఎస్ ఇరకాటంలో పడింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయి నెలలు గడవకముందే ఈ ఎన్నికలు రావడం, రాష్ట్రంలో కాంగ్రెస్, కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉండడంతో ఈ రెండు పార్టీలను ఢీకొని నిలదొక్కు కోవడం బీఆర్ఎస్‌కు అంత సులువు కాదు. లోక్‌సభ ఎన్నికల్లో ప్రభావం చూపలేని పరిస్థితి ఎదురైతే ఆ తర్వాత పార్టీ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుంది. ఇప్పటికే క్షేత్రస్థాయిలో మున్సిపాల టీలు అన్నీ కాంగ్రెస్ ఖాతాలో పడుతున్నాయి. టపటపా వికెట్లు రాలుతున్నాయి. బిఆర్ఎస్ పట్ల నేతల్లో విశ్వాసం సన్నగిల్లుతోంది. ఒక్కొక్కరే అధికార పార్టీలోకి జంప్ అవుతున్నారు. దీంతో బీఆర్ఎస్ నాయకులు ఆందోళన చెందుతున్నారు. లోక్‌సభ ఎన్నికల నాటికి బీఆర్ఎస్ తరఫున గెలిచిన ఎంఎల్ఏలలో ఎంతమంది మిగులు తారో తెలియని పరిస్థితి ఉంది. మరోవైపు లోక్‌సభ ఎన్నికల్లో మోడీదే హవా అంటూ..బిఆర్ఎస్‌ను దెబ్బతీసేందుకు బిజెపి కూడా పావులు కదుపుతోంది. తెలంగాణలో ప్రతిపక్షపాత్ర పోషించాలని భారతీయ జనతా పార్టీ చూస్తోంది. దీనినుంచి బయటపడడానికి ఎన్డీఎలో చేరాలన్న ప్రతిపాదనలు బిఆర్ఎస్ ముందున్నాయని అంటున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీతో పొత్తు పెట్టుకోవడం ద్వారా కేంద్రంలో అధికారం పంచుకోవాలన్న ఆలోచన కూడా వీరికి ఉంది. అందుకే ఈ మధ్య బిజెపి, బిఆర్ఎస్ పొత్తులపై విపరీతంగా వార్తలు వస్తున్నాయి. అధికారంలో ఉన్నంత వరకు మజ్లిస్ పార్టీతో దోస్తానా ఉంది. ఇప్పుడు మజ్లిస్ పార్టీ కూడా మెల్లగా కాంగ్రెస్‌కు దగ్గరవుతోంది. ప్రస్తుత పరిస్థితులలో అటు కాంగ్రెస్, ఇటు బీజేపీని ఎదుర్కొని నిలదొక్కుకుంటూ పార్టీని బతికించుకోవడం ముఖ్యమని అందుకు ఎన్‌డిఎలో చేరడం ద్వారా ఎంపి సీట్లు గెల్చుకోవాలని కొందరు అభిప్రాయపడు తున్నారు. అప్పుడు మళ్లీ కేంద్రంలో అధికారం లో ఉండవచ్చన్నది కూడా వాదనగా ఉంది. ఒంటరిగా పోటీ చేయడం ద్వారా.. లోక్‌సభ ఎన్నికల్లో ప్రతికూల ఫలితాలు వస్తే దాని ప్రభావం పార్టీ మనుగడపై పడుతుంది. అదే జరిగితే పార్టీ నుంచి వలసలను అపలేమని మరికొందరు భయపడుతున్నారు. లోక్‌సభ ఎన్నికల గండాన్ని ఎదుర్కోవడం ఇప్పుడు బిఆర్ఎస్ ముందున్న అతి పెద్ద సవాల్‌గా చూడాలి. పార్టీ మనుగడ కోసం విధిలేని పరిస్థితులలో బిజెపితో పొత్తు గురించి ఆలోచిస్తున్నామని పార్టీ నేతలు కొందరు చెప్పుకొచ్చారు. ఇప్పటికైతే విశ్రాంతి తీసుకుంటున్న కేసీఆర్‌కు ఇప్పుడు పార్టీని నిలబెట్టుకోవడం కత్తి మీద సామే అవుతుంది. శాసనసభ సమావేశాల్లో పాల్గొనకుండా ఎంతకాలం ఉండగలరన్నది కూడా ముఖ్యమే. ఏది ఏమైనా బీఆర్ఎస్ నాయకులకు భవిష్యత్తు అగమ్య గోచరంగా కనిపిస్తున్నది. ఈ కారణంగా బీజేపీతో పొత్తు పెట్టుకుంటే... అని ఆలోచన చేస్తున్నారు. మరోవైపు సిఎం రేవంత్ సవాళ్లు విసురుతున్నారు. అవినీతి కేసులు కూడా తరుముకుని వస్తున్నాయి. కాళేశ్వరం గుదిబండగా మారనుంది. అవినీతి చిట్టాల్లో ఒక్కో అవినీతి మెల్లగా బయటకు రాగలదు. ఎంపిలు, ఎమ్మెల్యేలు కూడా జారుకుంటే పార్టీని కాపాడుకోవడం వల్లకాదు. లోక్‌సభ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ లేచి నిలబడలేదని, దానిని దెబ్బతీస్తే విపక్షంలో తామే ఉంటామని బిజెపి కూడా ఆలోచిస్తోంది. బీజేపీ రాష్ట్ర నాయకులు కూడా బీఆర్ఎస్‌తో పొత్తుకు సుముఖంగా లేరు. మోడీ చరిష్మాతో పోతే కనీసం పది ఎంపి సీట్లు గెలుస్తామన్న ధీమాలో స్థానిక బిజెపి నేతలు ఉన్నారు. కాంగ్రెస్ కూడా కమ్యూనిస్టులతో కలసి పోరాడడం ఖాయంగా ఉంది. మజ్లిస్ కలసివస్తే ఆలోచిస్తామన్న ధోరణిలో ఉన్నారు. ప్రధాని నరేంద్ర మోదీని గద్దె దించడంకోసమే జాతీయ రాజకీయాలలోకి వెళుతున్నానని ప్రకటించిన కేసీఆర్... తెలంగాణ రాష్ట్ర సమితిని భారత రాష్ట్ర సమితిగా మార్చారు. ఢిల్లీలో బీఆర్ఎస్ కార్యాలయాన్ని అట్టహాసంగా ప్రారంభించి కొంతమంది ప్రతిపక్ష నాయకులను ఆహ్వానించారు. దీంతో తెలంగాణకు చెందిన ఆ పార్టీ నాయకులు భ్రమల్లోకి వెళ్లారు. ఇక మోడీని ఢీకొట్టేది కెసిఆర్ మాత్రమే అని ప్రచారం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయారు. కాంగ్రెస్ సారథ్యంలో ఇండియా కూటమి ఇప్పుడు మోడీకి వ్యతిరేకంగా అవతరించింది. అందులో కూడా కెసిఆర్‌కు ఛాన్స్ లేదు. ఈ క్రమంలో బిజెపితోనే బలవంతపు సంసారం చేయాలి. అదికూడా బిజెపి ఒప్పుకుంటేనే. లేకుంటే ఒంటరి పోరు తప్పదు. ఈ పోరులో బిఆర్ఎస్ గెలవడం అంత సులభం కాకపోవచ్చు. అలాగే తెలంగాణ ప్రజల తిరస్కరణకు గురైన కేసీఆర్ ఇకపై జాతీయ రాజకీయాల గురించి ఆలోచించే అవకాశం లేకుండా చేసుకున్నారు. రేవంత్ కూడా మెల్లగా అడుగులు వేస్తూ కెసిఆర్ ప్రభుత్వ కాలంలో జరిగిన అవినీతి చిట్టాలను విప్పుతున్నారు. విపరీతమైన అధికార దుర్వినయోగం జరిగిందని, అవన్నీ బట్టబయలు కానున్నాయని అంటున్నారు. ఈ క్రమంలో కేంద్రం అండ ఉండాలని కెసిఆర్ భావిస్తున్నారు.

## ఆల్విన్ కాలనీలో గల పోచమ్మ తల్లి దేవాలయం వార్షికోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి ఫిబ్రవరి 29 విజన్ ఆంధ్ర : హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని ఇంద్రారెడ్డి ఆల్విన్ కాలనీలో గల శ్రీ శ్రీ శ్రీ ఆదిశక్తి పోచమ్మ తల్లి మరియు శ్రీ కనకదుర్గ వారు భవానీ శంకర నాగరాజు సహిత నవగ్రహ దేవాలయం వార్షికోత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ. ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు లక్ష్మారెడ్డి, రవీందర్ రెడ్డి,కుమార స్వామి, వెంకట రమణ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మార్చ్ 1నుండి 7వరకు జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్ అమలు జిల్లా ఎస్పీ సింధు శర్మ

కామారెడ్డి, ఫిబ్రవరి 29, (విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి): కామారెడ్డి జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని (మార్చ్1వ తేది నుండి 07 వ తేదీ వరకు) పాటు జిల్లా వ్యాప్తం గా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని కామారెడ్డి జిల్లా ఎస్.పి. సిహెచ్.సింధు శర్మా ఐ.పి.ఎస్ గురువారం తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లా ప్రజలు ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపినారు. అలాగే ప్రజా ధనాన్ని నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పీ సింధు శర్మ హెచ్చరించారు. కాబట్టి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని కోరారు.

## పగటి కలలు కనడమే జీవితం అనుకుంటున్నా నేటి యువత

**కానీ అలాంటి కలలను నిజం చేసుకోవడమే జీవనం అంటు, సాంకేతిక రంగంలో కొత్త పునాదులు సృష్టిస్తూ నేటి యువతకి స్ఫూర్తిగా నిలుస్తున్న బెల్లాల రాఘవేంద్ర,**

విజన్ ఆంధ్ర (29) హైదరాబాద్: నేడు సాంకేతిక పరిజ్ఞానం అంటే విచ్చలవిడిగా ఉపయోగించుకుంటూ పెడదారి పడుతున్న యువతను చూస్తున్నాం, కానీ సాంకేతిక పరిజ్ఞానాన్ని చక్కగా ఉపయోగించుకొని తన మేధస్సుతో ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందుతున్న ముప్పై రెండు ఏళ్ల యువకుడు బెల్లాల రాఘవేంద్ర.

వెబ్ డిజైన్, మొబైల్ యాప్ డెవలప్‌మెంట్ మరియు డిజిటల్ మార్కెటింగ్ లో అంకితభావం పట్టుదలతో దూసుకపోతు ఎంతో మంది నిరుద్యోగ యువతకు స్వీయ ఉపాధి కల్పిస్తున్నాడు. రాఘవేంద్ర విద్య నేపథ్యం: శ్రీ సరస్వతి శిశు మందిర్ హైస్కూల్‌లో విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు దివంగత శ్రీ బెల్లాల సత్యనారాయణ తృతీయ కుమారుడు బెల్లాల రాఘవేంద్రకు బలమైన విలువలతో కూడిన విద్య నేపథ్యం ఉంది .అతని తల్లి బెల్లాల పద్మజ అదే సంస్థలో సంస్కృత ఉపాధ్యాయురాలిగా కొనసాగుతున్నారు.

తల్లిదండ్రుల నుండి, విద్యా నైపుణ్యాన్ని, సోదరుల నుండి సోషల్ నెట్వర్కింగ్ నైపుణ్యాన్ని నేర్చుకొని, కెరీర్ లో ఎదురవుతున్న ఒడిదుడుకులని అధిగమిస్తూ, అంచెలంచెలుగా ఎదుగుతూ ముందుకు వెళుతున్నాడు. రాఘవేంద్ర మంచిర్యాల లో బిఎస్సి బయో టెక్నాలజీ, హైదరాబాద్‌లోని జేఎన్టీయూ విశ్వవిద్యాలయం నుండి ఎంబీఏ, ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి తత్వశాస్త్రంలో ఎంఏ చదివాడు, ప్రస్తుతం ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి న్యాయశాస్త్రాన్ని అభ్యసిస్తున్నాడు. ఈ విభిన్న అధ్యయన రంగాలు అతని బహుముఖ విజయానికి కీలకమైన ప్రత్యేక దృక్పథాన్ని మరియు విస్తృత నైపుణ్యాన్ని అందిస్తున్నాయి. సాంకేతిక విద్య పైన ఉన్న మక్కువతో ఎ డబ్ల్యు ఎస్ , గూగుల్ , బింగ్ , మైక్రోసాఫ్ట్ , యూట్యూబ్ , ఉడేమి లాంటి వేదికలలో, సొంతగా టెక్నికల్ విద్యని నేర్చుకొని, ఎన్నో సర్టిఫికేషన్ లు పొందడం గమనార్హం. ఈరోజుల్లో లక్షలు వెచ్చించి ఆన్ లైన్ కోర్సుల పేరుతో మోసపోతున్న యువతకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన సాంకేతిక విద్యను ఎలా నేర్చుకోవాలో నేర్పిస్తూ వారికి మార్గనిర్దేశం చేస్తున్నాడు.



ఉద్యోగానుభవం : పనెండ్ ఏళ్లకు పైగా సాంకేతిక రంగంలో అనుభవం ఉన్న రాఘవేంద్ర అభివృద్ధి పథం, ఆయన బహుముఖ ప్రజ్ఞకు అనుకూలత నిదర్శనం, అతను పరిశోధన విశ్లేషకునిగా తన ఉద్యోగ ప్రయాణాన్ని ప్రారంభించాడు, కంటెంట్ రీసెర్చ్, కంటెంట్ ఇంటెలిజెన్స్, కంటెంట్ రైటింగ్, డిజిటల్ మార్కెటింగ్, వెబ్ డిజైన్, వెబ్ డెవలప్‌మెంట్ మరియు మొబైల్ యాప్ డెవలప్‌మెంట్ వంటి వివిధ సాంకేతిక పరమైన దారిలో కొత్త పుంతలు తొక్కుతూ, ఎ డబ్ల్యు ఎస్ , గూగుల్ , బింగ్ , మైక్రోసాఫ్ట్ , యూట్యూబ్ , ఉడేమి లాంటి వేదికలలో సాంకేతిక ధృవీకరణలను పొందేలా చేసింది.

అంతర్జాల వనరుల నుండి స్వీయ అభ్యాసం ద్వారా, స్ట్రాటజీ, బ్రాండింగ్, మార్కెటింగ్ ఫన్నెల్స్ ఆప్టిమైజేషన్, సేల్స్, సపోర్ట్, రిటెన్షన్, రెవిన్యూ జెనరేషన్ మరియు ఆటోమేషన్ వరకు అనేక రంగాలలో విస్తరించి నైపుణ్యం కనబడుచాడు.

రాఘవేంద్ర ప్రస్తుత ప్రయాణం: ప్రస్తుతం రాఘవేంద్ర, హైదరాబాద్ ఆధారిత బ్రాండింగ్ మరియు ఐటి అప్లికేషన్ డెవలప్‌మెంట్ స్టార్టప్‌కు నాయకత్వం వహిస్తున్నారు. ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్లయింట్‌లకు మాస్టర్‌ఫుల్ సొల్యూషన్‌లను అందిస్తుంది. పెద్ద టెక్ సంస్థల్లో ఇటీవలి తొలగింపుల వల్ల ప్రభావితమైన నిరుద్యోగ యువతకు, తాత్కాలిక స్వీయ ఉపాధి కలిపిస్తూ, వారికి ధైర్యాన్ని అందించడం అనేది సామాజిక బాధ్యత పట్ల రాఘవేంద్ర యొక్క నిబద్ధత మరియు చొరవ స్పష్టంగా నిరూపిస్తుంది. రాఘవేంద్ర అతని బృందం ఫుల్ స్టాక్ డెవలప్ మెంట్, వెబ్, మొబైల్ డెవలప్‌మెంట్, డిజిటల్ మార్కెటింగ్, బ్రాండింగ్ సొల్యూషన్‌లలో విస్తృతమైన అనుభవాన్ని కలిగి ఉన్నారు. మాస్టర్‌మైండ్ సలహాదారుగా అతని పాత్ర, అనేక స్టార్టప్ లకి బలమైన ఆన్‌లైన్ ఉనికిని స్థాపించడానికి, డిజిటల్ రంగంలో అభివృద్ధి చెందడానికి సహాయపడింది.

ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని చిన్న వ్యాపార యజమానులు, తమ వెబ్‌సైట్‌లను కేవలం రెండు నిమిషాల్లోనే అనూహ్యంగా సరసమైన ధరతో నిర్మించుకునేందుకు వీలు కల్పించే అప్లికేషన్‌ను రూపొందించడం అతని ప్రయాణంలో చారిత్రాత్మకంగా మారింది.

అతనిని నడిపించే తత్వశాస్త్రం: రాఘవేంద్ర యొక్క ఫిలాసఫీ సరళమైనది మరియు లోతైనది. "మీరు చెట్టు యొక్క పండ్లు మరియు పువ్వులను ఆస్వాదించాలనుకుంటే, చెట్టు యొక్క కొన వైపు చూడకండి. కేవలం సూర్యరశ్మి, నీరు మరియు ఆరోగ్యకరమైన నేలను నిరంతరం అమర్చడంపై దృష్టి పెట్టండి. మీరు అద్భుతమైన ఫలితాలను స్వయంగా చూడవచ్చు. ఈ తత్వమే పని పట్ల అతని అంకితభావం, మరియు ఇతరులను శక్తివంతం చేయాలనే ప్రేరణని కల్పిస్తూ రాఘవేంద్రని ముందుకు నడిపిస్తుంది,

మార్కెటింగ్ మరియు ధరల వ్యూహం: డిజిటల్ అవకాశాలను ప్రజాస్వామ్యీకరించే తన మిషన్‌లో, రాఘవేంద్ర స్టార్టప్‌లు మరియు చిన్న వ్యాపారాల కోసం వెబ్ ఆధారిత ఉత్పత్తులను అసాధారణంగా సరసమైన ధరలకు అందిస్తున్నారు. అతని ధరల సబ్స్క్రిప్షన్, కేవలం నెలకు వెయ్యి రూపాయల నుండి మొదలై ముప్పై వేల రూపాయల వరకు విస్తరించడం అతని నిబద్ధతను ప్రతిబింబిస్తుంది,

యువతకు స్ఫూర్తినిస్తున్న రాఘవేంద్ర: రాఘవేంద్ర సాంకేతిక నైపుణ్యంలో గొప్ప ప్రతిభ చూపుతూ, సామాజిక సేవలోను ముందుంటున్నాడు, గత దశాబ్ద కాలంగా రక్తదానం చేస్తూ, చేపిస్తూ స్ఫూర్తి నింపుతున్నారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర మాట్లాడుతూ యువత సరైన మార్గం ఎంచుకొని సమయాస్ఫూర్తి ఓర్పును కనబరుస్తూ ముందుకు వెళ్లినప్పుడే విజయం సాధించ గలుగుతారని తెలిపారు.

## 39 లక్షలతో ఖబరస్తాన్ ఆధునీకరణ



తిరుపతి నగరం: తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని వివి మహాల్ రోడ్డు వద్ద గల ముస్లింల శ్మశానవాటిక ఖబరస్తాన్ లో ఆధునికరించిన అనంతరం గురువారం తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి, కమిషనర్ అదితి సింగ్ ఐఏఎస్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్, తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్ధి భూమన అభినయ్ రెడ్డి మాట్లాడుతూ ముస్లింలకు తగిన ప్రాధాన్యత వైసిపి ప్రభుత్వంలోనే కనబడుతున్నదన్నారు. రానున్న కాలంలో ముస్లింల అభివృద్ధికి మరింత కృషి చేస్తామన్నారు.

తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ అదితి సింగ్ మాట్లాడుతూ 39 లక్షలతో వివి మహాల్ రోడ్డు వద్ద గల ముస్లింల శ్మశానవాటికలో అవసరమైన షెడ్డును, కాంపౌండ్ గోడలు నిర్మించడం, అర్చ్ తో కూడిన షెడ్డును, ఫెవర్స్ నిర్మించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు ఎస్.కె.బాబు, మునిసిపల్ కార్పొరేషన్ కో ఆప్షన్ సభ్యులు ఇమామ్ సాహెబ్, ఖాదర్ భాష, కార్పొరేటర్ నరేంద్ర, మునిసిపల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ తిరుమాలిక మోహన్, మునిసిపల్ ఇంజనీర్ వెంకట్రామిరెడ్డి, డిఈ విజయకుమార్ రెడ్డి, నాయకులు హాజి ఫరీధ్, మౌలానా ఇబ్రహీమ్ హాష్మీ, ముస్తీ సమీవుల్లా, ఏటిజే మాలిక్, టౌన్ బ్యాంక్ డైరెక్టర్ చోటూ బాయ్, చానూ బాయ్, దినేష్ రాయల్ పాల్గొన్నారు.

## మార్చి నెలలో జరిగే సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సు పోస్టర్లను ఆవిష్కరించిన బీజేపీ రాష్ట్ర నాయకులు మరియు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పి.కాళీ ప్రసాద్ రావు



హనుమకొండ:గురువారం నాడు బీజేపీ రాష్ట్ర నాయకులు మరియు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పి.కాళీ ప్రసాద్ రావు గారు మార్చి నెలలో ఉమ్మడి వరంగల్ జిల్లా లో జరిగే సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సు పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాళీ ప్రసాద్ రావు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ప్రతి పౌరునికి భారత్ వంటి అనేక ప్రజాస్వామ్య దేశాలలో సమాచార హక్కు ప్రాథమిక హక్కులలో భాగంగా అత్యంత విలువైన మానవ హక్కుగా గుర్తించారన్నారు. ప్రజలకు ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలు పథకాల గురించి అవగాహన పెంచుకోవడానికి కూడా సమాచార హక్కు ఉపయోగ పడుతుందన్నారు. ప్రజలు సమాచార హక్కు చట్టాన్ని శక్తివంతమైన సాధనంగా ఉపయోగించాలని అప్పుడు మాత్రమే ప్రజాస్వామ్యం సక్రమంగా అమలవుతుందన్నారు. ఈ యొక్క కార్యక్రమానికి ఉమ్మడి వరంగల్ జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు, విద్యా అధికారులు,పోలీస్ అధికారులు, ఎక్సైజ్ అధికారులు, మైనింగ్ అధికారులు ,మెడికల్ సిబ్బంది, అంగన్వాడి ఉద్యోగులు మరియు అన్ని శాఖల అధికారుల సమక్షంలో విద్యార్థులకు,యువకులకు సమాజంలో సమాచార హక్కు చట్టం వల్ల కలిగే ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఏ ఏ కార్యక్రమాలు ప్రజలకు అవసరం పడతాయని అవగాహన సదస్సును ఏర్పాటు చేయుటకు రాష్ట్ర కమిటీ అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్ మరియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సూర స్రవంతి, నమిండ్ల హరీష్ ,పవన్ కళ్యాణ్, మంద ప్రవీణ్, కాషిపాక సుష్మిత,సిలువేరు సురేశ్,విష్ణు,సంధ్య,భోగం స్వామి తదితరులు పాల్గొన్నారు.

## పోలం యజమానిని చంపుతామని బెదిరించిన కేసులో 7 మంది కి జైలు శిక్ష

గద్వాల ఫిబ్రవరి 29(విజన్ ఆంధ్ర): దౌర్జన్యంగా ఇతరుల పోలం లోకి వెళ్లి పోలం యజమానిని చంపుతామని బెదిరించిన కేసులో గౌరవ గద్వాల్ 1 వ అదనపు జే ఎఫ్ సి ఎమ్. కోర్టు జడ్జీ ఉదయ్ నాయక్ గురువారం నలుగురు నిందితుల్లో ఒక సెక్షన్ లో ముగ్గురు నిందితులకు రెండు సంవత్సరాల జైలు శిక్ష ఒక్కొక్కరికీ 1000 రూపాయాల జరిమానా, మరోక సెక్షన్ లో నలుగురికి రెండు నెలల జైలు శిక్ష మరియు ఒక్కొక్కరికీ 500- రూపాయాల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు. కేసు వివరాలు గట్టు మండల కేంద్రానికి చెందిన గూడూరు నాగరాజు తండ్రి బస్వా రాజప్ప, కులం - బలిజ, వయసు - 34 సం "లు, వృత్తి - వ్యవసాయం అను వ్యక్తి తేది 16.06.2016 నాడు గట్టు పోలీస్ స్టేషన్ కు వచ్చి గట్టు శివారు లోని తన తండ్రి గారు పేరు మీద వున్న సర్వే నెంబరు 258 లోని ఉన్నా 0-39 గుంటల భూమి ని గట్టు మండల కేంద్రానికి చెందిన సరాబాయ్ కృష్ణ తండ్రి సోమన్న అను వ్యక్తి తన తమ్ముడు అయిన సరాబాయ్ చిన్న ముకన్న ట్రాక్టర్ తో అదే రోజు ఉదయం పొలం ను దున్నుతుండగ పిర్యాదు దారుడు అయిన గూడూరు నాగరాజు వెళ్ళి ఈ భూమిని ఎందుకు దున్నుతున్నవు అని అడుగగా వీడిని ఏమి చూస్తారు తన్నండి అని చెప్పగా కృష్ణ అన్నలు అయిన పెద్ద ముకన్నా, గుండన్నలు తనను తంతాము, చంపుతాము అని పిర్యాదుదారుడిని దగ్గరికి వెల్లేగా అతను భయపడి గట్టు గ్రామం లోకి వెళ్లానని కావున తమ పొలాన్ని




దౌర్జన్యంగా దున్ని అడ్డు వచ్చినా తన పై చంపుతామని దాడికి యత్నించిన పై వారి పై చర్యలు తీసుకోవాలని పిర్యాదు ఇవ్వగా పిర్యాదు పై గట్టు ఎస్సై రాంబాబు వారి పై క్రైమ్ నం 59/2016 u/ s 447,427,506 r/w 34 IPC గా కేసు నమోదు చేయటం జరిగింది.అనంతరం జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు విచారణ చేపట్టి నేరం చేసింది నిజమనీ తేలడం కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేయడం జరిగింది. జిల్లా ఎస్పీ రితిరాజ్ ఆదేశానుసారం కోర్టులో కేసు ట్రయల్ సమయంలో డి. ఎస్పీ కె.సత్యనారాయణ, గద్వాల్ సి ఐ. టాటా బాబు, గట్టు ఎస్సై రామ కృష్ణ లు కోర్టులో సాక్ష్యం చెప్పే విధంగా సాక్షులను మోటివేట్ చేయడం జరిగింది. గురువారం గౌరవ 1st అడిషనల్ JFCM కోర్టు జడ్జి గద్వాల్ డి. ఉదయ్ నాయక్ ఇరువురి వాదనలు విన్న తర్వాత నలుగురు నిందితుల పై నేరం రుజువైనందున ఏ 1 సరాబాయ్ కృష్ణ తండ్రి సోమన్న, వయసు - 40 సం "లు, ఏ 2- చిన్న ముకన్న తండ్రి సోమన్న, వయసు -44 సం"లు, ఏ 3- పెద్ద ముకన్న తండ్రి సోమన్న, వయసు -60 సం"లు, ఏ 4- గుండన్న తండ్రి సోమన్న, వయసు - 70 సం"లు లకు 447 సెక్షన్ క్రింద రెండు నెలల జైలు మరియు ఒక్కక్కరికి 500/- రూపాయాల జరిమానా, సెక్షన్ 506 క్రింద ఏ 3, ఏ 4 (ముగ్గరికీ)లకు రెండు సంవత్సరాల జైలు శిక్ష ఒక్కొక్కరికీ 1000/- రూపాయాల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు.నేరస్థులకు జైలు శిక్ష పడడానికి అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రెచల్ సంజన జాషువా గారు, కోర్టు కానిస్టేబుల్ స్వామి రాజు సహకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కేసు ఇన్వెస్టిగేషన్ అధికారులు అయిన అప్పటి ఎస్సై లు రాంబాబు , విజయ్ కుమార్ లను, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రేచల్ సంజన జాషువా ని, కోర్టు డ్యూటీ అధికారి స్వామీ రాజు గారిని జిల్లా ఎస్పీ అభినందించారు.

## భాస్కర 'లా' కళాశాలకు నూతన ప్రిన్సిపల్

– కళాశాల అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తా: వెంకట శ్రీకాంత్

– ఘన స్వాగతం పలికిన విద్యార్థులు



చేవెళ్ళ,ఫిబ్రవరి 29 (విజన్ ఆంధ్ర): చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండలంలోని భాస్కర 'లా' కాలేజీ లో నూతన ప్రిన్సిపల్ గా డా. వెంకట శ్రీకాంత్ బాధ్యతలు స్వీకరించారు. గత పది సంవత్సరాలుగా బెంజిమెన్ ప్రిన్సిపల్ గా విధులు నిర్వహించిన వారి స్థానంలో వెంకట శ్రీకాంత్ ప్రిన్సిపల్ గా బాధ్యతలు తీసుకున్న ఆయనకు కళాశాల విద్యార్థులు శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వెంకట శ్రీకాంత్ కళాశాలలో జరిగే కార్యక్రమాల గూర్చి, జైల్ విజిట్స్ అంశాలపై చర్చించారు. సమస్యలు ఏమన్నా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. 'లా' కళాశాల సమగ్ర అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఈ స్వాగతం కార్యక్రమంలో విద్యార్థులు శేఖర్, తెలుగు శ్రీనివాస్, భవాని, శ్రీశైలం, ఉజ్వల, సురేష్, ఫణ్నీ దీప్తి, సీతారామరాజు, పురుషోత్తం, సురేష్ రెడ్డి, సాయికుమార్ పాల్గొన్నారు.

## శనగ పంట కుప్పకు నిప్పు పెట్టిన గుర్తు తెలియని దుండగులు




ముధోల్, ఫిబ్రవరి 29(విజన్ ఆంధ్ర: మండల కేంద్రమైన తానూర్ గ్రామానికి చెందిన షేక్ ఖదీర్ అనే కౌలు రైతులకు చెందిన శనగ పంట కుప్పకు మంగళవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు దగ్ధం చేశారు, రైతు ఖదీర్ కౌలుకు 4ఎకారాల భూమి చేసుకుని పంట సాగు చేస్తున్నాడు, 4ఎకారాల్లో వేసిన శనగ పంటను మంగళవారం కోసి నూర్పిడి కోసం కుప్ప వేసి ఉంచగా రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు దగ్ధం చేసినట్లు బాధితుడు షేక్ ఖదీర్ ఆవేదన వ్యక్తం చేశాడు,40క్వీంటాళ్ల వరకు శనగ దిగుబడి అవుతుండేదని కాలి బూడిద కావడంతో ఆయనకు రూ,2లక్షలు నష్టం జరిగిందని సదరు రైతు ఆవేదన వ్యక్తం చేశారు...

## ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి విరాళం



చేవెళ్ల,ఫిబ్రవరి 29 (విజన్ ఆంధ్ర): ఆలయాల నిర్మాణంలో పాలుపంచుకొని అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని చేవెళ్ల వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ దేవర వెంకటరెడ్డి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు బండారు ఆగిరెడ్డి అన్నారు. గురువారం చేవెళ్ల మండల పరిధిలోని ఆలూరు అనుబంధ గ్రామం వెంకన్నగూడలో ఆంజనేయ స్వామి దేవాలయం నిర్మాణానికి దేవర వెంకటరెడ్డి, బండారు ఆగిరెడ్డి రూ. 1లక్ష, కాంగ్రెస్ మండల నాయకుడు కావలి వెంకటేష్ బాబు రూ. 1లక్ష, ఆలూరు మాజీ వార్డు సభ్యుడు కవ్వగుడెం శ్రీకాంత్ రూ. 1లక్ష విరాళాన్ని గ్రామానికి చెందిన నాయకుడు కొండన్నోల రాంరెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన శివసేన రెడ్డి



వనపర్తి జిల్లా ఫిబ్రవరి 29 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) మహబూబ్ నగర్ అన్నపూర్ణ గార్డెన్స్ లో నిర్వహించిన పెబ్బేరు కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ కుమారుడు వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర యువజన అధ్యక్షుడు శివసేన రెడ్డి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్దలు తదితరులు ఉన్నారు.

## ప్రైవేటు పాఠశాలను ప్రారంభించిన ఎమ్మెల్యేలు



వనపర్తి జిల్లా ఫిబ్రవరి 29 (విజన్ ఆంధ్ర ప్రతినిధి):వనపర్తి పట్టణంలోని మర్రికుంటలో నూతనంగా ఏర్పాటు చేసుకున్న NNR ప్రైవేటు పాఠశాలను గురువారం మక్తల్ MLA శ్రీహరి, వనపర్తి MLA తూడి మేఘారెడ్డి, రాష్ట్ర రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల నుంచి మెరుగైన విద్యను అందించి విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేరేలా కృషి చేయాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుడు లక్కాకుల సతీష్ వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ కౌన్సిలర్లు వెంకటేష్ సత్యం సాగర్, యాదగిరి, విభూది నారాయణ, లక్ష్మీ రవి యాదవ్ షఫీ , మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ డి వెంకటేష్ ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నవ దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతలక్ష్మా రెడ్డి

నర్సాపూర్ టౌన్ ఫిబ్రవరి 29 విజన్ ఆంధ్ర న్యూస్ : గురువారం నవ దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే సునీతలక్ష్మా రెడ్డి పఠాన్ చెరు గుమ్మడిదల ఎంపిఆర్ఆర్ గుమ్మడిదల లో కౌడిపల్లి మండలం వెంకట్రావు పేట కు చెందిన గొల్ల కిషన్ కుమార్తె వివాహానికి హాజరై నవ దంపతులను ఆశీర్వదించి సుఖసంతోషాలతో ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అమర్‌సింగ్,పార్టీ అధ్యక్షుడు సార రామా గౌడ్, ముత్రాజు పల్లి ఎంపీటీసీ గుంజరి ప్రవీణ్, మనోహర్ రెడ్డి , శ్రీకాంత్ రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి ,కొండల్ రెడ్డి పాల్గొన్నారు

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు & భవనాల శాఖ,
నిజామాబాద్ సర్కిల్, నిజామాబాద్.
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు
NIT.146/2023-24, తేదీ: 23.02.2024
RSI పని కోసం ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారమ్ కింద ఆన్‌లైన్ టెండర్లు ఆహ్వానించబడ్డాయి. టెండరుదారులు టెండర్ షెడ్యూల్‌లను 01.03.2024 నుండి సాయంత్రం 5.00 గంటల నుండి ఇ-మార్కెట్ స్థలం అంటే https://tender.telangana.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. టెండర్ల స్వీకరణకు చివరి తేదీ 15.03.2024 లేదా అంతకు ముందు 5.00 P.M. మరిన్ని వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ https://tender.telangana.gov.in మార్కెట్ ప్లేస్‌లో చూడవచ్చు.
Sd/
ఇంజనీర్
సూపరింటెండింగ్
ఇంజనీర్, (R&B)
సర్కిల్, నిజామాబాద్.
DIPR RO NO. 2863-DP/CL/ADVT/1/2023-24 DT: 29-02-2024

# ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి గ్రామంలో వందశాతం అమలుచేయాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



నిర్మల్ ఫిబ్రవరి 29 (విజన్ ఆంధ్ర ప్రతినిధి):గురువారం సాయంత్రం భైంసా ఎం.పి.డి.ఓ కార్యాలయ సమావేశ మందిరంలో డివిజన్ పరిధిలోని మండలాలకు సంబంధించి, వివిధ శాఖల అభివృద్ధి కార్యక్రమాల అమలుపై అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామాలలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామీణ ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. నర్సరీలు, వైకుంఠధామాలు, పల్లె ప్రకృతి వనాలు, పారిశుధ్యం వంటి వాటి పై మండల స్థాయి అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి పర్యవేక్షించాలన్నారు. గ్రామాలలో వందశాతం ఇంటిపన్ను వసూలు చేయాలనీ పంచాయతీ అధికారులకు సూచించారు. ఇసుక అక్రమ రవాణాను నియంత్రించాలని, అపరాధ రుసుము విధించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధిహామీ పనుల్లో కూలీలా సంఖ్యను పెంచాలని, జాబ్ కార్డు కలిగిన ప్రతి కూలికి పనిదినాలు కల్పించాలని సూచించారు. ధరణి పెండింగ్ సమస్యలకు సంబంధించి గ్రామాల్లో రెవెన్యూ అధికారులు, పంచాయితీ సెక్రటరీ ల సమన్వయంతో పరిష్కరించాలని తహశీల్దార్లు ను ఆదేశించారు. వేసవి కాలంలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీరు అందేలా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమం లో డి.ఆర్.డి.ఓ విజయలక్ష్మి, డి.ఈ.ఓ రవీందర్ రెడ్డి, డి.పి.ఓ శ్రీనివాస్, మిషన్ భగీరథ ఈ.ఈ. సందీప్, తహసీల్దార్లు, ఎం.పి.డి.ఓ లు, ఎం.పి.ఓ లు, ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పదవతరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





నిర్మల్ ఫిబ్రవరి 29 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): రానున్న పదవతరగతి పరీక్షలలో ప్రతి ఒక్క విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం కుభీర్ మండల కేంద్రంలోని కే.జి.బి.వి పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసారు. ముందుగా తరగతి గదులను పరిశీలించి విద్యార్థులను సబ్జెక్ట్ ల వారీగా ప్రశ్నలు అడిగి జవాబులు రాబట్టారు. కష్టపడి చదివి పరీక్షలలో ఉత్తమ ర్యాంకులు సాధించాలని, తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచిపేరు తీసుకురావాలని అన్నారు. ప్రతి సబ్జెక్ట్ లో ప్రతి విద్యార్థి సందేహాలను నివృత్తి చేసేలా ప్రత్యేక తరగతులు నిర్వహించాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు. వంటగది, డైనింగ్ హాల్ ను పరిశీలించి, ప్రతిరోజూ మెనూ ప్రకారం భోజనం అందించాలని, రికార్డులలో నమోదు చేయాలన్నారు. అనంతరం అక్కడి నుంచి కాస్ర గ్రామ పంచాయితీ లోని నర్సరీని పరిశీలించి, ప్రతి మొక్కను సంరక్షించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. హరితహారంలో భాగంగా గ్రామాలకు అవసరమైన మొక్కలను నర్సరీలలో పెంచాలని అన్నారు. వేసవిలో మొక్కల సంరక్షణకు ప్రతిరోజూ నీరు అందించాలని, గ్రీన్ మ్యాట్ వంటివి ఏర్పాటుచేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి విజయలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, ఎం.పి.డి.ఓ శ్రీనివాస్, మండల విద్య అధికారి చంద్రకాంత్ ఉపాధి హామీ ఏపీఓ హరిలాల్ ఆయా శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా 33/11 కేవీ ఉపకేంద్రం ఏర్పాటు



కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 29 (విజన్ ఆంధ్ర):సుభాష్ నగర్ విద్యుత్ ఉపకేంద్రం పరిధిలోని దుర్గా ఎస్టేట్ లో నూతనంగా 33/11 విద్యుత్ ఉపకేంద్రాన్ని టీఎస్ పీడీసీఎల్ చీఫ్ జనరల్ మేనేజరు సాయిబాబా, మేడ్చల్ జోన్ ఎస్ఈ శ్రీరామ్మోహన్‌లు బుధవారం ప్రారంభించారు. స్థానికంగా గతంలో 11కేవీ విద్యుత్ ఉపకేంద్రం అక్కడ అందుబాటులో ఉండేది. ఓవర్ లోడ్ సమస్య తలెత్తడంతో జయరాంనగర్ ఫీడర్ పరిధిలోని చర్మాస్ పారిశ్రామికవాడ, గణేష్ కాలనీ, మహా గాయత్రినగర్, శ్రీ క్రిష్ణనగర్, జయరాంనగర్, జె. కె. కాలనీ తదితర కాలనీల్లోని సుమారు 5 వేల విద్యుత్ కనెక్షన్లకు లోవోల్టేజీ సమస్య ఉత్పన్నమయ్యేది. ప్రస్తుతం కొత్తగా 11కేవీ ఉపకేంద్రాన్ని 33/11 కేవీకి పెంచడంతో అదనంగా మరికొన్ని ప్రాంతాలకు విద్యుత్ సమస్య తీరుతుందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన వివిధ కాలనీల సంక్షేమ సంగం సభ్యులు మాట్లాడుతూ రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని అధికారులు ముందస్తుగా కొత్త ఫీడర్ ఏర్పాటు చేయడం సంతోషకరంగా ఉందన్నారు. ఈ మేరకు అధికారులకు సంక్షేమ సంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్పీడీసీఎల్ అధికారులు శ్రీనాథ్ రెడ్డి, శ్రీదేవి, బి. వి. రెడ్డి వివిధ కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.


## శ్రీ బగళాముఖి అమ్మ వారిని దర్శించుకున్న బొమ్మ మహేష్ కుమార్



నర్సాపూర్ టౌన్ ఫిబ్రవరి 29 విజన్ ఆంధ్ర న్యూస్ : గురువారం నర్సాపూర్ నియోజకవర్గం శివంపేట్ మండలంలో జరిగిన శ్రీ బగళాముఖి అమ్మ వారి ప్రథమ వార్షికోత్సవంలో ఎమ్మెల్సీ & టీపిసిసీ కార్యనిర్వాహక అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ , మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంధర్భంగా మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ వారికి ఘన స్వాగతం పలికి సత్కరించారు. వారు మాట్లాడుతూ హిందూ సోదరులు పవిత్రంగా ధ్యానించే దశ మహా విద్యాలలో బగళాముఖి ముఖ్యమైన దేవత అన్నారు. బగళాముఖి అమ్మ వారిని ఆరాధించడం ద్వారా సకల కష్టాలు తొలుగుతాయని భక్తుల నమ్ముతారని అన్నారు. అంతటి విశిష్టత కలిగిన అమ్మవారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఆ అమ్మవారి దయతో ప్రజల సకలకష్టాలు తొలగి ఆనందంగా వుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శివంపెట్ మండల అధ్యక్షులు సుదర్శన్ గౌడ్,మాజీ జడ్పీటీసీ లక్మికాంతం మాజీ సర్పంచ్ బసంపల్లి శ్రీనివాస్,రమేష్ గౌడ్, శ్రీనివాస్,వేంకట్ రెడ్డి,శివంపెట్ మండల యుత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నర్సింహ చారి,శివంపేట్ మండల ఎస్ సి సెల్ అధ్యక్షులు తిరుపతి,యుత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ నాయకులు భక్తులు పాల్గొనారు.

## ఆస్తి పన్ను బకాయిల వడ్డీ పై 90 శాతం రాయితీ

### -మున్సిపల్ కమిషనర్ పి శాంతి కుమార్



తొర్రూర్ ఫిబ్రవరి 29 (విజన్ ఆంధ్ర ): తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఆస్తి పన్ను బకాయిదారులు అస్తి పన్ను బకాయిపై విధించే వడ్డీ పై 90 శాతం రాయితీ ప్రభుత్వం ప్రకటించిందని అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ మాట్లాడుతూ ఆస్తి పన్ను చెల్లింపునకు మరో నెల రోజులు గడువు ఉన్నందున ఈ నేపథ్యంలో ప్రజలకు వెసులుబాటు కల్పించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని 2022- 23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆస్తి పన్ను చెల్లించిన వారికి మాత్రమే ఈ వడ్డీ రాయితీ అమలవుతుందని అన్నారు. పాత బకాయిలపై కేవలం 10 శాతం వడ్డీ ఒకేసారి చెల్లించేలా వన్ టైం స్కీం తీసుకొచ్చినట్లు తెలిపారు. 2023 మార్చినాటికి ఆస్తి పన్ను. వడ్డీ. జరిమానాలు చెల్లించిన వారికి కూడా ఈ పథకం వర్తిస్తుందని వారు చెల్లించిన 90% వడ్డీ మొత్తాన్ని వచ్చే ఆర్థిక సంవత్సరం ఆస్తి పన్నులో రాయితీ కల్పించనున్నట్లు తెలిపారు.

## మడికొండ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన సిపి



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 29 ( విజన్ ఆంధ్ర ):వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గురువారం మడికొండ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ రోజు సాయంత్రం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ ఆవరణను పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది వివరాలతో పాటు వారు నిర్వహిస్తున్న వివరాలను పోలీస్ కమిషనర్ అడిగి తెలుసుకోవడంతో పాటు, స్టేషన్ పరిధిలోని కేడీలు, డిసిలు, రౌడీ షీటర్ల కు సంబందించిన వివరాలను తెలుసుకున్నారు. ముఖ్యంగా పోలీస్ స్టేషన్ ప్రస్తుతం పెండింగ్ కేసులతో పాటు, నేరాలు,, శాంతి భద్రత నియంత్రణ కోసం ముందుస్తుగా తీసుకుంటున్న చర్యలపై పోలీస్ కమిషనర్ సంబందిత స్టేషన్ సబ్ ఇన్స్ స్పెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శాఖపరమైన సమస్యల గురించి సిబ్బందిని పోలీస్ బాస్ అడిగి తెలుసుకున్నారు.

## పరకాల ఎస్సీ సెల్ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న డాక్టర్ పెరుమండ్ల రామకృష్ణ



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 29 ( విజన్ ఆంధ్ర ):వరంగల్ పార్లమెంట్ పరకాల నియోజకవర్గం కేంద్రంలో ఎస్సీ సెల్ కాంగ్రెస్ నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హన్మకొండ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు డాక్టర్ పెరుమండ్ల రామకృష్ణ హాజరయ్యారు.రామకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం రావడానికి ముఖ్య కారణం దళితులు, 95% ఓట్లు కాంగ్రెస్ పార్టీ కి వేశారు అన్నారు, దళిత, బీసీ , ఎస్టి , మైనారిటీ సంఘాలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచారు అని, వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీనీ పార్లమెంట్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని, స్థానిక శాసన సభ్యుడు రావూరి ప్రకాష్ రెడ్డి పేదలను ఆదుకునే నాయకుడు అని పార్టీ కోసం ప్రజల కోసం కష్టపడే నాయకులను కాపాడుకునే నాయకులు అని రామకృష్ణ అన్నారు. ఈ సమావేశంలో పరకాల మండల అధ్యక్షుడు చంద్రమౌళి , ఇనుగుల రమేష్ , మోహన్ , జిల్లా ఉపాధ్యక్షుడు నందిపక భాస్కర్ గారు,కార్యదర్శి మహేందర్ , జిల్లా నాయకులు జగన్ గౌడ్ , మహేష్ గౌడ్ జిల్లా ,మైనారిటీ, బీసి, ఎస్టి నాయకులు పాల్గొన్నారు.

### తెలంగాణ రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి .కొండా సురేఖని సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్



శేరిలింగంపల్లి ఫిబ్రవరి 29 విజన్ ఆంధ్ర : ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మీనారాయణ,వాసు,కొఠారి వెంకటేష్,కావూరి ప్రసాద్,సాంబశివరావు తదితరులు ఉన్నారు.

## విశాల్ మెగా మార్ట్ ప్రారంభించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి ఫిబ్రవరి 29 విజన్ ఆంధ్ర : శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని లింగంపల్లి విలేజ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన విశాల్ మెగా మార్ట్ ను కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ . ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్ మాజీ కౌన్సిలర్లు లక్ష్మీనారాయణ గౌడ్, విరేశం గౌడ్ , లయన్ బాబు రావు ,నామాల అశోక్, వెంకట్ రెడ్డి పటేల్, శేరిలింగంపల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మారబోయిన రాజు యాదవ్ , మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు యాదగిరి గౌడ్, జనార్దన్ రెడ్డి,పద్మారావు,పొడుగు రాంబాబు, రాంచందర్, శ్రీనివాసముదిరాజు,శ్రీనివాస్, రాములు, రమేష్, రమణయ్య, ఫక్రుద్దీన్, లక్ష్మణ్ యాదవ్, సుభాష్, సలీం తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలు జిల్లాలో ప్రశాంతంగా జరుగుతున్నాయి

కామారెడ్డి, ఫిబ్రవరి 29 , (విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి) : కామారెడ్డి జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు గురువారం ప్రశాంతంగా జరిగాయి. 7375 మంది విద్యార్థులకు గాను 7190 మంది విద్యార్థులు హాజరైనట్లు ఇంటర్మీడియట్ నోడల్ అధికారి షేక్ సలాం తెలిపారు. 185 మంది విద్యార్థులు గైరాజరైనట్లు చెప్పారు. గురువారం ద్వితీయ సంవత్సరం తెలుగు, సాంస్కృతిక, జిఎఫ్ సి-2 పరీక్షలు నిర్వహించినట్లు పేర్కొన్నారు.

# వేసవిలో నీటి ఎద్దడి నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలని

## జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు



శేరిలింగంపల్లి ఫిబ్రవరి 29 విజన్ ఆంధ్ర : గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ శశాంక జిల్లాలోని మునిసిపాలిటీల పరిధిలో అందించే నీటి సరఫరా పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి నీటి సరఫరా పై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి ప్రారంభమైన దృష్ట్యా నీటి ఎద్దడి తలెత్తే అవకాశం ఉన్న ప్రాంతాలను ముందస్తుగా గుర్తించి ప్రణాళిక బద్ధంగా నీరు క్రమం తప్పకుండా సరఫరా అయ్యేలా చూడాలని అన్నారు. గత సంవత్సరం నీటి ఎద్దడిని ఎదుర్కొన్న ప్రాంతాలలో సమస్య పునరావృతం కాకుండా చూడాలని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో త్రాగునీటి సరఫరాలో ఉత్పన్నమయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి సరి చేయాలని అన్నారు. జిల్లాలోని అన్ని గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో నీటి సమస్యలు తలెత్తకుండా కార్యాచరణ రూపొందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లాలోని రూరల్ ఏరియాల్లో, అర్బన్ ఏరియాల్లో, హాబిటేషన్స్ లో ఎక్కడా త్రాగునీటి ఇబ్బంది కలుగకుండా చూసుకోవాలని అన్నారు. లీకేజ్ వంటి సమస్యలు తలెత్తకుండా పైప్ లైన్ మరమ్మత్తులు చేపట్టాలని, కొత్త పైప్ లైన్ కనెక్షన్లు ఇవ్వటం, వెంటనే బోర్ల మరమ్మత్తులు, ఫ్లషింగ్ చేయించాలని ఆదేశించారు. వేసవిలో నీటి సమస్య రాకుండా నివారించుటకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అన్నారు. అధికారులందరు బాధ్యతగా పని చేయాలని, సమిష్టిగా పని చేసి వేసవిలో నీటి సమస్యలు లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ప్రతిమ సింగ్, భూపాల్ రెడ్డి, జడ్పీ సీఈవో కృష్ణ రెడ్డి, డిపిఓ, మిషన్ భగీరథ ఎస్.ఈ. ఆంజనేయులు, ఎస్.ఈ. పిఆర్ రాజేశ్వర్, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ మిత్రునికి చేయూతనిచ్చిన స్నేహితులు

## 25 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేత



కామారెడ్డి, ఫిబ్రవరి 29,( విజన్ఆంధ్ర జిల్లా ప్రతినిధి): కామారెడ్డి జిల్లా కృష్ణాజివాడి గ్రామానికి చెందిన జంగం శివకృష్ణ కు చెందిన ఇల్లు ఇటీవలే షార్ట్ సర్క్యూట్ తో పూర్తిగా కాలిపోవడం జరిగింది దీనితో వారి కుటుంబ సభ్యులకు చెందిన విలువైన వస్తువులు,దుస్తులు మంటల్లో కాలిపోవడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న ఇంటర్మీడియట్ మిత్రులందరూ కలిసి 25వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఈ రోజు అందజేయడం జరిగింది. ఆపదలో ఉన్న వారికి మానవత్వంతో చేయూతనివ్వాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉన్నదని, మిత్రునికి ఆర్థిక సహాయం చేయడానికి ముందుకొచ్చిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు, మున్నూరు కాపు యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు పులి సుధాకర్,జానకి రాము లు పాల్గొన్నారు

# అంగన్వాడీ, ప్రభుత్వ టీచర్లను బెదిరించి డబ్బులు వసూలు

## జిల్లా ఎస్పి ఎన్.కోటిరెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 29 ( విజన్ ఆంధ్ర ) : విలేకరులం అని బెదిరించి డబ్బులు వసూలు చేసిన వారిపైన కేసు నమోదు చేశామని జిల్లా ఎస్పీ నంద్యాల కోటి రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

నవాబ్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక గ్రామంలో జిల్లా స్టాఫ్ రిపోర్టర్లం అని చెప్పి ఒక అంగన్వాడీ టీచర్ ను, ప్రైమరీ స్కూల్ టీచర్ ను బెదిరించి వారి నుండి డబ్బులు వసూలు చేసినారనే పిర్యాదు మేరకు 6 గురు వ్యక్తుల పైన నవాబ్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో కేసు నమోదు చేయడం జరిగింది

అని జిల్లా ఎస్పీ తెలిపినారు. జిల్లాలో ఎవరైనా ఇలాంటి చర్యలకు పాల్పడినట్లు తెలిస్తే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

# జంగంపల్లి శివారులో జరిగిన రోడ్డు సమాజంలో పలువురికి గాయాలు



కామారెడ్డి, ఫిబ్రవరి 29, (విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి): కామారెడ్డి జిల్లాభిక్కనూరు మండలం జంగంపల్లి శివారులో గల A1 హర్యానా దాబా కి ఎదురుగా హైదరాబాదు నుండి కామారెడ్డి వైపు వెళ్లే జాతీయ రహదారిపై గురువారంరోడ్డు ప్రమాదం జరిగినది. జిఎంఆర్ కు సంబంధించిన వాటర్ ట్యాంక్ సూచికలను ఏర్పాటు చేసుకొని డివైడర్ పై ఉన్నటువంటి చెట్ల కు నీరు పోసుకుంటూ వెళ్తుండగా వెనకాల నుండి నిర్మల్ డిపోకు సంబంధించిన ఆర్టీసీ లగ్జరీ బస్సు టక్కరి ఇవ్వడం జరిగింది. దీని కారణంగా ఆర్టీసీ డ్రైవర్, ఒక ప్రయాణికుడికి తీవ్ర గాయాలు అయినాయి మరియు ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్నటువంటి దాదాపు పదిమంది ప్రయాణికులకు స్వల్ప గాయాలు అయ్యాయి. సంఘటన స్థలానికి సిఐ భిక్కనూర్, ఎస్సై భిక్కనూర్ మరియు సిబ్బంది తో చేరుకొని ప్రయాణికులను నాలుగు అంబులెన్సులో హాస్పిటల్ తరలించి ప్రమాదానికి గురైన లారీ వాటర్ ట్యాంకులను రోడ్డు నుండి ప్రక్కకు పెట్టించి ట్రాఫిక్ క్లియర్ చేయటం జరిగింది

# మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నిబంధలను పక్కాగా అమలు చేయాలి

## ఎంసీసీ టాస్క్ ఫోర్స్ అధికారుల శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు



కడప, ఫిబ్రవరి 29 : రానున్న సాధారణ, పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో.. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నిబంధలను పక్కాగా అమలు చేయలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు. ఎంసీసి టాస్క్ ఫోర్స్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని స్పందన హాలులో త్వరలో జరగనున్న సాధారణ, పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ సన్నద్ధతలో భాగంగా.. ఎంసీసీ అమలుపై టాస్క్ ఫోర్స్ అధికారులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు తోపాటు జేసీ గణేష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై.. పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. గతంలో జిల్లాలో జరిగిన ఎన్నికల విజయవంతానికి ఏ విధంగా కృషి చేశారో అదే స్ఫూర్తితో ప్రస్తుతం జరిగే.. ఎన్నికలను కూడా పకడ్బందీగా, నిష్పక్షపాతంగా, నిర్భయంగా, పారదర్శకంగా, విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేయాలన్నారు. నిర్దేశించిన తేదీల్లో ఎన్నికల నిర్వహణపై పోలింగ్ అధికారులకు శిక్షణ ఇవ్వడంజరుగుతోందని..ఎన్నికల విధుల్లో భాగంగా.మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ విధులను టాస్క్ ఫోర్స్ అధికారులు పక్కాగా అమలు చేయాలన్నారు. 324 ఆర్టికల్ (కాంప్లిట్ కంట్రోల్ సూపర్విజన్) ప్రకారం మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎం.సి.సి.)ను అమలు చేయడం జరుగుతోందన్నారు. ఐపిసి సెక్షన్ 123 ద్వారా ఓటర్లను మభ్య పెట్టే.. ఎలాంటి చర్యలనైనా ఎంసీసీ నిబంధనల ఉల్లంఘన క్రింద పరిగణించాల్సి ఉంటుందన్నారు. డబ్బులు పంచినా, తీసుకున్నా నేరం క్రింద కేసు చేయవచ్చన్నారు. అలాగే లిక్కర్ పంపిణీ, చీరెలు, ఇతర కానుకల పంపిణీ జరగకుండా చూడాలన్నారు. అలాగే పార్టీలకు సంబందించిన లోగోలు, జెండాలు, బ్యానర్లు అనుమతి లేకుండా ప్రదర్శించడానికి వీలులేదన్నారు ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు.. ప్రచార సమయం, పబ్లిసిటీ లౌడ్ స్పీకర్లకు అనుమతులునివ్వాల్సి ఉంటుందన్నారు. ఎక్కడా కూడా రాజకీయ ప్రభావాన్ని చూపే వ్యక్తుల విగ్రహాలు బహిర్గతం కాకుండా. మూసివేయాలన్నారు. ఫ్లెక్షి ప్రింటర్స్ వివరాలు లేకుండా ప్రచార బ్యానర్లు ముద్రిస్తే.. చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. సీజర్ మేనేజ్మెంట్ పై అవగాహన పెంచుకుని ఎన్నికల నిర్వహణ నియమావళిని పక్కాగా పాటించాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజాప్రతినిధుల ఫోటోలను తొలగించాలని, రాజకీయ నేతల విగ్రహాలను కప్పి ఉంచాలన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కాగానే.. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉంటుందని ప్రభుత్వ అధికారులందరూ ఎన్నికల నియమావళిని తప్పక పాటించాలని ఆదేశించారు. ముఖ్యంగా రిలీజియస్ (దేవాలయాలు, మజీద్ లు, చర్చీలు) ప్రాంతాల్లో ఎలాంటి రాజకీయ సమావేశాలకు తావివ్వకుండాచేసుకోవాలన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రత్యేక సూచనల మేరకు ఎన్నికల మోడల్ కోడ్ నియమావళిని తూచా తప్పక అందరూ పాటిస్తూనే. మున్సిపాలిటీల్లో, మండలాల్లో ప్రజలకు తాగునీరు, పారిశుధ్య నిర్వహణలో ఏ మాత్రం కొరత రాకూడదని హెచ్చరించారు. ఫ్లెక్సీ ప్రింటర్స్, లోకల్ మీడియా పర్సన్స్ తో, స్థానిక పొలిటికల్ పర్సన్స్ లతో సమావేశాలు ఏర్పాటు చేసుకుని మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ అమలు, నిబంధనలపైతెలియజేయాలన్నారు. అంతకుముందు కడప నగర కమీషనర్ ప్రవీణ్ చంద్.. టాస్క్ ఫోర్స్ అధికారులకు ఎంసీసీ నిబంధనలు, విధివిధానాలపై క్షుణ్ణంగా వివరించారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈవో సుధాకర్ రెడ్డి, ఎంసీసీ నోడల్ అధికారి నందన్, జిల్లా మాస్టర్ ట్రైనర్ మెప్మా పిడి సురేష్ రెడ్డి, ఎంసీసీ టాస్క్ ఫోర్స్ అధికారులైన మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడివోలు తదితరులు హాజరయ్యారు.

# బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో అపూర్వ స్పందన చూపిస్తున్నప్రజలు



బద్వేలు, ఫిబ్రవరి 29 బద్వేలు మండలం తిరువెంగళపురం పంచాయతీ లోని శ్రీరామ్ నగర్, గాండ్ల తిమ్మాయపల్లె, ఎత్తిరాజు పల్లె, రాఘవ రెడ్డి పేట గ్రామాలలో బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బొజ్జ రోసన్న సతీమణి అరుణ తెలుగుదేశం సీనియర్ నాయకులు కేవీ సుబ్బారెడ్డి, బిజివేముల రామచంద్రారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బసిరెడ్డి రవికుమార్ రెడ్డి లతో కలిసి బుధవారం సాయంత్రం ఇంటింటి ప్రచారంలో భాగంగా తెలుగుదేశం అభ్యర్థి బొజ్జ రోషన్నకు మీ అమూల్యమైన ఓట్లు వేసి గెలిపించాలని వారు ప్రజలను కోరారు, ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో ప్రజలు అపూర్వ స్పందన చూపిస్తున్నారని, ప్రజలు ఎంతో ఆప్యాయంగా పలుకురిస్తూ అక్కున చేర్చుకుంటున్నారని మాకు మద్దతు ఇస్తూ ఉన్నారని వారు అన్నారు అలాగే రాష్ట్ర ప్రభుత్వం నిత్యవసర వస్తువులు ప్రతి ఒక్కటి పెంచి, కరెంటు, బస్సు చార్జీలు పెంచి పేద ప్రజలను దోపిడీకి గురి చేస్తున్నారని వారు తీవ్రంగా విమర్శించారు, 2024 జరిగే ఎన్నికల్లో మా ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే వందరోజుల్లో మా నాయకుడు ప్రవేశపెట్టే పథకాలను తక్షణం అమలు చేస్తామని ఆమె అన్నారు అనంతరం మండల పార్టీ అధ్యక్షుడు రవికుమార్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో సమస్యలతో ప్రజలు కొట్టుమిట్టాడుతున్నారని గడచిన ఐదు సంవత్సరాల కాలంలో అధికార పార్టీ నాయకులు ఏమాత్రం అభివృద్ధి చేయకుండా వారి స్వలాభం కోసమే పాటు పడ్డారని ప్రజలను పూర్తిగా గాలికి వదిలేసారని ఆయన తీవ్రంగా మండిపడ్డారు ఈ కార్యక్రమంలో భూమిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, బి కోడూరు మండల నాయకుడు రామ సుబ్బారెడ్డి, పోరుమామిళ్ల మాజీ సర్పంచ్ అభిభున్నీసా, మాసుపల్లె లక్ష్మీదేవి, నిమ్మకాయల ఎల్లారెడ్డి, నాగేండ్ల వెంకటసుబ్బారెడ్డి, బిజివేముల కొండుగారి రాజారెడ్డి, బుసగాని ఎర్రచేన్నయ్య, చెన్నకేశవ, మేకల రామ సుబ్బయ్య, గడ్డం గంగయ్య, మజారి సుబ్బయ్య, గంప రమేష్, వేముల వెంకటయ్య, తమ్మిశెట్టి వెంకటేష్, మద్దెల సుబ్బరాయుడు, డీకాల గురయ్యా, నాగారపు రమణ, కార్యకర్తలు అభిమానులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# పాపన్నపేట డిసిసి బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు:మేనేజర్ కిషన్

పాపన్నపేట/మెదక్ జిల్లా,ఫిబ్రవరి29(విజన్ ఆంధ్ర):మండల కేంద్రమైన పాపన్నపేట డిసిసి బ్యాంక్ ఆధ్వర్యంలో గురువారం నాడు రామతీర్థం గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు నిర్వహించినట్లు మేనేజర్ కిషన్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకులో తీసుకున్న రుణాన్ని సకాలంలో చెల్లించాలని, బ్యాంకు లాకర్ సౌకర్యం,బంగారంపై స్వల్ప,దీర్ఘకాలిక ఋణాలపైన,మహిళా సంఘాల ఋణాలపైన,గృహ నిర్మాణానికి అర్హులైన వారికి రూ. 15లక్షల వరకు లోన్ సౌకర్యం ఉందని పేర్కొన్నారు. తక్కువ వడ్డీతో అమెదజేస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఫిక్స్ డిపాజిట్ పై అన్ని బ్యాంక్ లకంటే 0.5% అధికంగా అందజేస్తున్నామన్నారు. సంవత్సరం మొత్తంగా కలిపి 8% వడ్డీ మాత్రమే చెల్లిస్తే సరిపోతుందని ప్రజలకు వివరించారు. సైబర్ సెక్యూటి లో భాగంగా ఫ్రాడ్ కాల్స్,ఓటిపి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో



పాపన్నపేట సొసైటీ డైరెక్టర్ ఎండి. షాహేద్ పాషా,మాజీ సర్పంచ్ లక్ష్మీ, మాజీ ఉపసర్పంచ్ ఈశ్వరప్ప,మాజీ ఆత్మ కమిటీ ఛైర్మన్ సాయి రెడ్డి,ఎస్. ప్రసాద్,బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ ప్రేమ్ సింగ్ రాథోడ్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అంగ రంగ వైభవంగా శ్రీ తిక్క వీరేశ్వర స్వామి రథోత్సవం

అలంపూర్ ఫిబ్రవరి 29(విజన్ ఆంధ్ర): అయిజ: జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీ కేంద్రంలో శ్రీశ్రీశ్రీ తిక్క వీరేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు (జాతర) బాగంగా మూడవ రోజు గురువారం రాత్రి స్వామి వారి మహా రథోత్సవం ప్రారంభించారు. స్వామి వారి చరిత్ర శ్రీ తిక్క వీరేశ్వర స్వామి పుట్టినది కనకవీడు గ్రామం నాగలదిన్నె మండలం ఎమ్మిగనూరు తాలూకా కర్నూల్ జిల్లా యందు జన్మించారు. స్వామి వారు ఎర్రకోట గ్రామంలో సుద్దులు తులసి రామ్ మూర్తి, మహా లింగ లింగప తాత దగ్గర శిష్యరికం స్వీకరించారు. అనంతరం వారి ఆదేశాల మేరకు అయిజ గ్రామం చేరుకున్నారు. గ్రామంలో వీది వీది తిక్క వాణి వలె తిరుగుతూ ఉండెను. ఊరి వ్యాపారులను ఏదైన వస్తువులు అడగకుండా అంగడి లో ఏదైన తీసుకుని పోయేవాడు వారు తిక్క వాడు అని తిట్టేవారు. కానీ ఆ వస్తువులు పిల్లల కు తిను పదార్థాలు గా మార్చి ఇచ్చే వాడు. కొన్ని రోజుల కు వ్యాపారులకు, గ్రామ ప్రజలకు పాములు మెడలో వేసుకుని తిరుగుతూ మహిమలు చూపారు. స్వామి వారి మహిమలకు ఆకర్షణ చెందిన పాగుంట లక్ష్మన స్వామి వారికి శిష్యుడి గా తిరుగుతూ ఉండెను. గడిచిన కొన్ని రోజులకు నేను శివావైక్యము పొందుతున్నాను నీవు నా సమాధిని ని యొక్క వ్యవసాయ భూమి యందు చేయాలని కోరారు. స్వామి సిద్ధి పొందిన కొన్ని రోజులకు గ్రామ ప్రజలకు మహిమలు చూపారు. శిష్యడు పాగుంట లక్ష్మన్న కు మరియు గ్రామంలో పెద్ద మనుషులకు కలలో కనిపించి నాకూ గుడి కట్టి జాతర జరపాలని తెలిపారు. అయిజ గ్రామంలో పెద్దమనుష్యులు సమావేశంలో నిర్వహించి వారికి కలలో తెలిపిన విషయం గ్రామ ప్రజల సమావేశంలో తెలిపారు. అందరికీ ఒకే లాగా కల రావడం తో గ్రామ పెద్దలు, ప్రజలు స్వామి వారికి గుడి కట్టించారు. గుడి కట్టించిన తరువాత స్వామి వారు మరల కలలో కనిపించి గద్వాల రాజుల దగ్గర రథం ఉన్నది. కావున మీరు వెళ్లి రాజు ను రథం



అడగవలసినది అని తెలిపారు. అనంతరం స్వామి వారి ఆదేశాల ప్రకారం గ్రామ పెద్దలు ప్రజలు గద్వాల రాణి, రాజు గారిని అడుగ గా వారు సిద్దుల కు జాతర జరుపుటకు రథం ఇవ్వుము అని తెలిపారు. కానీ ఆ రోజు రాత్రి రాణి కి రాజు కు కలలో కనపడి వారికి ఉపదేశం చేశారు. మరుసటి రోజు అయిజ గ్రామ పెద్దలను పిలిపించి రథం ను స్వామి వారికి ఇచ్చరని,ఆ రోజు నుంచి ఈ రోజు వరకు గ్రామ ప్రజలు శ్రీశ్రీశ్రీ తిక్క వీరేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు (జాతర ) వైభవంగా నిర్వహిస్తారని ఆలయ వ్యవస్థాపక వంశీయుడు పాగుంట లక్ష్మి రెడ్డి తెలియజేశారు. ఈ మూడవ రోజు రథోత్సవం కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ పటేల్ విష్ణువర్ధన్ రెడ్డి, అయిజ మున్సిపల్ చైర్మన్ చిన్న దేవన్న,అయిజ మండల సింగిల్ విండో చైర్మన్ పోతుల మధుసూదన్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు మహానంది రెడ్డి, వాగుగడ్డ విష్ణువర్ధన్ రెడ్డి, తెలుగు గోవిందు, తెలుగు కృష్ణ, తెలుగు పాపన్న,ఆలయ వ్యవస్థాపకులు పాగుంట లక్ష్మి రెడ్డి, సతీష్ రెడ్డి, డాక్టర్ రామేశ్వర రెడ్డి, అయిజ పట్టణ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# టీటీడీ నిత్య అన్నదానం మరింత విస్తరిస్తాము

## శ్రీ గోవిందరాజస్వామి ఆలయంలో నిత్యాన్నదానం ప్రారంభించిన టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి





తిరుపతి నగరం: టీటీడీ నిత్య అన్నదాన కార్యక్రమాన్ని మరింత విస్తరించనున్నట్లు చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి చెప్పారు. తిరుపతి శ్రీ గోవిందరాజస్వామి ఆలయం ప్రక్కన ఉన్న పాత మ్యూజియంలో నిత్యాన్నదాన కార్యక్రమాన్ని టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర రెడ్డి, ఈవో ఎవి.ధర్మారెడ్డితో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మీడియాతో మాట్లాడుతూ, తిరుమలలో ప్రతి రోజూ లక్ష మంది భక్తులు నిత్యాన్నదాన పథకం ద్వారా భోజనం చేస్తున్నారన్నారు. గతంలో నేను టీటీడీ ఛైర్మన్గా ఉన్నప్పుడు తిరుమల వచ్చిన ప్రతి భక్తుడూ అన్నదానంలో భోజనం చేసే విధంగా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అదే సమయంలో తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయం వద్ద కూడా నిత్యాన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. ప్రస్తుతం తిరుమలలో తరిగొండ వెంగమాం అన్నప్రసాద భవనం, వైకుంఠం క్యూ కాంప్లెక్స్, పిఏసిలు తదితర ప్రాంతాల్లో భక్తులకు అన్నప్రసాదాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల ఒంటిమిట్టలో కూడా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన్నట్లు చెప్పారు. నా చిన్నతనంలో సాయంత్రం పూట ఇక్కడ అన్నప్రసాదం కోసమని వచ్చిన సందర్భాలు పదుల సంఖ్యలో ఉన్నాయని తన చిన్ననాటి రోజులు గుర్తుకు తెచ్చుకున్నారు. టీటీడీ ఛైర్మన్గా శ్రీ గోవిందరాజు స్వామి ఆలయంలో నిత్యాన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందన్నారు. శ్రీ గోవిందరాజస్వామి ఆలయం వద్ద ప్రతి రోజు ఉదయం 11 నుండి సాయంత్రం 4 గంటల వరకు రెండు వేల మంది భక్తులకు నిత్యాన్నదానం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భవిష్యత్లో ఈ అన్నదాన కార్యక్రమాన్నిమరింతగా విస్తరిస్తారించనున్నట్లు వివరించారు. అనంతరం ఛైర్మన్, ఈవో కలిసి భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించారు. టీటీడీ అందిస్తున్న అన్నప్రసాదాల రుచి, నాణ్యత గురించి భక్తులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అన్నప్రసాదాలపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్స్వామి, జేఈవో వీరబ్రహ్మం, ఎఫ్.ఎ.అండ్ సిఎవో బాలాజి, సిఇ నాగేశ్వరరావు, సిపిఆర్వో డా.తలారి రవి, డెప్యూటీ ఈవోలు శాంతి, రాజేంద్ర కుమార్, విజివో బాలిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి కూతురు పెళ్లిలో ఎంఎల్ఏ

నారాయణపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 29,(విజన్ ఆంధ్ర): హైదరాబాదులో జరిగిన తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య,సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కూతురు వివాహానికి



స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి,వారికి శుభాకాంక్షలు తెలిపారు. తన కూతురు వివాహ వేడుకకు హాజరైన ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు.

## నిధుల సమస్యలపై ఫైనాన్స్ కమిషన్‌కు వెళ్లాలి

వ్యాఖ్యానించడం దుమారానికి దారి తీసింది. దీనిపై నిర్మలమ్మ స్పందిస్తూ.. నిధుల కేటాయింపులో కేంద్ర ప్రభుత్వం ఫైనాన్స్ కమిషన్‌కు కట్టుబడి ఉంది. దాని పాత్ర అంతవరకే ఉంటుంది. ఒక వేళ నిధులు పొందాలనుకుంటే కమిషన్‌కు రాష్ట్రాలు తమ సమస్యలు చెప్పుకోవాల్సి ఉంటుంది. అప్పుడు నిధులు మంజూరు అవుతాయి. ఒక్కో రాష్ట్రానికి ఒక్కో బలం ఉంటుంది. కాబట్టి దక్షిణాది రాష్ట్రాలను వేరుగా పరిగణించలేము. వాటన్నింటిని ప్రత్యేక దేశంగా ఏర్పాటు చేయడమన్న డిమాండ్ ప్రమాదకర పరిస్థితులకు దారి తీస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దక్షిణాది రాష్ట్రాలు ఇండెక్స్‌లో మెరుగైన పనితీరు కనబరుస్తున్నాయి. రాష్ట్రానికి ఎక్కువగా నిధులు కావాలంటే కమిషన్‌ను సంప్రదించాల్సిందే. మీరు ఒక బాధ్యతాయుతమైన పార్లమెంట్ సభ్యుడిగా ఉంటూ దేశ విభజన డిమాండ్ చేస్తున్నారు. మీ వ్యాఖ్యలు తప్పు' అని నిర్మలమ్మ పేర్కొన్నారు. ఈ అంశంపై ఇటీవల పార్లమెంట్ దద్దరిల్లింది. సురేశ్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ తక్షణమే చర్యలు తీసుకోవాలని కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి డిమాండ్ చేశారు. అనంతరం హస్తం పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున స్పందిస్తూ.. దేశాన్ని ఒక్కటిగా ఉంచాలనేదే కాంగ్రెస్ సిద్ధాంతమని, విభజన కోరే వారికి పార్టీ ఎప్పటికీ మద్దతు తెలపదని స్పష్టం చేశారు.

## జెనీవా వేదికగా మరోమారు పాక్‌కు చెంపదెబ్బ

పాకిస్థాన్ కు మరోసారి భంగపాటు తప్పలేదు. ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల మండలిలో జమ్మూకశ్మీర్ అంశాన్ని లేవనెత్తిన దాయాదికి భారత్ గట్టిగా బుద్ధిచెప్పింది. ఉగ్ర దాడులతో పారిన రక్తంతో వారి చేతులు తడిసిపోయాయని న్యూదిల్లీ మండిపడింది. తమ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకునే హక్కు లేదని మరోసారి గట్టిగా హెచ్చరించింది. జెనీవా వేదికగా ఐరాస మానవ హక్కుల మండలి 55వ సమావేశం జరుగుతోంది. ఇటీవల ఈ సమావేశంలో జమ్మూకశ్మీర్ అంశాన్ని పాకిస్థాన్, తుర్కియే లేవనెత్తాయి. మానవ హక్కుల అణచివేత జరుగుతోందని నోరుపారేసుకున్నాయి. ఈ ఆరోపణలకు భారత్ దీటుగా బదులిచ్చింది. 'రైట్ టు రిప్లై' అవకాశం కింద ఈ మండలికి భారత కార్యదర్శి అనుపమ సింగ్ తాజాగా మాట్లాడుతూ.. పాక్ తీరును ఎండగట్టారు. భారత్‌పై అసత్య ఆరోపణలు చేయడానికి అంతర్జాతీయ వేదికను పాక్ దుర్వినియోగం చేయడం దురదృష్టకరం. ఆ దేశం తమ ప్రసంగంలో జమ్మూకశ్మీర్ అంశాన్ని ప్రస్తావించింది. వారికి మేం చెప్పేది ఒక్కటే..! కేంద్రపాలిత ప్రాంతాలైన జమ్మూకశ్మీర్, లద్దాఖ్ మా దేశ అంతర్భాగాలే. మా అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడానికి ఆ దేశానికి ఎలాంటి హక్కు లేదు' అని అనుపమ స్పష్టం చేశారు. 2023 ఆగస్టులో పాకిస్థాన్‌లోని జరన్‌వాలా నగరంలో మైనార్టీలపై దారుణమైన దాడులు జరిగాయి. 19 చర్చీలను తగలబెట్టారు. 89 క్రిస్టియన్ నివాసాలను కాల్చివేశారు. అలాంటి వారు మానవ హక్కుల గురించి ఇప్పుడు మొసలి కన్నీళ్లు కారుస్తున్నారు. వారు ప్రోత్సహిస్తున్న ఉగ్రవాదం కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఎంతోమంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. వారి రక్తంతో పాక్ తడిసిపోయింది. అప్పుల ఊబిలో కూరుకుపోయింది. సొంత ప్రజల కష్టాలు తీర్చలేక ఆ ప్రభుత్వం విఫలమైంది. అలాంటి దేశం చేసే అసత్య ఆరోపణలపై మేం దృష్టి పెట్టాల్సిన అవసరం లేదు' అని దాయాదిని కడిగిపారేశారు. ఇక, జమ్మూకశ్మీర్ అంశాన్ని లేవనెత్తిన తుర్కియేపైనా భారత్ అసంతృప్తి వ్యక్తం చేసింది. 'పాక్ మాటలకు వంతపాడుతూ తుర్కియే కూడా మా దేశ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం విచారకరం. భవిష్యత్తులో మరోసారి ఇలా జరగకుండా.. అనుచిత వ్యాఖ్యలకు వారు దూరంగా ఉంటారని విశ్వసిస్తున్నాం' అని అనుపమ తెలిపారు..

## కార్పొరేటర్ల భర్తల భూదందా

భర్త కాశెట్టి శ్రీనివాస్, 20వ డివిజన్ ఆర్టీసీ కాలనీ కార్పొరేటర్ రాజ్యలక్ష్మి భర్త తుల బాలయ్య ఉన్నారు. పోలీసుల కథనం ప్రకారం..కరీంనగర్ వివేకానందపురికి చెందిన గవర్నమెంట్ టీచర్ మామిడి రవీందర్ రెడ్డి తీగలగుట్టపల్లి శివారులోని సర్వే నెంబర్ 240/లో గోపడి సుగుణమ్మ, గోపడి రాజుకు చెందిన 2.14 ఎకరాల నుంచి 744 గజాల భూమిని 2004లో కొనుగోలు చేశాడు. ఇదే భూమి నుంచి మూల అరుణాదేవి 1.20 గుంటలు, ఎన్నం రాజిరెడ్డి 20 గుంటల భూమిని కొనుగోలు చేశారు. రవీందర్ రెడ్డి 2017లో గ్రామ పంచాయతీ నుంచి పర్మిషన్ తీసుకుని తన హద్దుల్లో ప్రహరీ, షెడ్డును నిర్మించుకున్నాడు. అరుణాదేవి తన భూమిని 26 ఎ÷-లాట్లుగా చేసి ఇతరులకు అమ్మేసింది. ఈ ఎ÷-లాట్లు కొనుగోలు చేసిన వారంతా ఇతర జిల్లావాసులని గ్రహించిన రెండో డివిజన్ కార్పొరేటర్ భర్త కాశెట్టి శ్రీనివాస్.. ఎలాగైనా భూ వివాదం సృష్టించి, యజమానులను బెదిరించి వసూళ్లకు పాల్పడాలని భావించాడు. బాలయ్య, అశోక్ తో కలిసి రవీందర్ రెడ్డిని బెదిరించారు. ఒక్కో ఎ÷-లాటుకు రూ.3 లక్షల చొప్పున ఇవ్వాలని, లేదంటే సదరు భూమిని శ్మశాన వాటికగా మారుస్తామని చెప్పారు. డబ్బు ఇవ్వకపోవడంతో ఆ భూమికి వెళ్లే 40 ఫీట్ల రోడ్డులోని హనుమాన్ నగర్, కిసాన్ నగర్, చంద్రపురి కాలనీ వాసులను పురిగొల్పారు. భూమిని స్మశాన వాటికగా ఉపయోగించేలా ప్రోత్సహించారు. 2019 జనవరిలో ఎడ్ల అశోక్, మాజీ వార్డ్ మెంబర్ అల్లిబిల్లి నగేశ్ కలిసి రవీందర్ రెడ్డి నిర్మించిన గోడ, షెడ్ ను జేసీబీ ద్వారా కూల్చివేశారు. అంతేగాక ఇది ప్రభుత్వ భూమి అని బెదిరింపులకు పాల్పడ్డారు. విధిలేని పరిస్థితుల్లో మామిడి రవీందర్ రెడ్డి, గాలిపల్లి రాజమౌళి, ఏలేటి రఘుపతి రెడ్డి అనే ముగ్గురు బాధితులు తలా రూ.లక్ష చొప్పున ఎడ్ల అశోక్ కు ముట్ట చెప్పారు. మిగతావారు డబ్బు ఇవ్వకపోవడంతో 2020 నవంబర్, డిసెంబర్ లో ఖాళీ ఎ÷-లాట్లలో శవాల దహన సంస్కారాలు నిర్వహించారు. శివరాత్రి సమ్మయ్య జేసీబీతో వారి భూమికి వెళ్లేదారిలో అక్రమంగా గుంతలు తీయించారు. అది ప్రభుత్వభూమి అని బెదిరింపులకు దిగారు. బాధితులు ప్రభుత్వ సర్వేయర్‌తో సర్వే నిర్వహించగా, అది ప్రభుత్వ భూమి కాదని ప్రైవేటు భూమిని తేలింది. ఈ క్రమంలో మామిడి రవీందర్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బుధవారం కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి కార్పొరేటర్ల భర్తలు ఎడ్ల అశోక్, కాశెట్టి శ్రీనివాస్, తుల బాలయ్యను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. శివరాత్రి సమ్మయ్య, అల్లిబిల్లి నగేశ్ పరారీలో ఉన్నారు.

## పవన్ వామనుడు కాదు...శల్యుడు

క్షేమం, రాష్ట్ర క్షేమం చంద్రబాబు, పవన్‌కు పట్టదు. కాపుల ఆత్మగౌరవాన్ని పెంచే ఒక్క మాట కూడా చెప్పలేరు. పవన్ సినిమా డైలాగ్‌లు బట్టీ కొట్టారు. సినిమా వాళ్లు రాసిచ్చిన స్క్రిప్ట్‌ను పవన్ చదివారు. నాడు అమరావతి.. ఒక కులానికే రాజధాని అని పవన్ అన్నారు. అమరావతి అందరికీ రాజధాని కాదు.. అది కొందరి రాజధానే అని పవన్ గతంలో ఎందుకన్నారు. ఆరోజుకు.. ఈరోజుకు.. అమరావతి విషయంలో ఏం మార్పు జరిగిందో పవన్ చెప్పాలి. ముఖ్యమంత్రి జగన్ దగ్గర బేరాలు ఉండవమ్మా.. పవన్‌కు చేతనైంది చేసుకోవచ్చు. నువ్వు 24 కాకపోతే.. నాలుగో, రెండో.. ఎన్ని సీట్లు తీసుకుంటే మాకెందుకు బాధ. వైఎస్సార్‌సీపీకి ఎలాంటి ఇబ్బంది లేదు. 2014, 2019 ఎన్నికల్లో కూడా పవన్.. జగన్‌కు వ్యతిరేకంగా పనిచేశారు. ఇప్పుడు మూడో జెండా కోసం ఎదురుచూస్తున్నారు. నీ చేష్టల వల్ల పవన్‌కు ఓటేద్దామనుకున్న కాపులు బాధపడతారు. పవన్‌కు చేతనైతే సీఎం జగన్‌పై చేసిన ఆరోపణలు నిరూపించుకోవాలి. సీఎం జగన్ గురించి టన్నుల టన్నుల సమాచారం ఉందంటున్న పవన్ ఎందుకు బయటపెట్టలేకపోతున్నారు. పవన్ ఆయన గురించి ఆయనే చెప్పుకునే దౌర్భాగ్య పరిస్థితి. పురాణాల్లో పవన్‌ను పోల్చాలంటే శల్యుడి పాత్ర ఒక్కటే ఉంది. పవన్ వామనుడు కాదు శల్యుడు, శిఖండిలాంటివాడు. పార్టీని, పార్టీ నేతల్ని అందరినీ శల్యుడిలా పవన్ మొత్తం నిర్వీర్యం చేస్తున్నారు. చంద్రబాబు.. పవన్‌ను ఒక్కమాట కూడా అనలేదు. నన్ను జైలులో పెడితే.. పవన్ వచ్చి మా పార్టీని బతికించారని చంద్రబాబు అన్నారా?. పవన్ సభలో అన్నీ సొల్లు కబుర్లే. పవన్ తనను నమ్ముకున్న వాళ్లను నట్టేట ముంచుతున్నారు. ప్రజా జీవితంలో ఇచ్చిన మాట తప్పితే ప్రజలు ప్రశ్నిస్తారు. 2024లో చంద్రబాబు, పవన్ జెండాలను ప్రజలు మడతేస్తారు. చంద్రబాబు కోసం నాలుక మడతేసిన వ్యక్తి పవన్ కల్యాణ్. వివేకాను హత్య చేసిన ముద్దాయి టీడీపీ జెండా మోస్తున్నాడు. హు కిల్డ్ ఎన్టీఆర్.. దీనికి చంద్రబాబు సమాధానం చెప్పాలి. చంద్రబాబు పల్లకీ మోయడమే పవన్ పని. కుక్క తోక పట్టుకుని గోదావరి ఈదడం ఎంత కష్టమో.. పవన్‌ను నమ్ముకుని రాజకీయం చేయడం కూడా అంతే. ప్రశ్నిస్తానన్న పవన్.. చంద్రబాబును ఎప్పుడు ప్రశ్నించారు. నువ్వు ఎన్ని సీట్లు అయినా తీసుకో.. కానీ, దానిపై సమాధానం చెప్పుకోవాల్సింది నీ అభిమానులకు, కార్యకర్తలకు మాకు, వైఎస్సార్‌సీపీకి కాదు' అని కామెంట్స్ చేశారు.

# తెలంగాణలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్

సెప్టెంబరు 6న 5,089 పోస్టులతో జారీ చేసిన డీఎస్సీ ప్రకటన రద్దుకు ప్రభుత్వం ఫిబ్రవరి 28న రాత్రి ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. పాతపోస్టులకు కొత్తగా ఖాళీలను జతచేస్తూ తాజాగా కొత్త నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. అయితే పాత దరఖాస్తులు చెల్లుబాటులో ఉంటాయని.. కొత్త డీఎస్సీకి వాటిని పరిగణనలోనికి తీసుకుంటామని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఇప్పటిచే ప్రకటించారు. అంటే పాత అభ్యర్థులు మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదు. గతేడాది విడుదల చేసిన డీఎస్సీకి 1.77 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తులు సమర్పించారు. గత దరఖాస్తులను పరిగణనలోకి తీసుకొనేలా సాఫ్ట్‌వేర్‌ను రూపొందించారు. అప్పట్లో దరఖాస్తు చేసుకున్న వారు తాజాగా మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదు. మే నెలలో డీఎస్సీ రాత పరీక్షలను కంప్యూటర్‌బేస్డ్ టెస్ట్ (సీబీటీ) పద్ధతిలో నిర్వహించే అవకాశం ఉన్నది. మొత్తం 10 రోజుల పాటు ఈ పరీక్షలు జరుగుతాయి. ఒకే అభ్యర్థి సెకండరీ గ్రేడ్ టీచర్, స్కూల్ అసిస్టెంట్ పోస్టులతో పాటు స్కూల్ అసిస్టెంట్‌లో గణితం, ఫిజిక్స్ వంటి వివిధ సబ్జెక్టులకు పోటీపడనున్న నేపథ్యంలో పరీక్షలను వేర్వేరు తేదీల్లో నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఽరాష్ట్రంలోని నిరుద్యోగులు డీఎస్సీ నోటిఫికేషన్‌పై భారీగా ఆశలు పెట్టుకున్నారు. దాదాపు 4 లక్షల మంది ఇప్పటికే ఉపాధ్యాయ అర్హత పరీక్ష ఉత్తీర్ణులయ్యారు. వాళ్లంతా డీఎస్సీ కోసం ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎక్కడా ఎలాంటి సమస్య తలెత్తకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ప్రశ్నపత్రాలు మొదలుకొని ఫలితాల వరకూ సాంకేతికతను ఉపయోగిస్తున్నారు. ఇందులో భాగంగా సాఫ్ట్‌వేర్ రూపకల్పనపై మరింతగా దృష్టి పెట్టారు. పాస్‌వర్డ్స్, ఆన్‌లైన్ వ్యవస్థ భద్రతాంశాలను ఉన్నతాధికారులు సమీక్షించారు. సాంకేతిక విభాగంలో ప్రైవేటు సంస్థల పాత్ర ఉండటంతో అప్రమత్తంగా ఉండాలని ఉన్నతాధికారులు విద్యాశాఖ సిబ్బందిని ఆదేశించారు. కీలకపాత్ర పోషించే అధికారులు ప్రతి అంశాన్నీ పరిశీలించాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు అందాయి.

## దమ్మొంటే రాండి... మల్కాజిగిరిలో తేల్చుకుందా

చేయాలి. బ్యాగులు మోయాలి. ఇందుకోసం బిల్డర్లు, వ్యాపారులను బెదిరించాలి. అందుకే భవన నిర్మాణ అనుమతులు ఆపారు. ఇప్పటివరకు ఎన్ని అనుమతులు ఇచ్చారో చెప్పాలి. త్వరలో బిల్డర్లు, వ్యాపారులు రేవంత్ తీరును వ్యతిరేకిస్తూ రోడ్డు ఎక్కుతారు. ఆయనే సీఎం అని ఎన్ని సార్లు చెబుతారు. ఆయనకు తానే సీఎం అన్న నమ్మకం లేదా? మా ప్రభుత్వంలో కొన్ని తప్పులు జరిగి ఉండొచ్చు. పాలనలో అన్నీ సీఎం, మంత్రులకు తెలియాలని లేదు. తప్పులు జరిగాయనుకుంటే విచారించి చర్యలు తీసుకోండి' అని చెప్పారు. రాష్ట్రంలో ప్రాజెక్టులపై కాంగ్రెస్ ప్రభుత్వం సిల్లీ రాజకీయాలు చేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. గురువారం మీడియాతో చిట్ చాట్ నిర్వహించిన కేటీఆర్.. మాకుకు సెన్స్ లేదని కాంగ్రెస్ వాళ్లు అంటున్నారని.. మరి సెన్స్ ఉండి నీళ్లు వృధా పోతుంటే కాంగ్రెస్ వాళ్లు ఏం చేస్తున్నారంటూ ప్రశ్నించారు. రేపు మేడిగడ్డ,అన్నారం పర్యటనకు వెళ్తున్నాం. మేడిగడ్డ దగ్గర కుంగిన పిల్లర్లు, అన్నారం బ్యారేజ్ లను పరిశీలిస్తాం. అన్నారం బ్యారేజ్ దగ్గర మీడియా సమావేశం నిర్వహిస్తాం. కడియం శ్రీహరి, హరీష్ రావు ఇద్దరు రెండు బ్యారేజ్ లపై మాట్లాడుతారు. ప్రాజెక్టు కుంగడం.. ఇదేం కొత్తది కాదు. ఈ విషయంలో రాజకీయాలు చేయడం తగదు అంటూ ఉత్తమ్ కుమార్ రెడ్డి కేటీఆర్ హితవు పలికారు. డ్యాం సేఫ్టీ అధికారులు ప్రాజెక్టు కుంగిన దగ్గర సాయిల్ టెస్ట్ చేశారా?. కనీసం కింద దిగకుండా పై పైన చూసి పోవటం కాదు. దీన్ని ప్రామాణికంగా చేసుకొని మాట్లాడటం సరికాదు. మార్చి 1 తర్వాత నీళ్ళు ఇచ్చే పరిస్తితి లేదు. సెన్స్ మాకు లేదు అంటున్నారు.. ఉండి మీరు నీళ్లు వృధాగా పోతుంటే మీరేం చేస్తున్నారు?. అందర్నీ తికమక పెడుతున్నారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్ స్థానంలో పోటీ చేద్దాం. నేను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి పోటీ చేస్తా. సీఎం పదవికి రాజీనామా చేసి రేవంత్ పోటీ చేయాలి. మల్కాజ్‌గిరిలో తేల్చుకుందాం.. ఇద్దరిలో ఎవరు గెలుస్తారో చూద్దాం' అని సీఎం రేవంత్‌రెడ్డికి కేటీఆర్ సవాల్ విసిరారు.

### నేడు బిఆర్ఎస్ కాళేశ్వరం టూరు

కాళేశ్వరంపై వచ్చిన విమర్శలకు సమాధానంగా బీఆర్ఎస్ చేపట్టిన మేడిగడ్డ పర్యటనకు కౌంటర్‌గా కాంగ్రెస్ మరో పర్యటనకు సిద్ధమైంది. పాలమూరు – రంగారెడ్డి పర్యటనకు కాంగ్రెస్ పిలుపునిచ్చింది. శుక్రవారం పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పర్యటనకు ఉమ్మడి రంగారెడ్డి, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ నేతలు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో పాలమూరు రంగారెడ్డిని విస్మరించారని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలో ఛలో పాలమూరు రంగారెడ్డి పర్యటనకు హస్తం నేతలు పిలుపునిచ్చారు. మరోవైపు రేపు ఛలో మేడిగడ్డకు బీఆర్ఎస్ పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. శుక్రవారం ఉదయం 8 గంటలకు తెలంగాణ భవన్ నుంచి బీఆర్ఎస్ నేతలు బయలు దేరనున్నారు. మేడిగడ్డ విజిట్ చేసే బృందంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు, ముఖ్య నాయకులు ఉన్నారు. ఏడు బస్సుల్లో 150 మంది నేతలు మేడిగడ్డకు పయనంకానున్నారు. మధ్యాహ్నం భూపాల పల్లిలో లంచ్ చేయనున్నారు. సాయంత్రం మేడిగడ్డ వద్ద కాళేశ్వరంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. రిటైర్డ్ ఇంజినీర్ శ్యామ్ ప్రసాద్ రెడ్డి నేతృత్వంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. కాళేశ్వరంను ప్రభుత్వం విఫల ప్రాజెక్ట్‌గా చూపే కుట్రలు చేస్తోందని బీఆర్ఎస్ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. కాళేశ్వరం అంటే ఒక్క బ్యారేజ్ మాత్రమే కాదని గులాబీ పార్టీ చెబుతోంది. కాళేశ్వరంపై ప్రజలకు వాస్తవాలు చెప్పడానికే చలో మేడిగడ్డ అని నేతలు అంటున్నారు. కుంగిన బ్యారేజ్‌కు మరమత్తులు చేసి నీటిని ఎత్తిపోయాలని డిమాండ్ చేస్తున్నారు. చలో మేడిగడ్డకు ఆటంకాలు లేకుండా బీఆర్ఎస్ జాగ్రత్త చర్యలు చేపట్టింది. ముందే మేడిగడ్డ టూర్ షెడ్యూల్, రూట్ మ్యాప్‌న డీజీపీకి నేతలు అందజేశారు.

### ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లు విడుదల చేయండి

అంబేదర్కర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లకు నిధులను విడుదల చేయాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టివిక్రమార్కకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. ఉపకారవేతనం తదుపరి విడుత నిధులను వెంటనే విడుదల చేయాలన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం విదేశాల్లో చదువుకుంటున్న 7 వేల మందికిపైగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ వర్గాలకు చెందిన తెలంగాణ విద్యార్థులకు ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లు అందించామని సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా తెలిపారు. అమెరికాలో మాస్టర్స్ డిగ్రీ చదువుతున్న రవి పెరుపంగ అనే విద్యార్థి.. తాను కాలేజీ ఫీజు చెల్లించేందుకు రెండో విడుత స్కాలర్‌షిప్ ఇంకా విడుదల కాలేదని ట్విట్టర్ వేదికగా కేటీఆర్ దృష్టికి తీసుకొచ్చారు. ఎస్సీ కమ్యూనిటీకి చెందిన తనకు ఇప్పటికే అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ మంజూరయిందని వెల్లడించారు. అయితే ఇప్పటివరకు సెకండ్ ఇన్‌స్టాలమెంట్ రాలేదని చెప్పారు. ఈ నేపథ్యంలో ఉపకారవేతనాలను వెంటనే విడుదల చేయాలని ఉపముఖ్యమంత్రికి కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.

## పోలీసు పాత్రలపై వివాదాస్పద వ్యాఖ్యలు

కల్యాణ్ పెట్టిన పార్టీ జనసేనలో చేరిన తర్వాత నాగబాబు రాజకీయ విమర్శలు ఘాటుగా చేస్తున్నారు. వైసీపీపై విమర్శానాస్త్రాలు సంధిస్తుంటారు. ఇప్పుడు తన కొడుకు సినిమా ఈవెంట్ లో నాగబాబు చేసిన కామెంట్ కాంట్రవర్సీని సృష్టించాయి. ఈ నేపథ్యంలో తన తప్పును గ్రహించిన నాగబాబు వెంటనే క్షమాణలు కూడా చెప్పేశారు. అసలేం జరిగిందంటే.. ఇటీవల ఆపరేషన్ వాలెంటైన్ మూవీ ప్రీరిలీజ్ కార్యక్రమం జరిగింది. ఆ కార్యక్రమంలో నాగబాబు వివాదాస్పద కామెంట్స్ చేశారు. పోలీసు పాత్రలు ఎవరూ చేస్తే బాగుంటుందనే విషయంపై తన అభిప్రాయాన్ని చెప్పారు. ఖాకీ పాత్రలకు 6 అడుగుల 3 అంగుళాలు ఉన్న నటులు చేస్తే సూటవుతుందని స్పష్టంచేశారు. అంతవరకు బాగానే ఉంది. ఆ మాటతో నాగబాబు ఆపేస్తే వివాదం రేగిది కాదు. ఆయన అలా చేయలేదు. మరో అడుగు ముందుకేశారు. తక్కువ ఎత్తు ఉండే హీరోలను ఉద్దేశించి మాట్లాడారు. 5 అడుగుల 3 అంగుళాలు ఉండే నటులు పోలీసు పాత్రలు చేస్తే బాగుండదంటూ కాంట్రవర్సీ కామెంట్స్ చేశారు. నాగబాబు వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. చాలామంది దీనిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తంచేశారు. కొందరైతే నాగబాబు తీరును తప్పుబట్టారు. మెగా ఫ్యామిలీలోని చిరంజీవి, పవన్ కల్యాణ్, రాంచరణ్ కూడా పోలీసు పాత్రలు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. వారంతా 6 అడుగుల 3 అంగుళాలు లేరు కదా అని ప్రశ్నించారు. తన కొడుకు వరుణ్ తేజ్ హైట్ ఎక్కువ ఉన్నంత మాత్రమా మిగతావారిని తక్కువ చేయలా అంటూ నాగబాబును నెటిజన్లు ప్రశ్నించారు. ఇలా అన్ని వైపులా నుంచి విమర్శలు రావడంతో నాగబాబు తన తప్పు తెలుసుకున్నారు. సోషల్ మీడియాలోనే క్షమాపణలు చెప్పారు. ఈ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నానని ఓ నోట్ రిలీజ్ చేశారు. నాగబాబు క్షమాపణలు చెప్పారు. ఈ మేరకు ఓ నోట్‌ను విడుదల చేశారు. ఈ నోట్ ను ఎక్స్ లో పోస్ట్ చేశారు. తన మాటల వల్ల ఎవరైనా నొచ్చుకుంటే క్షమించాలని నాగబాబు కోరారు. ఆపరేషన్ వాలంటైన్ ప్రీరిలీజ్ వేడుకలో యాదృచ్ఛికంగా మాట్లాడానని వివరణ ఇచ్చుకున్నారు. కావాలని ఎవరినీ ఉద్దేశించి ఈ కామెంట్స్ చేయలేదని స్పష్టం చేశారు. తనను అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నాంటూ నోట్ లో పేర్కొన్నారు. ఆపరేషన్ వాలంటైన్ హీరో వరుణ్ తేజ్ కూడా నాగబాబు వ్యాఖ్యలకు వివరణ ఇచ్చుకున్నారు. హైట్ గురించి తన తండ్రి నాగబాబు ఎవరినీ ఉద్దేశించి మాట్లాడలేదని క్లారిటీ ఇచ్చారు. తన ఎత్తును దృష్టిలో పెట్టుకొని చిన్న పోలిక చేశారని తెలిపారు.

### నిరుద్యోగులను నిరాశపర్చిన మెగా డీఎస్సీ

చేశారు. 11,062 పోస్టుల నియామకానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. అయితే దాదాపు 4 లక్షల మంది బీఎడ్ అభ్యర్థులకు కేవలం 2692 స్కూల్ అసిస్టెంట్ పోస్టులే ప్రకటించడం అన్యాయమన్నారు. ఈ పోస్టుల సంఖ్యను పెంచాలని కోరారు. గత ప్రభుత్వం కేవలం మూడు సార్లే టెట్ నిర్వహించిందని, మీరు ఏటా రెండు సార్లు చేపట్టాలని ప్రవీణ్ కుమార్ కోరారు. నిరుద్యోగులు తన దృష్టికి తీసుకొచ్చిన కొన్ని అంశాలను సీఎం రేవంత్ ముందు ఉంచి, వాటిని పరిశీలించాలని కోరారు. బీఎడ్ చేసిన వారు పాఠశాల విద్యా శాఖలో కేవలం స్కూల్ అసిస్టెంటుకు మాత్రమే అర్హులు. వాళ్ల సంఖ్య దాదాపుగా నాలుగు లక్షలు ఉన్నది. కాని కేవలం 2629 పోస్టులే ప్రకటిస్తున్నట్లుగా వార్తలొస్తున్నయి. ఈ పోస్టులు ఎలాగైనా పెంచే విధంగా చూడగలరని అన్నారు. గత ప్రభుత్వం కేవలం మూడు సార్లే టెట్ నిర్వహించింది. నిజానికి టెట్ సంవత్సరానికి రెండు పర్యాయాలు నిర్వహించాలి. ఈ సారి కూడా టెట్ నిర్వహించి నోటిఫికేషన్ వేయడం చేస్తే బాగుంటుంది. లేదా టెట్, డీఎస్సీ రెండూ ఒకే సారి కూడా చేస్తే చాలా మందికి అర్హత వచ్చే అవకాశం ఉంది. ఆన్‌లైన్ కాబట్టి పెద్దగా సమస్య ఉండక పోవచ్చు.ఎస్జీటీ నుండి స్కూల్ అసిస్టెంటు ప్రమోషన్లలో నిష్పత్తి ప్రస్తుతం 70:30 ఉంది. అంటే 70 శాతం పదోన్నతి, 30 శాతం డైరెక్టు రిక్రూట్‌మెంట్. దీని వల్ల బీఎడ్ అభ్యర్థులకు పోస్టులు తక్కువ కావడమే కాకుండా సంస్థలో లతిబిజ్గీ÷తిబా దెబ్బతినే ప్రమాదం ఉంది. అందుకే కొన్ని గురుకులాల్లో లాగా ఈ నిష్పత్తిని 50:50 లాగా సర్వీసు రూల్స్‌ను మారిస్తే అందరికీ లాభమైతది. . చాలా కాలంగా ఆర్ట్, క్రాఫ్ట్, మ్యూజిక్, లైబ్రేరియన్, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ రిక్రూట్‌మెంట్ ప్రభుత్వ పాఠశాలల్లో ఆగి పోయింది. వీళ్లను ఎంత అర్జంటుగా రిక్రూట్ చేస్తే (ప్రతి స్కూల్‌కు ఒకరు) అంత మంది తెలంగాణ బిడ్డలు సృజనాత్మకంగా,ఆరోగ్యంగా తయారవుతారు. పాఠశాలల్లో మానసిక నిపుణులను ను నియమిస్తే తప్పకుండా విద్యార్థులపై ఒత్తిడి తగ్గి ఆత్మహత్యలు గణనీయంగా తగ్గే అవకాశముంది. డీఎస్సీ 2008 అభ్యర్థులు న్యాయం కోసం తొక్కని గడప లేదు. వారికి పక్క రాష్ట్రంలో న్యాయం జరిగింది. మన దగ్గర కూడా వాళ్ల కన్నీళ్లను తుడిచే ప్రయత్నం చేయగలరు. గురుకులం ఆశావహులు బ్యాక్ లాగ్ ఖాళీలను ఎలాగైనా నివారించేందుకు 'అవరోహణ క్రమంలో' రిక్రూట్‌మెంట్‌కు సంబంధించి ప్రభుత్వం నుండి శుభవార్త కోసం ఎదురు చూస్తున్నారని ప్రవీణ్ వివరించారు.

## భద్రాద్రి రామాలయంలో భారీ మోసం

రూ.18 లక్షలు విరాళంగా అందజేశారు. రూ.18 లక్షలకు సంబంధించిన రసీదులు ఇవ్వాలని పలుమార్లు వారు అడిగినా ఆ కీలక అధికారి నుంచి సరైన సమాధానం రాలేదు. భయపడిన అధికారి వెంటనే నగదును తీసుకువచ్చి దాతలకు ఇచ్చేందుకు ప్రయత్నించారు. ఈ విషయాన్ని భద్రాద్రి ఆలయ ఈవో రమాదేవికి దాతలు ఫిర్యాదు చేయడంతో అసలు విషయం బయటపడింది. దాంతో ఆ కీలక అధికారిపై ఈవో చర్యలు చేపట్టారని సమాచారం. ఈ విషయంపై ఈవో రమాదేవి మీడియాకు వివరాలు వెల్లడించారు. దాతలు విరాళం విషయంపై తనకు ఫిర్యాదు చేశారని.. అయితే డబ్బులను ఎవరికి అందజేశారో చెప్పలేదని ఆలయ ఈవో రమాదేవి అన్నారు. విరాళం పక్కదారి పట్టిన విషయం తన దృష్టికి రావడంతో సదరు అధికారి పైసలను డోనర్స్‌కు తిరిగి చెల్లించారు. రామాలయం ప్రతిష్ఠ దెబ్బతీసే ఉద్యోగులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ విషయంపై దేవాదాయ శాఖ కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తానని ఆలయ ఈవో రమాదేవి తెలిపారు.

## శభాష్ పోలీస్ వీరులారా ?

వద్దకు వెళ్లి పురుగుల మందు తాగాడు. చుట్టుపక్కల వారు గమనించి 100 కు సమాచారం ఇవ్వడంతో బ్లూ కోట్స్ కానిస్టేబుల్ జైపాల్, హోమ్ గార్డ్ కిన్నెర సంపత్ సంఘటన స్థలానికి పది నిమిషాల్లో చేరుకున్నారు. అపస్మారక స్థితిలో పడి ఉన్న వ్యక్తి ప్రాణాలను కాపాడాలనే తపనతో ఏమాత్రం ఆలోచించకుండా సురేష్?ని కానిస్టేబుల్ జైపాల్ భుజాన ఎత్తుకొని పొలం గట్ల మధ్యనుండి సుమారు రెండు కిలోమీటర్ల మేర పరిగెత్తి గ్రామంలోకి తీసుకొచ్చాడు. వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం అందించి ఆటోలో జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సురేష్?ను పరీక్షించిన వైద్యులు పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎంకు తరలించారు. ఎంతో శ్రమపడి అపస్మారక స్థితికి వెళ్లిన సురేష్ ప్రాణాలను కాపాడిన కానిస్టేబుల్ జైపాల్‌ను, హోమ్ గార్డ్ సంపత్‌ను వీణవంక ఎస్ఐ వంశీకృష్ణతో పాటు గ్రామస్తులు అభినందించారు. సురేష్ ఇంట్లో గొడవ పడి పొలం వద్ద బుధవారం పురుగుల మందు తాగాడు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా.. బ్లూకోల్ట్స్ కానిస్టేబుల్ జయపాల్, హోంగార్డు కిన్నెర సంపత్ లు అక్కడికి చేరుకున్నారు. అపస్మారక స్థితిలో పడి ఉన్న సురేష్ ను జయపాల్ భుజాన వేసుకుని సుమారు 2 కిలో మీటర్ల వరకూ పొలాల గట్ల మీద మోసుకుంటూ వచ్చారు. అనంతరం కుటుంబ సభ్యుల సాయంతో జమ్మికుంట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం అతని పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. శ్రమించి రైతు ప్రాణాలు కాపాడిన బ్లూకోల్ట్స్ కానిస్టేబుల్, ఇతర సిబ్బందిని ఎస్ఐ వంశీకృష్ణ, స్థానిక నేతలు అభినందించారు.

## రానున్నది కురుక్షేత్ర యుద్ధమే

అనకాపల్లి,ఫిబ్రవరి29 :మరికొద్దిరోజుల్లో కురుక్షేత్ర యుద్ధం రాబోతుందని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి అన్నారు. గురువారం జిల్లాలోని రావికమతం మండలం, గంపవాని పాలెం గ్రామంలో 'నిజం గెలవాలి' కార్యక్రమంలో భువనేశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక గుండెపోటుతో చనిపోయిన కార్యకర్తలను ఓదార్చారు. అనంతరం భువనమ్మ మాట్లాడుతూ.. రాష్ట్రంలో అరాచకాలు పెరిగిపోతున్నాయని... టీడీపీ కార్యకర్తలను వేధిస్తున్నారని మండిపడ్డారు. ఇంతకు ముందు ఆంధ్రప్రదేశ్‌కు మంచిపేరు ఉండేదన్నారు. కానీ ఆంధ్ర పేరు చెబితే గంజాయి, కల్తీ మద్యం, ఇసుక మాఫియా గుర్తుకొస్తున్నాయన్నారు. మన దగ్గర ఉన్న ఓటు అనే ఆయుధంతో వైసీపీకి బుద్ధి చెప్పాలని భువనేశ్వరి కోరారు. కాగా... చంద్రబాబు అక్రమ అరెస్ట్‌తో మనస్థాపం చెంది మృతిచెందిన కుటుంబాలను భువనేశ్వరి పరామర్శిస్తున్నారు. 'నిజం గెలావాలి' పేరుతో ఆయా నియోజకవర్గాల్లో పర్యటిస్తూ చనిపోయిన కార్యకర్తల కుటుంబాలను ఓదారుస్తున్నారు. వారికి ఆర్థిక సాయం అందిస్తున్నారు. టీడీపీ అండగా ఉంటుందని భువనేశ్వరి భరోసా ఇస్తున్నారు.

## నేటినుంచి ఎపిలో ఇంటర్ పరీక్షలు

కాపీచేస్తూ దొరికితే పూర్తిగా డిబార్ చేస్తామని అధికారులు హెచ్చరించారు. మార్చి 1 నుంచి ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు ప్రారంభం కానుండగా.. మార్చి 2న ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రారంభంకానున్నాయి. మార్చి 1 నుంచి 19 వరకు ఇంటర్ ఫస్టియర్ పరీక్షలు, మార్చి 2 నుంచి 20 వరకు సెకండియర్ పరీక్షలు నిర్వహించనున్నారు. పరీక్షల నిర్వహణ కోసం రాష్ట్రవ్యాప్తంగా 1,559 కేంద్రాలను (ఎనిబిఃస ఇలీజీప అఃనిబిసబ) ఏర్పాటుచేశారు. ఈ ఏడాది ఇంటర్ పరీక్షలకు 10 లక్షలకుపైగా అభ్యర్థులు హాజరుకానున్నారు. ఇందులో ఇంటర్ మొదటి సంవత్సరం 4.73 లక్షల మంది, ఇంటర్ రెండో సంవత్సరం 5.29 లక్షల మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఇప్పటికే ఇంటర్ పరీక్షల హాల్‌టికెట్లను బోర్డు విడుదల చేసిన సంగతి తెలిసిందే. విద్యార్థులు సంబంధిత కాలేజీ యాజమాన్యాల ద్వారా పొందవచ్చు. వెబ్‌సైట్ నుంచి కూడా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కోసం ఇంటర్ బోర్డు పలు సూచనలు చేసింది. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు వీటిని తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుంది. ఇంటర్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. ఇప్పటికే ఆయా పరీక్ష కేంద్రాల్లో అన్ని గదుల్లో అధికారులు సీసీ కెమెరాలు అమర్చారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థుల హాజరును ఆన్‌లైన్ ద్వారా తీసుకోనున్నారు. అలాగే పరీక్ష పేపర్లకు క్యూఆర్ కోడ్ కూడా ఏర్పాటు చేస్తున్నారు. పేపర్‌ను ఎక్కడ ఫొటో తీసినా, స్కాన్ చేసినా వెంటనే వివరాలు తెలిసిపోయేలా చర్యలు తీసుకున్నారు. ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు పరీక్ష హాల్‌టికెట్లను తప్పనిసరిగా వెంట తీసుకెళ్లాల్సి ఉంటుంది. హాల్‌టికెట్‌తో పాటు తమ కాలేజీ ఐడీ కార్డును కూడా పరీక్షలకు తీసుకుని వెళ్లాలి. పరీక్షలకు నిమిషం ఆలస్యమైనా అనుమతించరు. కాబట్టి విద్యార్థులు పరీక్ష సమయానికి అరగంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి. అలాగే విద్యార్థులు పరీక్షల్లో సమాధానాలు రాసేందుకు బ్లూ లేదా బ్లాక్ ఇంక్ పెన్నులు మాత్రమే వాడాలి. విద్యార్థులు క్యాలిక్యులేటర్లు, సెల్‌ఫోన్లు, స్మార్ట్‌వాచ్‌లు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకుని వెళ్లకూడదు. పరీక్షా కేంద్రాల్లో నిర్దేశిరచిన సీట్లలో మాత్రమే విద్యార్థులు కూర్చుని పరీక్షలు రాయాలి. మాల్ ప్రాక్టీస్, కాపీయింగ్‌ను ప్రోత్సహించిన యాజమాన్యాలపై సెక్షన్ –25 ప్రకారం కఠిన చర్యలు తీసుకొంటారు. ప్రతీ పరీక్ష కేంద్రాల వద్ద 144వ సెక్షన్ అమల్లో ఉంటుంది.

## ధరణి సమస్యల పరిష్కారానికి మార్గదర్శకాలు

మార్గదర్శకాలు సూచించింది. మార్చి ఒకటి నుంచి మార్చి 9 వరకు ధరణి సమస్యలను పరిష్కారించేందుకు రాష్ట్రవ్యాప్తంగా సదస్సులు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో 24వ తారీఖున ధరణిపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన రివ్యూలో ధరణి అప్లికేషన్లను వెంటనే క్లియర్ చేయాలని ఆదేశించింది. అందుకు అనుగుణంగా ధరణి కమిటీ కొన్ని సూచనలు చేసింది. తహశీల్దార్, ఆర్డీవో, అడిషనల్ కలెక్టర్లు, కలెక్టర్ల సమక్షంలో కమిటీలు పని చేస్తాయి. టైం లైన్ విధించి ఆ లోపు పెండింగ్ అప్లికేషన్లను క్లియర్ చేయాలని ఆదేశించింది. కరెక్షన్ చేసిన అప్లికేషన్ల వివరాలను ఎలక్ట్రానిక్స్ రికార్డ్స్ లో భద్రపరచాలని సూచించింది. ధరణి అడ్డం పెట్టుకొని ఆక్రమించిన ప్రభుత్వ భూముల విషయంలో కఠినంగా వ్యవహరించాలి. ఆధార్ నెంబర్ మిస్ మ్యాచ్, రైతుల పేర్లు తప్పుగా ఉండి ఆగిపోయిన అప్లికేషన్లు, ఫోటో మిస్ మ్యాచ్ వంటి పెండింగ్ అప్లికేషన్లను సత్వరమే పరిష్కరించాలి. అసైన్డ్ ల్యాండ్ ల సమస్యలు పరిష్కరించాలి. పాస్ బుక్ కరెక్షన్స్, పాస్ బుక్ లో మిస్ అయిన పేర్లు సర్వే నెంబర్లు, కాటా మర్జింగ్, ఒక మండల ఆఫీసులో తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లతో కలిపి టీంలు ఏర్పాటు చేయాలి.

# అభయహస్తం లో మరో రెండు గ్యారంటీలు అమలు

**-కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంది**

**-జిన్నారం మండల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కలాల్ రాజు గౌడ్**



జిన్నారం/ఫిబ్రవరి 29 (విజన్ ఆంధ్ర న్యూస్ ): జిన్నారం మండలం మాదారం గ్రామపంచాయతీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో భాగంగా ప్రజలకు ఇచ్చిన వంటి మరో రెండు హామీలను అమలు చేసింది. మహాలక్ష్మి పథకంలో భాగంగా ప్రతి ఇంటికి 500 రూపాయలకే ఎస్ సిలిండర్ మరియు గృహజ్యోతి పథకంలో భాగంగా ప్రతి ఇంటికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్ ఇస్తానని చెప్పడం జరిగింది. ఇచ్చిన మాట ప్రకారం ఈ రెండు గ్యారెంటీలను అమలు చేసిన సందర్భంగా జిన్నారం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కలాల్ రాజు గౌడ్ మాదారం గ్రామ ప్రజలతో కలిసి మహాలక్ష్మి గృహ జ్యోతి గ్యారంటీలను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే గ్రామపంచాయతీ కార్యాలయం దగ్గర సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గృహ జ్యోతి మహాలక్ష్మి పథకాలు పేద మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో సహాయపడుతుయి అన్నారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిమితిని పెంచుతుందన్నారు. నిజమైన లబ్ధిదారులకు, అర్హులకు పథకాలను అందించడం ప్రభుత్వ ఉద్దేశంన్నారు. మహిళల కళ్ళల్లో ఆనందం చూడాలనే 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రారంభించిందిన్నారు. పేదల ఇంట్లో వెలుగులు నింపేందుకే సోనియాగాంధీ ఆరు గ్యారంటీలను ప్రజలకు అందజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాదారం వార్డు సభ్యులు ఠాగూర్ రాజేందర్ సింగ్, కుమ్మరి కుమార్, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ రమణ సింగ్, వెంకటేశం, లింగం, దుర్గా సింగ్,నరసింహ, రామకృష్ణ, మంత్రి అశోక్, తోట్ల గోవింద్, వెంకటేష్ గౌడ్, సత్యం, రాజు తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న ఫోన్ అప్పగింత:ఎస్సై చంద్రకాంత్



అలంపూర్ ఫిబ్రవరి 29(విజన్ ఆంధ్ర) : మానవపాడు: పోలీస్‌స్టేషన్ పరిధిలో ఫోన్లను పోగొట్టుకున్న వ్యక్తులు ఫోన్ ఎక్కడో పడిపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు సీఈఐఆర్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేసి ఫోన్‌లను గుర్తించి గురువారం బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై చంద్రకాంత్ మాట్లాడుతూ... ఎవరైనా వారి ఫోన్ పోగొట్టుకున్నా, దొంగతనానికి గురైనా అట్టి ఫోన్ వివరాలను సీఈఐఆర్‌లో నమోదు చేయాలన్నారు.దీని ద్వారా ఫోన్‌ను పొందే అవకాశం ఉంటుందని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క రు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎవరికైనా మొబైల్ ఫోన్‌లు, అనుమానిత వస్తువులు, ఇతర విలువైన వస్తువులు దొరికితే సమీప పోలీష్‌స్టేసన్‌లో అప్పగించాలన్నారు. అంతే కాని అలాంటి వస్తువులను తమ దగ్గర ఉంచడం వల్ల నేరం అని ఎస్సై తెలిపారు.

# శ్రీ శ్రీ తిక్క వీరేశ్వర స్వామి ని దర్శించుకున్నా:ఎస్ ఐ విజయ్ భాస్కర్



అలంపూర్ ఫిబ్రవరి 29(విజన్ ఆంధ్ర) : శ్రీ శ్రీ శ్రీ తిక్క వీరేశ్వర స్వామి జాతర పరివెక్షణలో బాగంగా ఎస్ ఐ విజయ్ భాస్కర్ గురువారం స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఎస్సై విజయ భాస్కర్ ను శాలువ కప్పి సన్మానించారు. అనంతరం తీర్థ ప్రమాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఆలయ కమిటీ సభ్యులు, పట్టణ పెద్దలు, భక్తులు పాల్గొన్నారని ఆలయ వ్యవస్థాపకు వంశీయుడు పాగుంట లక్ష్మిరెడ్డి తెలియజేశారు.

# పాతూరులో కాలుల మళ్ళింపు ఉపాధిహామీ పనులు

**పాతూరు పంచాయతీ కార్యదర్శి హన్మన్నోల్ల సుప్రియ**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 29 ( విజన్ ఆంధ్ర ) : వేసవికాలంలో వ్యవసాయ పనులు లేకపోవడంతో గ్రామీణ ప్రజలకు ఆర్థిక ఆదాయం కొరబడుతుంది. ఎండలు కూడా తీవ్రంగా ఉండడంతో బయటకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడుతుంది. గ్రామీణ ప్రజల కుటుంబాలకు ఆసరా కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎంజీఎన్ఆర్ఇజిఎస్ 100 రోజుల పని కల్పించి గ్రామీణ ప్రజల పాలిట కల్పతరువుగా మారిందని ఉపాధి హామీ కూలీలు హర్షం వ్యక్తం చేశారు. ప్రతిరోజు ఉదయం 11 గంటల లోపు అప్పగించిన పనులను పూర్తి చేసి ఇళ్లకు తిరిగి వస్తారు. ఉపాధి హామీ పనులను పంచాయతీ కార్యదర్శి హన్మన్నోల్ల సుప్రియ, క్షేత్రపాలకుడు గోవింద్, టెక్నికల్ అసిస్టెంట్ రాజులతో కలిసి క్షేత్ర స్థాయిలో పర్యవేక్షిస్తుంటారు.లి 10 లక్షల ఎన్ఆర్ఈజిఎస్ నిధులతో సిసి రోడ్లు నిర్మాణం : చింతకింది రామచంద్రారెడ్డి ఇంటి నుండి పనాల భారతమ్మ ఇంటి వరకు, కొత్త కాపు ప్రభాకర్ రెడ్డి ఇంటి నుండి చాకలి నాగయ్య ఇంటి వరకు, కొత్త కాపు మహేందర్ రెడ్డి ఇంటి నుండి కొత్త కాపు రాజిరెడ్డి ఇంటి వరకు సిసి రోడ్ల నిర్మాణాలు పూర్తయ్యాయి.



# పదో తరగతి వార్షిక పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**



వనపర్తి జిల్లా ఫిబ్రవరి 29 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) : పదో తరగతి వార్షిక పరీక్షలు పకడ్బందీగా నిర్వహించడంలో చీఫ్ సుపరిండెంట్ లు ప్రధాన బాధ్యత వహించాలని, ఉదాసీనతకు వీల్లేదని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. పరీక్షల నిర్వహణలో ఏ మాత్రం నిర్లక్ష్యం వహించినా సంబంధిత అధికారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. గురువారం కలెక్టరేట్ ప్రజావాణి హాల్లో జిల్లా విద్యా శాఖ ద్వారా చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంట్ అధికారులు, ఎం.ఈ.ఒ లతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మార్చి 18వ తేదీ నుంచి ప్రారంభం కానున్న పదవ తరగతి వార్షిక పరీక్షల ఏర్పాట్లు, అధికారుల బాధ్యతలపై కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణలో చీఫ్ సుపరిండేంట్ లు ఎలాంటి అలసత్వం కానీ ఉదాసీనతకు తావు లేకుండా పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. జిల్లావ్యాప్తంగా మొత్తం 35 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. వాటిల్లో మొత్తం 6906 మంది విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నారు. స్ట్రాంగ్ రూమ్ నుంచి పరీక్షకేంద్రాలకు ప్రశ్నా పత్రాలు తరలించడం, వాటిని పరీక్షా కేంద్రంలో లెక్క ప్రకారం తీసుకోవడం, తిరిగి సమాధాన పత్రాలను పోస్టు ద్వారా పంపే వరకు చీఫ్ సూపరింటెండెంట్లు పూర్తి బాధ్యత వహించాలన్నారు. చీఫ్ సూపరింటెండెంట్లు సీసీ కెమెరాల పర్యవేక్షణలో మాత్రమే ప్రశ్నాపత్రాలను తెరవాలని చెప్పారు. సంబంధిత కేంద్రాలకు చెందిన ప్రశ్నాపత్రాల కోడ్ ను జాగ్రత్తగా సరి చూసుకోవాలన్నారు. అధికారులు తప్పనిసరిగా పరీక్షల షెడ్యూలు, మార్గదర్శకాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు కనీస మౌళిక సదుపాయాలు బెంచీలు, తాగునీరు, మరుగుదొడ్లు సక్రమంగా ఏర్పాటు చేయాలని సూచించారు. రెండు రోజుల ముందే పరీక్షా కేంద్రాలను శుభ్రం చేసుకోవాలనీ ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లో కాపీయింగ్ జరగకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలి. కాపీయింగ్ ను ప్రోత్సహించ వద్దని అలాంటివి తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహణ జరిగేలా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. విద్యార్థులకు అకాస్మాత్తుగా ఏదైనా జరిగినా, లేదా ఏదైనా అత్యవసరం ఉన్నా వెంటనే పై అధికారులకు తెలియజేయాలన్నారు. సెంటర్లలోకి ఎట్టిపరిస్థితుల్లో సెల్ ఫోన్ అనుమతి లేదని చెప్పారు. ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులకు ఫీజులతో సంబంధం లేకుండా విద్యార్థికి హాల్ టికెట్ జారీ చేసేవిధంగా బాధ్యతలు తీసుకోవాలని ఎం. ఈ. ఒ లను ఆదేశించారు. ఈ సమావేశంలో డీఈవో గోవిందరాజులు, ఎ.సి.జి. గణేష్, పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్ మెంటల్ అధికారులు, ఎంఈవోలు, తదితరులు పాల్గొన్నారు.

# చదువుల తల్లి దీపారెడ్డి...ఒకేసారి నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు సొంతం



అలంపూర్ ఫిబ్రవరి 29 (విజన్ ఆంధ్ర) : ఒక వైపు చదువుకోవాలనే పట్టుదల ఉద్యోగం సాధించాలనే తపన, మరో వైపు ఆడపిల్లలకు చదువులు వద్దనే ఆరోపణలకు ఎక్కడా కూడా కుంగిపోలేదు. తల్లిదండ్రుల కలను సాకారం చేయాలనే సంకల్పం దాని కోసం మూడేళ్లు నిర్విరామంగా కష్టపడి ఒకటి కాదు, రెండు కాదు ఏకంగా నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి ఔరా అనిపించింది. కృషి, పట్టుదల ఉంటే ఎద్దైనా సాధించవచ్చని నిరూపిస్తున్న దీపారెడ్డి స్టోరీ ఇది. ప్రభుత్వ కొలువు సాధించాలంటే కృషి పట్టుదల 24 గంటలు అదే ధ్యాసలో చదివితే గాని సాధించలేని పరిస్థితి మనకు నిరంతరం కనిపిస్తుంది. జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు మండల కేంద్రానికి చెందిన బి.దీపారెడ్డి ఒకేసారి నాలుగు ఉద్యోగాలను సాధించింది. పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న సమయంలో ఆర్థిక ఇబ్బందులను అధిగమించి ప్రభుత్వ ఉద్యోగం సాధించినట్లు ఆమె తెలిపింది. మా నమ్మకాన్ని నిజం చేస్తూ ఆమె సాధించిన ఈ విజయాలు మమ్మల్ని గర్వించేలా చేస్తున్నాయని తల్లిదండ్రులు దేవసేనారెడ్డి, హేమలత అన్నారు. ఉద్యోగం సాధించాలని కష్టపడి చదువు తున్నప్పుడు తన కూతురుకు వివాహం చేశామని దీపారెడ్డి భర్త పవన్ కుమార్ రెడ్డి సహకరించడం తో చదువుకుని ఉద్యోగాలు సాధించినట్లు ఆమె తల్లిదండ్రులు తెలిపారు. ఆడపిల్లలకు చదువులు వద్దనే చాలామంది విమర్శించారని, వారందరి ముందే శభాష్ అనే విధంగా బాగా చదువుకుని ఒకేసారి నాలుగు ఉద్యోగాల్లో అర్హత సాధించిందని వారి పెదనాన్న సుబ్బారెడ్డి అన్నారు. చిన్నప్పటి నుంచే చదువుకోవాలని సంకల్పం ఉండడంతోనే దీప ప్రభుత్వ కొలువులను సాధించింది. విమర్శలు చేసిన వారే ఇవాళ శభాష్ అంటున్నారని హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగం కోసం మూడేళ్లు కష్టపడినట్లు దీప తెలిపింది. మానోపాడు గ్రామస్తులు కూడా సంతోషం వ్యక్తం చేసి దీపకు అభినందనలు తెలిపారు. గురుకుల జూనియర్ లెక్చరర్, గురుకుల పీజీటీ, ఏకలవ్య మోడల్ స్కూల్ టీచర్, గురుకుల డిగ్రీ లెక్చరర్గా కొలువులు సాధించింది. అందులో తనకు ఇష్టమైన గురుకుల డిగ్రీ లెక్చరర్గా జాయిన్ అయ్యేందుకు దీప సిద్ధమైంది. ఆడపిల్లలకు చదువులు వద్దంటున్న వారందరికీ చదివించాలనే సంకల్పం అందరిలో కల్పిస్తానని ధీమా వ్యక్తం చేసింది. సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా జాయినింగ్ లెటర్ తీసుకుంటానని ఆమె సంతోషం వ్యక్తం చేసింది.

# గాలి కుంటు వ్యాధిని నివారిద్దాం

**చేయి చేయి కలుపుదాం.. పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా నివారణ టీకాలు క్రమం తప్పకుండా వేయిద్దాం**

**జిల్లా పశువైద్య, సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ అనిల్ కుమార్**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 29 ( విజన్ ఆంధ్ర ) : గోవు, గేదే జాతి పశువులలో ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం మార్చి నెలాఖరు వరకు నిర్వహించడం జరుగుతుందని జిల్లా పశు వైద్య, సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ అనిల్ కుమార్ గురువారం ఒక ప్రకటన తెలిపారు. జాతీయ పశువ్యాధుల నివారణ కార్యక్రమములో భాగంగా గో మరియు గేదే జాతి పశువులలో ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం మార్చి ఒకటి 1 నుండి 30 వరకు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో జాతీయ పశువ్యాధుల నివారణ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. ముందస్తుగా వ్యాధి ప్రబలకుండా ఈ టీకాలు జిల్లాలో నెల రోజుల పాటు తేదీలు, గ్రామాలు, మండలాల వారిగా కార్యాచరణ ప్రణాళిక తయారు చేయడం జరిగిందని ఆయన వివరించారు. ప్రణాళిక ప్రకారము, పశువైద్య సిబ్బందిని జిల్లాలో 54 బృందాలతో మండలానికి 2-3 బృందాల చొప్పున ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఉన్న 1,38,092 గో జాతి మరియు 65,588 గేదె జాతి పశువులలో 3 నెలల వయసు పైబడిన పశువులన్నింటికి ఉచితముగా గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు ఇవ్వడం జరుగుతుంది అన్నారు. ఈ బృందాలు మండల పశువైద్యఆధికారి ఆధ్వర్యంలో ప్రణాళిక బద్ధంగా చేపట్టను జరుగుతుందని ఆయన అన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులకు, పశు పోషకులకు ముందస్తుగా సమాచారం అందించి ముందుగా గ్రామాల్లో దండోర వేయించి నిర్ణయించిన తేదీలలో అన్ని మండలాలలోని గ్రామాలకు ఉదయాన్నే వెళ్లి, గ్రామములోని అన్నీ గో జాతి మరియు గేదే జాతి పశువులకు ఉచితంగా గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పశువులలో కలిగే అంటువ్యాధులలో గాలికుంటు వ్యాధి ప్రమాదకరమైందని , ఈ వైరస్ వ్యాధి సోకిన పశువుల నోటిలో మరియు కాళ్ళలో పుండ్లు ఏర్పడి మేత మేయక పోవడం వల్ల నడవలేకపోవడం తదితర ఇబ్బందులకు గురై నీరసించి పోవడంతోపాటు పాల ఉత్పత్తి గణనీయంగ పడిపోతుందని ఆయన వివరించారు. నిరక్ష్యం చేసిన సందర్భాలలో ముఖ్యంగా సంకర జాతి పశువులలో మరణాలు సంబవించే అవకాశముంటుందని తెలిపారు. పశువైద్యులు మరియు సిబ్బంది పేర్కొనబడిన తేదిలలో గాలికుంటు వ్యాధి టీకాలు వేసి దాని గుర్తింపు కొరకు ఆన్లైన్ భారత్ పశుదాన్ పోర్టల్ ద్వారా చెవిపోగు, పశువు వివరాలు మరియు పశువు యజమాని వివరాలు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. మన రాష్ట్రాన్ని వ్యాధి రహిత రాష్ట్రముగా అంతర్జాతీయ గుర్తింపు సాధించడానికి, పశు ఉత్పత్తుల విలువను పెంచడానికి సహకరించవలసిందిగా జిల్లా పశుపోషకుల%శీ%దరు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేయించి, పశువైద్య సిబ్బందికి సహకరించి తమ పశువులకు అంటువ్యాధులు సోకకుండ కాపాడుకోవలసిందిగా ఆయన ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# సంత్ సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గంను అనుసరించాలి

**రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క**

ములుగు ఫిబ్రవరి 29 ,విజన్ ఆంధ్ర ప్రతినిధి : జిల్లా కేంద్రంలో శ్రీశ్రీశ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ వారి 285 జయంతి ముగింపు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మంత్రి సీతక్క సంత్ సేవాలాల్ జయంతి పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలుపుతూ ఈ 18 వ శతాబ్దంలోనే అనేక ఆంక్షలతో కూడిన నాటి సమాజంలోనూ ఎన్నో అవరోధాలను అధిగమిస్తూ సేవాలాల్ మహారాజ్ సంఘ సంస్కర్తగా పని చేశారని అన్నారు. ఆయన పరమపదించి దాదాపు రెండు వందల సంవత్సరాలు దాటినా కూడా సేవాలాల్ మహారాజ్ ను దైవంగా భావిస్తున్నారంటే ఆయన చేసిన బోధనలు, అనుసరించిన మార్గం ఎంత గొప్పదో అర్థం చేసుకోవచ్చని ఆమె పేర్కొన్నారు. అహింసా మార్గాన్ని అవలంభించాలని, అనర్థాలకు కారణమయ్యే మద్యపానానికి దూరంగా ఉండాలని, మహిళలను గౌరవించాలని సేవాలాల్ చేసిన బోధనలు ప్రతి ఒక్కరికి అనుసరణీయమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా నిర్వహిస్తోందని అన్నారు. సామాజిక రుగ్మతలను పారద్రోలేందుకు సేవాలాల్ మహారాజ్ గొప్పతనం గురించి, ఆయన చేసిన బోధనలు భవిష్యత్ తరానికి సైతం అందేలా కృషి చేయాల్సిన బాధ్యతను గుర్తెరిగి ముందుకు సాగాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా జిల్లా లో సేవాలాల్ మహారాజ్ భవన నిర్మాణం కోసం గతంలో కేటాయించిన స్థల పరిశీలన చేసి 15 రోజులలో శంకుస్థాపన చేయించుటకు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు.మాజీ కేంద్ర మంత్రి బలరాం నాయక్ మాట్లాడుతూ: సంత్ సేవాలాల్ బంజారా జాతి అభివృద్ధికి, వారి అభ్యున్నతికి 22 సూత్రాలను అందించారని అన్నారు. భాష వేషము కట్టుబొట్టు మన యొక్క సాంప్రదాయాలు మన యొక్క పద్ధతులు కూడా కాపాడుకుంటేనే మనం పలానా ట్రైబల్ ఒక లంబాడి గా గుర్తిపు ఉంటుందని అన్నారు. ఏదైనా మారాలంటే మనముందే మారాలని, దానికోసం వారు చూపిన బాటలో నడవాలని అన్నారు. సామాజికంగా గిరిజనులు ఇంకా ఎదగాలని అన్నారు. సేవాలాల్ మహరాజ్ చెప్పిన విధంగా సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలని అన్నారు. మాజీ ఎంపి సీతారం నాయక్: మాట్లాడుతూ, చదువు వలననే ఏ జాతి అయినా బాగుపడుతుందని, చదువు, ఆరోగ్యం మీద శ్రద్ధ కనబరచాలని, అభివృద్ధి చెందిన వారు మిగతా వారి ఉన్నతికి పాటుపడాలని, మనం ఏం చేయాలన్న వారి స్ఫూర్తి తీసుకొవాలన్నారు. జిల్లాలో గిరిజన అధికారులు సామాజిక అభివృద్ధి అంశాలలో చొరవ తీసుకోవాలని, సంత్ సేవాలాల్ చూపిన ఆశయాలను అందరి సహకారంతో సాధించాలని, గిరిజన జాతి అభ్యున్నతికి పాటుపడాలని అన్నారు. మాజీ గ్రంధాలయ చేర్మెన్ పోరిక గోవిందనాయక్ మాట్లాడుతూ, బంజారా జాతి సేవాలాల్ చూపిన విధంగా ఏకతాటిపై ఉండాలని, మద్య మాంసాలకు దూరంగా వుండాలని, ఆయన ఆశయాలను సాధించి బంజారా సంస్కృతిని కాపాడుకోవాలని అన్నారు. కార్యక్రమములో ట్రైబల్ వెల్ఫేర్ డి డి పోషం డి డి, డి ఎస్ పి రవీందర్, బంజారా ముఖ్య స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# మదన్ పల్లిలో సిసి రోడ్లు నిర్మాణం

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిల్లపాటి రాజశేఖర్ రెడ్డి, ఎంపిడిఓ వినయ్ కుమార్**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 29 ( విజన్ ఆంధ్ర ) : గ్రామాంర్గత రోడ్డు సౌకర్యం మెరుగు పరచడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిల్లపాటి రాజశేఖర్ రెడ్డి, ఎంపిడిఓ వినయ్ కుమార్ అన్నారు. 40 లక్షల ఎన్ఆర్ఈజిఎస్ నిధులతో మదన్ పల్లి గ్రామంలో అంతర్గత సిసి రోడ్లు నిర్మాణం పూర్తి అయ్యిందన్నారు. సిసి రోడ్ల నిర్మాణంలో నాణ్యతకు ప్రథమ ప్రాధాన్యత ఇచ్చామని వారు స్పష్టం చేశారు. గ్రామంలో అత్యంత ఆవశ్యక 8 ప్రాంతాలను గుర్తించి సిసి రోడ్ల నిర్మాణం చేపట్టామని స్పష్టం చేశారు. బిర్లపాటి మల్లారెడ్డి ఇంటి నుండి పంచాయతీ రోడ్డు వరకు, యాలాల వినయ్ కుమార్ ఇంటి నుండి బిల్లపాటి భాస్కర్ రెడ్డి ఇంటి వరకు, ఈర్లపల్లి నరసింహారెడ్డి ఇంటి నుండి బషీర్ ఇంటి వరకు, చిట్టెంపల్లి అనంతయ్య ఇంటి నుండి వాటర్ ట్యాంక్ వరకు, అంబేద్కర్ విగ్రహం నుండి పడిగళ్ల నర్సింలు ఇంటి వరకు, బేగరి అంజయ్య ఇంటి నుండి సంగెపు మల్లయ్య ఇంటి వరకు, పడిగళ్ల బలవంతు ఇంటి నుండి పడిగళ్ల బందయ్య ఇంటి వరకు, బేగరి నర్సింలు ఇంటి నుండి స్మశాన వాటిక వరకు సిసి రోడ్లు నిర్మాణం పూర్తి చేశామన్నారు.

# పద్మశ్రీ అవార్డు గ్రహీతలు సన్మానం

**జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్**



గద్వాల ఫిబ్రవరి 29 (విజన్ ఆంధ్ర) : వివిధ కళా రంగాలలో విశిష్ట సేవలందించి జాతీయ స్థాయిలో పద్మశ్రీ అవార్డు పొందడం గొప్ప విషయమని జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ అన్నారు. గురువారం స్థానిక బాల భవన్ లో జయమిత్ర సాహిత్య సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో పద్మశ్రీ అవార్డు గ్రహీతలకు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కవులు, కళాకారులు జాతీయ స్థాయిలో పద్మశ్రీ అవార్డు పొందడం చాలా గొప్ప విషయమన్నారు. కళారంగాలు చాలా గొప్పవని, ఏదైనా ఒక రంగాన్ని ఎంచుకొని ఆ రంగంలో విశేష కృషిచేసి విజయం సాధించినట్లయితే జీవితం సార్థకం అయినట్లేనన్నారు. నేటి విద్యార్థులందరు వీరిని స్ఫూర్తిగా తీసుకొని వివిధ రంగాలలో విశేష కృషిచేసి ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కవి, రచయితగా కూరెళ్ల విఠలాచార్య, హరికథ కళాకారినిగా ఉమామహేశ్వరి, బుర్ర వీణ వాయిద్యుడుగా దాసరి కొండప్పలు వారి రంగాలలో ఎనలేని విశిష్ట సేవలందించి జాతీయ స్థాయి అవార్డు అందుకున్న సందర్భంగా వారికి కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలకు ఆయన ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జయమిత్ర సాహిత్య సాంస్కృతిక వేదిక అధ్యక్షులు జి. చెన్నకేశవరెడ్డి, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ షేక్ కలందర్ భాష, వివిధ కళాశాలల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# కేటీఆర్ మేడిగడ్డ పర్యటన పై విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న .గండ్ర దంపతులు.



భూపాలపల్లి జిల్లా 29 ఫిబ్రవరి (విజన్ ఆంధ్ర) : రేపు భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి,శాసన సభ సభ్యులు కల్వకుంట్ల తారక రామారావు కాళేశ్వరం ప్రాజెక్టు మేడిగడ్డ పర్యటన సందర్భంగా ఈ రోజు మాజీ మంత్రి, స్టేషన్ ఘన్పూర్ శాసన సభ సభ్యులు కడియం శ్రీహరి అధ్యక్షతన హన్మకొండలోని స్వగృహంలో ఏర్పాటు చేసిన విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న పార్లమెంట్ పసునూరి ,మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు,మాజీ ఎమ్మెల్యే లు గండ్ర వెంకట రమణా రెడ్డి, చల్ల ధర్మారెడ్డి, పెద్ది సుదర్శన్ రెడ్డి, అరూరి రమేష్,జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు,వరంగల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి ,మేయర్ గుండు సుధారాణి తదితరులు.

# ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ

వనపర్తి జిల్లా ఫిబ్రవరి 29 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి అన్నారు. గురువారం వనపర్తి కేంద్రంలోని సివి రామన్ జూనియర్ కళాశాల మరియు త్రివేణి జూనియర్ కళాశాల ల నందు గల పరీక్షా కేంద్రాలను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉన్నందున పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ఎక్కువ మంది గుమిగూడవద్దని సూచించారు.పరీక్షలు జరిగే సమయంలో పోలీస్ అధికారులు సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు.అధికారులు ఎవరైనా సరే పూర్తిగా తనిఖీ చేశాకే పరీక్ష కేంద్రం లోపలికి అనుమతించాలని అక్కడ విధులలో ఉన్న సిబ్బందికి సూచించారు.



# కొండాపూర్ గ్రామ పంచాయతీ భవన భూమి వివాదం పరిష్కారం

## భూ వివాదాన్ని పరిష్కరించిన జడ్పీటీసీ రవీందర్ కు గ్రామస్తుల ధన్యవాదాలు.



చిగురుమామిడి,ఫిబ్రవరి 29(విజన్ ఆంధ్ర) : కొండాపూర్ గ్రామ పంచాయతీ నూతన భవనం కోసం 2019సంవత్సరంలో కొండాపూర్ గ్రామానికి చెందిన బింగి లక్ష్మీనారాయణ తన వ్యవసాయ పొలంలోని బావిని తన భార్య అయిన కీర్తిశేషులు బింగి లక్ష్మి పేరుపైన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి విరాళంగా ఇచ్చారు.దాని పక్కనే గల తన సొంత ఇంటి నిర్మాణం నూతనంగా చేపడుతుండగా విరాళంగా ఇచ్చిన కొంత భూమిలో మళ్లీ ఇల్లు పునర్నిర్మాణం చేపడుతున్నారని గ్రామంలోని కొంతమంది గ్రామపంచాయతీ కార్యదర్శి గ్రామ స్పెషల్ ఆఫీసర్ గార్లకు ఫిర్యాదులు చేయగా పలువురు విజ్ఞప్తి మేరకు చిగురుమామిడి జడ్పిటిసి గీకురు రవీందర్ గ్రామానికి వచ్చి గ్రామపంచాయతీ కోసం తన సొంత వ్యవసాయ భూమిని గ్రామపంచాయతీకి విరాళంగా ఇచ్చిన బింగి లక్ష్మీనారాయణను కొనియాడారు.తన మంచి మనసుతో గ్రామానికి భూమి ఇవ్వడం ఎంతో గర్వకారణమని అన్నారు.తన సొంత నిర్మాణానికి మూడు ఫీట్లు వాస్తు ప్రకారం కావాల్సిందని తాను కోరడంలో తప్పు లేదని ఎంతో మంచి మనసుతో భూమి ఇచ్చినందున తాను అడగడంలో తప్పులేదని 3పీట్లు జరిపి గ్రామ పంచాయతీ నూతన భవనంతోపాటు మరేఏదైనా నిర్మాణం గ్రామపంచాయతీ నిర్మించుకోవచ్చుని గ్రామంలోని గ్రామ స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్ పంచాయతీ కార్యదర్శి గున్నాల రామ్ కి పంచాయతీ కారోబార్ బింగి గణేష్ మార్క రాజ్ కుమార్ చీకుట్ల సదయ్య గుల్ల కనకయ్య చీకుట్ల రాజు మర్రి సంపత్ తాళ్లపల్లి శ్రీనివాస్ గ్రామ పెద్దల సమక్షంలో భూమి వివాదాన్ని పరిష్కరించారు.తమ అమూల్యమైన సమయాన్ని వెచ్చించి వివాదాన్ని పరిష్కరించిన జడ్పిటిసి సభ్యుడు గీకురు రవీందర్ కు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

# పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ కె.వెంకటేశ్వర్లు.

*సెకండ్ లాంగ్వేజ్ పేపర్ కు 38 మంది విద్యార్థులు గైర్ హాజరు.*




భూపాలపల్లి జిల్లాలో ఈ రోజు ఇంట కో మీడియట్ ద్వితీయ సం. విద్యార్థులకు సెకండ్ లాంగ్వేజ్ పేపర్-II (ద్వితీయ భాష పేపర్-I.) తెలుగు, సంస్కృతము, ఉర్దూ, హిందీ పేపర్-II పరీక్షలు నిర్వహించ బడినవి. జిల్లా వ్యాప్తముగా మొత్తము 8 పరీక్షా కేంద్రాలకు 1657 మంది విద్యార్థులు కెటాయించబడగా, 1619 మంది విద్యార్థులు హాజరు అయ్యారు. 38 మంది విద్యార్థులు గైరాజరయ్యారు. ఎక్కడ మాల్. - ప్రాక్టీస్ నమోదు కాలేదు. ఈ రోజు భూపాలపల్లి జిల్లా కేంద్రంలోను తెలంగాణ మైనారిటీ బాలుర రెసిడెన్సియల్ జానియర్ కళాశాల, ప్రభూత్వ జూనియర్ కళాశాల భూపాలపల్లి పరీక్షా కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ కర్నాటి వెంకటేశ్వర్లు తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రాలలో ఏర్పాటు చేసిన మౌళిక - వసతులను పరిశీలించి సంతృప్తి వ్యక్తము చేశారు . మాములు చేతి గడియారాలు కూడ పరీక్ష కేంద్రములోకి అనుమతించవద్దని, ఇంటర్ మీడియట్ బోర్డు ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలనీ, పరీక్ష నిర్వాహకులకు తగు సూచనలు చేశారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కె. దేవరాజం మాట్లాడుతూ.. జిల్లాలో ఇంటర్-మీడియట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి అవరమైన అన్నీ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రెండవ రోజు పరీక్షలు ప్రశాంతముగా నిర్వహించబడినవి అన్నారు.

## ఎమ్మెల్యే ని కలిసిన నూతనంగా ఎన్నికైన కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఓం మణికంఠ నాయి సేవా సంఘం కార్యవర్గ సభ్యులు..



కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 29 (విజన్ ఆంధ్ర): నూతనంగా ఎన్నుకోబడిన కుత్బుల్లాపూర్ నియోజక వర్గ పరిధిలోని ఓం మణికంఠ నాయి సేవ సంక్షేమ సంఘం అధ్యక్షులు వెంకటేశ్వర్లు నాయి , వారి కార్యవర్గ సభ్యులతో కలిసి గురువారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద నూతనంగా ఎన్నుకోబడిన వారందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఒకరికొకరు సహకరించుకుంటూ నాయి బ్రాహ్మణ సంక్షేమాన్ని అభివృద్ధి పరచుకోవాలని, వారి సంక్షేమానికి తన సహాయ సహకారాలు అందిస్తానని, ఎటువంటి సమస్యలున్న తన దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి విఎస్ఆర్ వెంకటేష్, జి. రవీందర్, యాదగిరి, అశోక్, మధు, నరసింహా, బాలేశ్వర్, కోటి, రమేష్, శివ, తదితరులు పాల్గొన్నారు.ద

## కొంపల్లి మున్సిపాలిటీ చైర్మన్ సన్నా శ్రీశైలం యాదవ్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద ..



కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 29 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, కొంపల్లి మున్సిపల్ చైర్మన్ సన్నా శ్రీశైలం యాదవ్ పుట్టినరోజు వేడుకలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద ముఖ్యఅతిథిగా పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వారు ఇటువంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక, కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పూలే స్ఫూర్తితో విద్యాభివృద్ధికి పాటుపడాలి

*సావిత్రిబాయి పూలే విగ్రహావిష్కరణ అభినందనీయం*

*-టి పి టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిద్దోజు కవిత*



తొర్రూర్ ఫిబ్రవరి 29 (విజన్ ఆంధ్ర): దేశంలో బాలికా విద్యకు బాటలు పరిచిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో విద్యాభివృద్ధికి అందరూ కృషి చేయాలని టి పి టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిద్దోజు కవిత అన్నారు. టి పి టి ఎఫ్ మహబూబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మార్చి 10 న నిర్వహించనున్న సావిత్రిబాయి పూలే విగ్రహావిష్కరణ- మహిళా సదస్సుకు సంబంధించిన కరపత్రాలను గురువారం తొర్రూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆవిష్కరించారు .అనంతరం మాట్లాడుతూ శతాబ్దుల్లా కాలానికి ముందే విద్యను పంచడానికి ఎన్నో అవరోధాలను, దాడులను ఎదుర్కొన్న ధీరవనిత అని కొనియాడారు. కేవలం విద్య కోసమే కాకుండా ఆనాడు సమాజంలో నెలకొని ఉన్న సాంఘిక దురాచారాలకు గుర్తు చేశారు. అలాంటి గొప్ప వాళ్ళ అధ్యయనం, విగ్రహాలు ఎప్పటికీ స్ఫూర్తినిస్తాయని, పూలే విగ్రహాన్ని నెలకొల్పడం అభినందనీయమని అన్నారు. విగ్రహాన్ని నెలకు కొలపడం కాకుండా వారి ఆశయ సాధనకు ఉపాధ్యాయ లోకం పనిచేయాలని కోరారు. ఈనెల 10న విగ్రహావిష్కరణమహిళా సదస్సు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాలు జల లక్ష్మీనారాయణ,టీపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ పి. వినోద్ రెడ్డి , తొరూర్ మండలం ప్రధాన కార్యదర్శి ఏర్పుల సైదులు, దంతాలపల్లి మండల అధ్యక్షులు తాళ్లూరి రవీందర్, ప్రధాన కార్యదర్శి ఎనమాల శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, యాకయ్య, స్వామి, ప్రవీణ్,జ్యోతి మేడం, షహనా బేగం, రేణుకా దేవి, ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం హయాంలో జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించబడతాయి.

*మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి.*

సిద్ధిపేట నియోజకవర్గం (విజన్ ఆంధ్ర) ఫిబ్రవరి.29 : తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ గా కే.శ్రీనివాస్ రెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో శుభాకాంక్షలు తెలియజేసిన టియుడబ్ల్యూజే యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ,టియుడబ్ల్యూజే సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కలకుంట్ల రంగాచారి,టియుడబ్ల్యూజే. ఉమ్మడి మెదక్ జిల్లా హెల్త్ కమిటీ మెంబర్. మెంగర్తి సుధాకర్. సిద్దిపేట జిల్లా నాయకులు సింగోజు మురళీకృష్ణ ఆచార్యులు,మధుకర్, ఈ కార్యక్రమం హైదరాబాదులోని బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో అంగరంగ వైభవంగా జరిగింది.ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రం నుండి నేటి వరకు జర్నలిస్టుల సమస్యల గురించి ఎంతోమంది యూనియన్ నాయకులు అకాడమీ చైర్మన్ పోరాడారు కానీ అందరి భాగస్వామ్యంతో,పోరాటంతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో కూడా మీడియా అకాడమీ చైర్మన్ అనుకున్న స్థాయిలో పనిచేయలేకపోయారు నిధులు కూడా 100 కోట్లు కేటాయించి 42 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని తెలిపారు.ఇక గత



ప్రభుత్వాలకు మీడియా వాళ్ళ సమస్యలు గానీ వారి యొక్క జీవన విధానంలో వారు ఎదుర్కొనే సవాళ్ళపై గానీ అవగాహన లేకపోవడం వల్ల జర్నలిస్టులు ఆర్థికంగ,సామాజికంగా వెనుకబడిపోయారని అన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన రేవంత్ రెడ్డి జర్నలిస్టుల సమస్యల మీద ఎంతో క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉన్నారని వారితో ప్రత్యేకంగా మాట్లాడితే గానీ తెలియలేదని తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం అభివృద్ధి కోసం వారు చేసిన సూచనల మేరకు జర్నలిస్టుల ప్రతి సమస్యలు పరిష్కారం చేసే విధంగా తాను కృషి చేస్తానని ఆ నమ్మకం తనకు ఏర్పడిందని ధీమా వ్యక్తం చేశారు.

# జిల్లా పోలీస్ అధికారుల తో సమీక్ష సమావేశం:జిల్లా ఎస్పీ రితిరాజ్



గద్వాల ఫిబ్రవరి 29(విజన్ ఆంధ్ర) : ప్రాపర్టీ నేరాల పై పూర్తి దృష్టి సాధించి అట్టి కేసులలో సరైన సాక్ష్యాధారాలను సేకరించి సాంకేతికతను ఉపయోగించి త్వరగా కేసులను చేదించాలని జిల్లా ఎస్పీ రితిరాజ్ పోలీస్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా ఎస్పీ కొదండపుర్ లోని ఆలంపూర్ సర్కిల్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి పెండింగ్ లో ఉన్న ఎన్ బి డబ్ల్యు. లు ఎక్జిక్యూట్ గురించి, ఎలక్షన్స్ లలో ఎక్సైజ్, ఎమ్ సి సి. వాయిలెన్స్ కేసుల గురించి, ప్రాపర్టీ కేసులు, పెండింగ్ యు ఐ. అరెస్ట్ పెండింగ్ కేసుల పై రివ్యూ నిర్వహించారు . ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రాపర్టీ నేరాల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని , నేరాలు జరిగిన వెంటనే తగిన సాక్ష్యాధారాలను సేకరించి సాంకేతిక పరిజ్ఞానం తో కేసులను త్వరగా చేదించాలనీ సూచించారు. ఇట్టి కేసులలో రిపీట్ నేరస్థులకు బెయిల్ రాకుండా పి పి.ఒపీనియన్ తిసుకొని మేజిస్ట్రేట్ కు రిపోర్ట్ పెట్టాలని ఎస్సై లను ఆదేశించారు. ఆయా పోలీస్ స్టేషన్ ల పరిధిలో తరుచూ ప్రాపర్టీ నేరాలు జరిగే ప్రాంతాలను ఎంపిక చేసి అక్కడ పెట్రోలింగ్ తో పాటు రాత్రి సమయంలో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించాలని సూచించారు. ఆయా ప్రాంతాలలో ప్రజలతో సమన్వయం చేసుకుంటూ కమ్యూనిటీ పోలీసింగ్ లో బాగంగా సి సి. కెమెరాలు లేని చోట సి సి. కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ఆయా ప్రాంతాలలో విజిబుల్ పోలీసింగ్ ను మరింత పెంచాలని, వాహనాల తనిఖీలు నిర్వహించాలని సూచించారు. నేను సైతం కార్యక్రమం లో బాగంగా ఆయా షాప్స్ లలో, వ్యాపార సముదాయాలలో సి సి. కెమెరాలు చేసుకునేటట్లు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.గత ఎన్నికల సమయంలో నమోదైన ఎక్సైజ్ కేసులలో పెండింగ్ లో ఉన్న వాటికి ఎఫ్ ఎస్ ఎల్. రిపోర్ట్స్ తేపించుకొని కేసులను పూర్తి చేయాలన్నారు. ఎమ్ సి సి. (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్) కేసులలో, ప్రాపర్టీ సీజ్డ్ కేసులలో త్వరగా విచారణ పూర్తి చేసి కోర్టు లలో చార్జి షీట్ వేయాలని సూచించారు. ఇతర జిల్లాల, రాష్ట్రాల సంబందించిన నిందితులను సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి వారిని పట్టుకొని పెండింగ్ లో ఉన్న ఎన్ బి డబ్ల్యు. లను ఎగ్జిక్యూట్ చేయాలనీ ఆదేశించారు. ఇసుక, మోరం (మట్టి) అక్రమ రవాణా జరగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని అన్నారు. యు ఐ. లో ఉన్న ప్రాపర్టీ కేసులను పరిశీలించి అట్టి కేసులలో వెంటనే విచారణ పూర్తి చేసి కోర్టు లో చార్జి షీట్ వేయాలని సూచించారు. జాతీయ రహదారి పై పెట్రోలింగ్ ను మరింత పెంచాలని ఆలంపూర్ సి. ఐ. నీ ఆదేశించారు. అయా కేసులలో అరెస్ట్ పెండింగ్ కు గల కారణాలను తెలుసుకొని అట్టి కేసుల్లో అరెస్ట్ పెండింగ్ లేకుండ ఉండేందుకు పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డి. ఎస్పీ కె.సత్యనారాయణ, ఆలంపూర్ సి.ఐ రవిబాబు, గద్వాల్ సి. ఐ టాటా బాబు, ఎస్పీ సీసీ లోహిత్ కుమార్, ఆలంపూర్, ఇటిక్యాల, ఉండవెళ్ళి, కోదండపుర్ ఎస్సై లు నాగరాజు, వెంకటేష్, శ్రీనివాస్, స్వాతి పాల్గోన్నారు.

# కాంగ్రెస్, బిఆర్ఎస్ వాటర్ వార్

## నేడు మేడిగడ్డకు బిఆర్ఎస్ నేతలు పాలమూరుకు కాంగ్రెస్ నేతలు పరస్పర విమర్శలతో రాజకీయ వేడి

హైదరాబాద్,ఫిబ్రవరి29 : తెలంగాణలో అధికార, ప్రతిపక్ష నేతల మధ్య వాటర్ వార్ పీక్ స్టేజ్‌కి వెళ్లింది. కాళేశ్వరం ప్రాజెక్టు లోపాలపై బీఆర్ఎస్‌ను టార్గెట్‌గా చేసుకొని కాంగ్రెస్ విమర్శలు చేస్తోంది. ఇప్పుడు అదే ప్రాజెక్టును ఆయుధంగా చేసుకొని హస్తం పార్టీపై బిఆర్ఎస్ కౌంటర్ అటాక్ ప్రారంభించింది. ఇందులో భాగంగా మార్చి 1 నుంచి చలో మేడిగడ్డ కార్యక్రమానికి పిలుపునిచ్చిన బీఆర్ఎస్.. కాళేశ్వరం సమగ్ర స్వరూపాన్ని ప్రజలకు తెలియజెప్పే ప్రయత్నాలు ప్రారంభించింది. శుక్రవారం ఏడు బస్సుల్లో 150 మంది నేతలు మేడిగడ్డకు వెళ్లనున్నారు. అదేరోజు సాయంత్రం మేడిగడ్డ వద్ద కాళేశ్వరంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. కాళేశ్వరంను ప్రభుత్వం విఫల ప్రాజెక్ట్‌గా చూపే కుట్రలు చేస్తోందని బీఆర్ఎస్ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. అంతేకాకుండా.. రాజకీయంగా కూడా సవాల్ విసురుతోంది.. అయితే, కాళేశ్వరంపై వచ్చిన విమర్శలకు సమాధానంగా బీఆర్ఎస్ చేపట్టిన మేడిగడ్డ పర్యటనకు కౌంటర్‌గా అధికారంలోని కాంగ్రెస్ పార్టీ మరో పర్యటనకు సిద్ధమైంది. పాలమూరు- రంగారెడ్డి పర్యటనకు పిలుపునిచ్చింది కాంగ్రెస్. రేపు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పర్యటనకు ఉమ్మడి రంగారెడ్డి, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ నేతలు పిలుపునిచ్చారు. అక్కడ పర్యటించి.. ప్రెస్ మీట్ లు కూడా పెట్టనున్నారు. మేడిగడ్డ.. పాలమూరు రంగారెడ్డి.. ఇలా ఇటు బీఆర్ఎస్.. అటు కాంగ్రెస్.. ఇరు వర్గాలు ఒకే రోజు రెండు దారుల్లో ప్రాజెక్టుల బాట పట్టాయి. ఇరు పార్టీల నేతల మధ్య మాటలు అదే స్థాయిలో మంటలు రేపుతున్నాయి.. ఈ క్రమంలో మార్చ్ 1.. మరింత హీట్ ఖాయమని అర్థమవుతోంది. రేపు.. మాటల వార్.. మరింత తీవ్ర స్థాయికి వెళ్లే అవకాశం ఉందని .. రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి.



# బస్ ఆపనందుకు డ్రైవర్ చేతి కొరికిన మహిళా

*తొందుపల్లీ లో బస్ పై రాళ్ళు విసరడం తో ఉద్రిక్తత*

*శంషాబాద్ పురపాలక లో ఘటన*

రాజేంద్రనగర్ (విజన్ ఆంధ్ర న్యూస్) ఆర్టీసీ బస్ డ్రైవర్ ఆపమన్నందుకు డ్రైవర్ ఆపక పోవడం ఆగ్రహం తో డ్రైవర్ చేతిని కొరికిన సంఘటన శంషాబాద్ పురపాలక పరిధి తొండుపల్లి లో జరిగింది.వివరాల్లోకి వెళితే రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ శంషాబాద్ పురపాలక పరిధి లో గురువారం శంషాబాద్ నుంచి జెపి దర్గా వెళ్లే బస్సు తోడుపల్లి వద్ద అపకపోవడంతో కోపద్రిక్తులైన ఓ ప్రయాణికుడు రాయితో బస్ అద్దాన్ని పగులగొట్టాడు. దీంతో అద్దాలు పగిలి పలువురి ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. వెంటనే బస్సును నిలపివేశాడు. అదే అగ్రహాంతో ఓ మహిళా ప్రయాణికురాలు బస్టాప్ లో బస్సును ఎందుకు ఆపలేదని తీవ్ర అగ్రహంతో ఆ బస్ డ్రైవర్ చేతి కొరికింది. ఈ ఘటన తో కొందరు ప్రయాణికులు బస్సును ధ్వంసం చేసిన వారితో పాటు డ్రైవర్ చేతి కొరికిన వారితో వాగ్వివాదం ఏర్పడింది. చివరికి వారిపై శంషాబాద్ పి ఎస్ లో ఫిర్యాదు చేశారు. ఉచిత బస్ పథకం ప్రయాణికులతో ప్రతి బస్సులు ప్రయాణికులతో కిట కిట లాడుతున్నాయి.

# గురు రాఘవేందర్ స్టడీ సర్కిల్ లో ఉచిత అవగాహన

*సంస్థ డైరెక్టర్ ఎం.కోటయ్య*



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 29 ( విజన్ ఆంధ్ర ) : నిరుద్యోగార్థులకు గురు రాఘవేంద్ర స్టడీ సర్కిల్ లో ఉచిత అవగాహన నిర్వహించనున్నామని సంస్థ డైరెక్టర్ ఎం.కోటయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వికారాబాద్ పట్టణ కేంద్రంలోని గురు రాఘవేంద్ర స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో 2024 మార్చి 3 ఆదివారం డిఎస్సీపై ఉచిత అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ అవగాహన సదస్సు మార్చి 03/2024 ఉదయం 9:30 గంటలకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఉచిత అవగాహన సదస్సుకు రెండు తెలుగు రాష్ట్రాల్లోని అగ్రశేణి అధ్యాపకులైన నల్గొండ రమేష్ (పిఐఈ), మధు (జనరల్ నాలెడ్జ్), సత్య రమేష్(తెలుగు), అల్లం శ్రీనివాస్ (సైకాలజీ) అవగాహన కల్పిస్తారని తెలిపారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న ఉచిత అవగాహన సదస్సును విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. 9849773134, 7989630081 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని పేర్కొన్నారు. చిరునామా గురు రాఘవేంద్ర స్టడీ సర్కిల్, సిద్దార్థ, గౌతమి జూనియర్ కళాశాలల మధ్యలో విద్యానగర్, వికారాబాద్.

## ఇంటర్మీడియట్ విద్యార్థులు వత్తిడికి గురికావద్దు

*జిల్లా ఇంటర్ నోడల్ అధికారి ఎన్. శంకర్*



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 29 ( విజన్ ఆంధ్ర ) : ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు మానసిక ఆందోళనకు గురి కావద్దని జిల్లా ఇంటర్ నోడల్ అధికారి ఎన్. శంకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని జిల్లా ఇంటర్ నోడల్ అధికారి అన్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలో టెలి మానస్ హెల్ప్ లైన్ నంబర్లు 14416 ప్రదర్శించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రిన్సిపల్ సెక్రటరీ ఎడ్యుకేషన్ గారు , తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు సెక్రటరీ ఇచ్చిన సూచనలన్ని ఇంటర్మీడియట్ కోర్సులు నిర్వహిస్తున్న ప్రభుత్వ, ప్రభుత్వ రంగ, ప్రైవేట్ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్ళు పాటించాలని ఆదేశించారు. కళాశాలల్లో, పరీక్షా కేంద్రాల్లో ఏవైనా అనుకోని సంఘటనలు జరిగితే వెంటనే జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కార్యాలయానికి సమాచారం అందించాలన్నారు. విద్యార్థులు వత్తిడికి లోను కాకుండా ప్రిన్సిపాళ్ళు తగు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షల వత్తిడికి లోనయ్యే విద్యార్థులు టెలిమానస్ / తెలంగాణ హెల్ప్ లైన్ నెంబర్ 14416 టోల్ ఫ్రీ నెంబర్ 1-800-891-4416నెంబర్ కు ఫోన్ చేసి మానసిక వైద్య నిపుణుల ద్వారా తగు సూచనలు పొంది ఆందోళన చెందకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

## దొభిఘాట్, హిందూ స్మశాన వాటిక పనులు పరిశీలన

*నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్*



నర్సాపూర్ టౌన్ ఫిబ్రవరి 29 విజన్ ఆంధ్ర న్యూస్ : గురువారం రోజు నర్సాపూర్ ,రెండో వార్డ్ లో ని పనులను పరిశీలించిన మరియు ధోబిఘాట్ పనులను పరిశీలించిన మరియు హిందూ స్మశాన వాటిక అక్కడ జరుగుతున్న పరిణామాలను పరిశీలించిన చెట్లను తీసేయాల్సిందిగా ఆదేశించిన నర్సాపూర్ మున్సిపల్ చైర్మన దుర్గాప్ప గారి అశోక్ గౌడ్ ఆయనతో పాటు, నర్సాపూర్ పట్టణ అధ్యక్షులు పంబాల బిక్షపతి, కౌన్సిలర్స్ రామచందర్, కుమ్మరి నాగేష్ ఆంజనేయులు గౌడ్ మరియు వార్డ్ సభ్యులు నరేందర్ చారి మున్సిపల్ శానిటైజర్ ఇన్స్పెక్టర్ సల్ల మురళి, ఎల్లం, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం

- జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళంపల్లి శ్రీనివాస్




తొర్రూర్ ఫిబ్రవరి 29 (విజన్ ఆంధ్ర): పోలియో రహిత సమాజాన్ని అందరము కలిసి నిర్మిద్దామని స్థానిక జెడ్ పి టి సి, మహబూబాబాద్ జిల్లా జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళంపల్లి శ్రీనివాస్ అన్నారు. గురువారం స్థానిక పిహెచ్సిలో ప్రభుత్వ వైద్యులు ,వైద్య సిబ్బంది , ఆశా వర్కర్లు అంగన్వాడి టీచర్లు తదితర ప్రభుత్వ సంస్థల ప్రభుత్వ ప్రతినిధులతో జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ సమాజం అనేక రుగ్మతులతో సతమతమవుతుందని, 1990 సంవత్సరంలో భారత దేశ వ్యాప్తంగా పోలియో నిర్మూలనకై బృహత్తర మైన కార్యక్రమాన్ని చేపట్టారని అన్నారు. ఇప్పుడే పుట్టిన బిడ్డనుండి ఐదు సంవత్సరాల వయసు కలిగిన ప్రతి బిడ్డకు పోలియో చుక్కలు వేయడం వలన 100 శాతం శాశ్విత పోలియో నిర్మూలన అవుతుందని తెలిపారు.సమాజంలో అన్ని వర్గాల ప్రజలు, ప్రజా సంఘాలు ,స్వచ్ఛంద సంస్థలు, వ్యాపారస్తులు, ఇతర పౌర సమాజం సామాజిక బాధ్యతతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు .గడిచిన అనేక దశాబ్దాలుగా ఈ దేశంలో చిన్నపిల్లలు పోలియో బారిన పడి ఇబ్బందులు పడుతూ జీవించారు.ఇకముందు అలాంటి ఇబ్బందులు లేకుండా చిన్నపిల్లలు స్వేచ్ఛగా జీవించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డాక్టర్ ముదిరాజ్, డాక్టర్ జల్విత ,డాక్టర్ ప్రియాంక ,సీనియర్ మెడికల్ స్టాఫ్ ,అంగన్వాడీ ,టీచర్లు, పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్, రెవెన్యూ డిపార్ట్మెంట్ ,తదితరులు పాల్గొన్నారు.



# ఖర్చు బారెడు.. ఆదాయం మూరెడు

## అప్పుల ఊబిలో కుటుంబాలు
## ఇదీ గ్రామీణ భారత పరిస్థితి!
## కుటుంబ వినియోగ వ్యయ సర్వే వెల్లడి

న్యూఢిల్లీ : గత 11 సంవత్సరాలలో ముఖ్యంగా మోడీ ఏలుబడిలో పట్టణ ప్రాంతాలతో పోలిస్తే కుటుంబ ఖర్చులు పెరిగిపోతున్నాయి. దీనికి తగినట్టుగా ఆదాయం మాత్రం పెరగడం లేదు. దీంతో భారత దేశ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ తీవ్ర సంక్షోభంలో పడింది. భారత దేశం ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తోందని, జిడిపి దౌడు తీస్తోందని మోడీ అండ్ కో సాగిస్తున్న ప్రచారంలో డొల్లతనాన్ని కుటుంబ వినయోగ వ్యయ సర్వే (హెచ్‌సిఇఎస్) బయటపెట్టింది. ఖర్చు బారెడు.. ఆదాయం మూరెడు అన్న చందంగా పరిస్థితి తయారైంది. దీంతో చాలా కుటుంబాలు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నాయి. దీని ప్రభావం ఆహార ఖర్చుపైనా పడుతోంది. గత దశాబ్ద కాలంగా దేశంలో ప్రజల ఆదాయాలలో పెద్దగా మార్పు రాలేదు. పైగా నిరుద్యోగం, ద్రవ్యోల్బణం వంటి కారణాలతో అనేక కుటుంబాలు ఆర్థికంగా దుర్భర పరిస్థితిని ఎదుర్కొంటున్నాయి. మూలిగే నక్కపై తాటపండు పడిన చందంగా వినియోగ వస్తువుల ధరలు చుక్కలు చూపిస్తున్నాయి. వెరసి సగటు మధ్యతరగతి ప్రజానీకం పరిస్థితి అస్తుబిస్తుగా తయారైంది. కోవిడ్ కారణంగా తగిలిన దెబ్బ నుండి పేదలు, మధ్య తరగతి ప్రజలు ఇప్పటికీ కోలుకోలేదు. అదే సమయంలో కార్పొరేట్ సంస్థలు, బడా వ్యాపారుల వద్ద సంపద పెద్దయెత్తున పోగుపడుతోంది. 2022-23 సంవత్సరానికి సంబంధించి గణాంకాలు, కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ తాజా కుటుంబ వినియోగ వ్యయ సర్వే (హెచ్‌సీఈఎస్)ను విడుదల చేసింది. ప్రభుత్వ గణాంకాల ప్రకారమే గ్రామీణ ప్రాంతంలో నివసించేవారి తలసరి ఖర్చు నెలకు సగటున రూ.3,773 అని తేలింది.. 2011-12లో ఈ వ్యయం రూ.1,430గా ఉంది. అంటే 164 శాతం పెరిగిందన్న మాట. అదే సమయంలో పట్టణ ప్రాంతంలో నివసించేవారి తలసరి వ్యయం రూ.2,630 నుండి రూ.6,459కి పెరిగింది.కుటుంబ వినియోగ వ్యయ సర్వేలను ఐదు సంవత్సరాలకు ఒకసారి నిర్వహిస్తారు. 2017 జూలై-2018 జూన్ మధ్య జరిపిన 75వ రౌండ్ సర్వే ఫలితాలను ప్రభుత్వం విడుదల చేయలేదు. వినియోగ స్థాయిలకు సంబంధించి గణనీయమైన అంతరాలు కన్పించాయని, అందుకే నివేదికను విడుదల చేయలేదని వివరణ ఇచ్చింది. అయితే బయటికి పొక్కిన సర్వే సమాచారం ప్రకారం వినియోగ వ్యయం పడిపోయింది. గ్రామీణ ప్రాంతాలలోని చివరి ఐదు శాతం జనాభా సగటు నెలసరి తలసరి వినియోగ వ్యయం (ఎంపీసీఈ) రూ.1,373 ఉండగా 2001లో పట్టణ జనాభాలో చివరి ఐదు శాతం ప్రజల ఎంపీసీఈ రూ.2,001గా నమోదైంది. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోని జనాభాలో మొదటి ఐదు శాతం ప్రజల ఎంపీసీఈ రూ.10,501, రూ.20,824గా ఉంది. మరో మాటలో చెప్పాలంటే గ్రామీణ జనాభాలో మొదటి ఐదు శాతం ప్రజల ఎంపీసీఈ దాని చివరి ఐదు శాతం ప్రజల ఎంపీసీఈ కంటే 7.65 రెట్లు అధికంగా ఉంది. పట్టణ జనాభాలోని మొదటి ఐదు శాతం ప్రజల ఎంపీసీఈ దాని చివరి ఐదు శాతం ప్రజల ఎంపీసీఈ కంటే 10 రెట్లు ఎక్కువగా ఉంది. 'ఉచితాల'తో పెద్దగా తేడా లేదుప్రభుత్వం పంపిణీ చేసిన ఆహార ధాన్యాలు, ప్రభుత్వ పథకాల ద్వారా ఇచ్చిన ఉచిత వస్తువుల ఖర్చును కూడా పరిగణనలోకి తీసుకుంటే గ్రామీణ ప్రాంతాలలో సగటు నెలసరి వినియోగ వ్యయం రూ.3,860, పట్టణ ప్రాంతాలలో రూ.6,521గా నమోదైందని సర్వే నివేదిక తెలిపింది. ఉచిత వస్తువుల విలువను కలపని పక్షంలో వినియోగ వ్యయం గ్రామాలలో రూ.87, పట్టణ ప్రాంతాలలో రూ.62 మాత్రమే పెరిగింది. ఉచిత వస్తువుల విలువను కలిపిన పక్షంలో గ్రామీణ జనాభాలోని చివరి ఐదు శాతం ప్రజలు రూ.1,441 ఖర్చు చేశారు. కలపకపోతే పెట్టిన ఖర్చు రూ.1,373 కంటే ఇది కొంచెం మాత్రమే ఎక్కువ. పట్టణ ప్రాంతాలకు సంబంధించి ఉచిత వస్తువుల విలువను కలపకపోతే రూ.2,001, కలిపితే రూ.2,087 ఖర్చవుతుంది. ఇది వాస్తవాల పత్రమేవస్తువులు, సేవలపై కుటుంబాల వినియోగానికి సంబంధించి హెచ్‌సీఈసీ సమాచారం సేకరించింది. పది సంవత్సరాల సుదీర్ఘ విరామం అనంతరం ఈ సర్వే రిపోర్టు విడుదలైంది. 2017-18 సర్వే ఫలితాలు బయటకు పొక్కడంతో దానిని ప్రభుత్వం రద్దు చేసింది. కోవిడ్ కారణంగా 2020-21లో సర్వే జరగలేదు. 2022 ఆగస్టులో ప్రారంభమైన సర్వే గత జూలై వరకూ కొనసాగింది.

# చేవేళ్ల పోటీకి రంజిత్ రెడ్డి దూరం

రంగారెడ్డి, : బీఆర్ఎస్ కు రోజుకో ఇబ్బంది వచ్చిపడుతూనే ఉంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి ఆ పార్టీ అధినాయకత్వాన్నే కాదు నేతలను కూడా వణికిస్తోంది. బీఆర్ఎస్ నుండి పోటీ అంటే నేతలంతా గతంలో సంతోషపడేవారు. టికెట్ కోసం పైరవీలు చేసుకునే వారు. కానీ ఇప్పుడు పిలిచి టికెట్ ఇస్తామన్నా ఒకటికి రెండుసార్లు ఆలోచించుకునే పరిస్థితి ఏర్పడింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత కేటీఆర్ లోక్ సభ ఎన్నికలకు రివ్యూలు చేశారు. అందులో ఫస్ట్ రివ్యూ చేసిన స్థానం చేవేళ్ల. సిట్టింగ్ ఎంపీ రంజిత్ రెడ్డి మళ్లీ పోటీ చేస్తారని ప్రకటించారు కూడా. ఆయన కూడా గ్రౌండ్ రెడీ చేసుకున్నారు. కానీ చేవేళ్లలో ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. బలమైన నేతగా ఉన్న పట్నం మహేందర్ రెడ్డి దంపతులు కాంగ్రెస్ కు జైకొట్టారు. మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, ఆయన కోడలు జెడ్పీ చైర్మన్ కాంగ్రెస్ గూటికి చేరబోతున్నారు. ఇక బీఆర్ఎస్ లో ఉన్న గ్రూప్ గొడవలకు తోడు, బీజేపీ నుండి మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. చేవేళ్ల ఇంచార్జ్ గా సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ తరఫున ఉండటంతో ఆ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. దీంతో, పోటీపై ఎంపీ రంజిత్ రెడ్డి పునరాలోచనలో పడ్డట్లు తెలుస్తోంది. త్రిముఖ పోటీ జరిగితే బీఆర్ఎస్ కు ఇబ్బంది అన్న ఉద్దేశంతో రంజిత్ రెడ్డి పోటీ నుంచి తప్పుకుంటున్నారు. అధిష్టానానికి ఇప్పటికే సమాచారం ఇచ్చారని సమాచారం. దీంతో పార్టీ మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి కొడుకు కార్తీక్ రెడ్డి అవకాశం ఇవ్వబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. సబితా ఇంద్రారెడ్డి ఫ్యామిలీ కన్నా పెద్ద లీడర్ ఎవరూ ఇప్పటికిప్పుడు ఎంపీగా నిల్చుకునే పరిస్థితి లేకపోవటంతో... పార్టీ కూడా కార్తీక్ రెడ్డికి టికెట్ ఇచ్చే అవకాశాలున్నాయి. ఈ నేపథ్యంలో బిఆర్ఎస్ అధిష్టానం పని చేసుకోవాలని సూచించినట్లు తెలంగాణ భవన్ వర్గాల కథనం. మొన్నటి వరకు సికింద్రాబాద్ సీటు కోసం ప్రయత్నించిన కార్తీక్ రెడ్డి చేవేళ్ల బరిలో ఉంటారో లేదో వేచి చూడాలి.

## దూర ప్రాంతాలకు ప్రయాణం చేసే క్రమంలో బస్ స్టేషన్లో, లేదా రైల్వే స్టేషన్లో కేబుల్ తో బిగించిన చార్జింగ్ సాకేట్లతో జాగ్రత్తగా ఉండాలి

**మొబైల్ ఫోన్ లో గుర్తు తెలియని వ్యక్తుల కు మన వ్యక్తి గత వివరాలు అందిస్తే సైబర్ నేరగాళ్ల బారిన పడే ప్రమాదం**

**జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా**



జయశంకర్ భూపాలపల్లి ఫిబ్రవరి:29మొబైల్ ఫోన్ లో మీ వ్యక్తి గత వివరాలు పూర్తి సమాచారాన్ని సైబర్ నేరగాళ్ల బారిన పడకుండాజాగ్రత్త వహించాలి అని జిల్లా కలెక్టర్ అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ముద్రించిన ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించారు కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూదూర ప్రయాణం చేసినప్పుడు బస్ స్టేషన్లలో, రైల్వే స్టేషన్లలో కేబుల్ వైర్లతో బిగించిన ఛార్జింగ్ సాకేట్లలో మొబైల్ ఫోన్ ఛార్జింగ్ పెడితే మీ వ్యక్తిగత సమాచారం సైబర్ నేరగాళ్ల బారిన పడే ప్రమాదం ఉందని కావున మొబైల్ ఫోన్ వాడే ప్రతి ఒక్కరూ జాగ్రత్త వహించడం చాలా అవసరం అని జిల్లా కలెక్టర్ ప్రజలను కోరారు అలాగే మీ మొబైల్ ఫోన్ కు గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి ఓటిపి చెప్పండి అని అడిగితే ఒకటికి రెండు సార్లు వారు ఎవరు వారి పూర్తి వివరాలను తెలుసుకుని పక్కా సమాచారం తో మసలు కోవాలని అన్నారు మొబైల్ ఫోన్ తో అజాగ్రత్తగా ఉన్నట్లయితే మీ అకౌంట్ లో డబ్బు ఖాళీ అయ్యే ప్రమాదం ఉందని కావున జిల్లా ప్రజలు మొబైల్ ఫోన్ లో వచ్చే తప్పుడు మెస్సేజ్ లను ఒకే అని కానీ ఓ టి పి నంబర్ కానీ గుర్తు తెలియని వ్యక్తుల కు ఎట్టి పరిస్థితుల్లో చెప్పారదని జిల్లా ప్రజలను కోరారుఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ ఎల్ తిరుపతి మరియు అన్ని బ్యాంక్ ల మేనేజర్లు పాల్గొన్నారు

## అటు ప్రభుత్వం... ఇటు ప్రచారం...

# జగన్ కు భారీ టాస్క్



విజయవాడ, : ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల వాతావరణం చాలా స్పష్టంగా కనిపిస్తోంది. ఎక్కడ చూసినా ఎన్నికల సందడి కనిపిస్తోంది. అయితే ప్రచార హోరులో ప్రతిపక్షాలు మాత్రమే నిపిస్తున్నాయి. రెండు,మూడు వారాలకు ఓ సిద్ధం సభ పెడుతున్న వైఎస్ఆర్‌సీపీ .. ఈ మధ్యలో ప్రచారానికి విరామం ఇస్తోంది. బటన్ నొక్కే సభలు కూడా వరుసగా వాయిదా పడుతున్నాయి. అదే సమయంలో వైసీపీ కోసం ప్రచారం చేసే నేతలు కూడా ఎవరూ లేరు. సీఎం జగన్ ఒక్కరే పూర్తిగా ప్రచార బాధ్యతల్ని మోయాల్సి ఉంది. ఓ వైపు అధికార విధులు.. మరో వైపు టిక్కెట్ల కసరత్తు..మరో వైపు ఎన్నికల వ్యూహాలు.. ప్రచారం ఇలా మొత్తం జగన్ ఒక్కరే చూసుకోవాల్సి వస్తోంది. దీంతో ఈ ప్రభావం వైసీపీ ఎన్నికల ప్రచారంపై కనిపిస్తోంది. మరో వైపు టీడీపీ, జనసేన కూటమికి.. ప్రచార అడ్వాంటేజ్ కలిసి వస్తుంది. అభ్యర్థుల విషయంలో ఇప్పటికే.. టీడీపీ, జనసేన స్పష్టతకు వచ్చాయి. వైసీపీ ఇంకా జాబితా ప్రకటించాల్సి ఉంది. ఇప్పుడు జాబితా ప్రకటించిన తర్వాత వచ్చే తలనొప్పులను కవర్ చేసుకుంటూ.. ఎన్నికల ప్రచారం చేయడం అంత తేలిక కాదు. ప్రభుత్వ వ్యతిరేకత ఎక్కువగా ఉందని ప్రచారం జరుగుతున్న సమయంలో.. ప్రచారంలో వెనుకబడి పరిస్థితి మరింత దిగజారిపోయే ప్రమాదం ఉంది. ఈ పరిస్థితిని సీఎం జగన్ ఎలా అధిగమిస్తారో చూడాల్సి ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో జగన్ సర్కార్ సిద్ధం అంటున్నారు.. కానీ తాము ఎప్పడో సిద్ధమని విపక్షాలు ఎన్నికల బరిలోకి దిగిపోయాయి. చంద్రబాబునాయుడు పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా రా కదలిరా సభలు నిర్వహించారు. మరో ఒకటి, రెండు సభలు పెండింగ్ ఉన్నాయి. చంద్రబాబు తనయుడు నారా లోకేష్ శంఖారావం పేరుతో ఉత్తారంధ్రలోని అన్ని నియోజకవర్గాల్లో పర్యటించారు. ఉత్తరాంధ్ర జిల్లాలను టార్గెట్గా చేసుకొని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు కుటుంబం మొత్తం ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు. శంఖారావం పేరుతో చంద్రబాబు తనయుడు లోకేష్ విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలో భారీ బహిరంగ సభలు నిర్వహించగా.. తాజాగా చంద్రబాబు నాయుడు 'రా.. కదిలిరా' అంటూ శ్రీకాకుళంలో బహిరంగ సభ నిర్వహించారు. ఆయన సతీమణి భువనేశ్వరి ఉత్తరాంధ్రలోని అల్లూరి జిల్లా మన్యంలోని అరకు నుంచి నిజం గెలవాలి యాత్ర ప్రారంభం అయింది. ఆమె నాలుగు రోజులు పాటు విశాఖ మన్యం మొదలుకొని పాడేరు, అనకాపల్లి, ఎలమంచిలి, చోడవరం మీదుగా విజయనగరం జిల్లాలోని సాలూరు వరకు పర్యటిస్తున్నారు. ఈ క్రమంలో తెలుగుదేశం పార్టీ ఉత్తరాంధ్ర ఎన్నికల ప్రచారంలో ముందంజలో ఉంది. ఇప్పటివరకు అధికార వైసీపీ ఒక్క అభ్యర్థిని కూడా ఖరారు చేయలేదు. సిద్ధం సభ తర్వాత మొత్తం సైలెంట్ అయిపోయారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి సీఎం జగన్ ఒక్కరే స్టార్ క్యాంపెయినర్‌గా ఉన్నారు. ఐదేళ్ల పాలనా కాలంలో జిల్లాల పర్యటన కూడా పూర్తి చేయలేదు. బటన్ నొక్కే సభలకు హాజరయ్యారు. మధ్యలో చాలా సార్లు జిల్లాల పర్యటనలు.. గ్రామాల్లో బసలు అంటూ ప్రణాళికలు సిద్ధం చేశారు. కానీ ఏ ఒక్క కార్యక్రమాన్ని నిర్వహించలేకపోయారు. ఓ రకంగా చెప్పాలంటే.. ఐదేళ్లలో ప్రజల్లోకి వెళ్లని సీఎంగా ఆయన విమర్శలు ఎదుర్కొంటున్నారు. ఇప్పటి వరకూ జగన్ జిల్లాలకు వెళ్లింది పార్టీ నేతల ఇళ్లల్లో శుభకార్యాలకు.. బటన్ నొక్కే కార్యక్రమాలకు మాత్రమే. ఎన్నికలు దగ్గరకు రావడంతో నాలుగు ప్రాంతాల్లో నాలుగు సిద్ధం సభలు పెట్టి కార్యాచరణ ఖరారు చేయాలనుకున్నారు. మూడు చోట్ల పెట్టారు. వచ్చే నెల మూడో తేదీన మరో సభ పెడుతున్నారు. ఆ తర్వాత వారంలో ఎన్నికల షెడ్యూల్ వస్తుంది. ఆ తర్వాత మొదటి విడతలోనే ఏపీలో ఎన్నికలు జరుగుతాయి. అంటే గట్టిగా నెల రోజుల మాత్రమే సమయం ఉంటుంది. ఈ నెలలోనే పార్టీ వ్యవహారాలన్నింటినీ చూసుకోవడంతో పాటు జగన్ ప్రచారం చేయాల్సిఉంటుంది. గతంలో జగన్ తరపున ప్రచారం చేసేందుకు షర్మిలతో పాటు వైఎస్ విజయమ్మ కూడా ఉండేవారు. ఈ సారి వారు కూడా లేరు. ఈ కారణంగా ప్రచార భారం అంతా తాను ఒక్కరే మోయాల్సి ఉంది. రాష్ట్రాన్ని నాలుగు వైపుల నుంచి కమ్ముకుని ప్రచారం చేయడానికి అవసరమైన స్టార్ క్యాంపెయినర్లు టీడీపీ, జనసేన కూటమికి ఉన్నారు. రెండు పార్టీల మొదటి ఉమ్మడి సభ తాడేపల్లి గూడెంలో నిర్వహిస్తున్నారు. ఇప్పటికే సీట్ల సర్దుబాటు పూర్తయింది. తర్వాత జిల్లాలు..నియోజకవర్గాల వారీగా ప్రచారం చేయనున్నారు. టీడీపీ నుంచి చీఫ్ చంద్రబాబునాయుడు తో పాటు నారా లోకేష్ కూడా విస్తృత ప్రచారం చేస్తున్నారు. ఇక జనసేన వైపు నుంచి క్రౌడ్ పుల్లర్ పవన్ కల్యాణ్ ఎలాగూ ఉంటారు. ఈ ముగ్గురూ రాష్ట్రం మూడు దిక్కుల ప్రచారం చేస్తే.. అధికార పార్టీ ప్రచారం తేలిపోతుంది. మరో వైపు పవన్ కల్యాణ్ కోసం.. జనసేన కోసం..సినీ తారలు తరలి వస్తారు. వీరి ప్రచారంతో రాష్ట్రం మొత్తం టీడీపీ, జనసేన కూటమే కనిపిస్తూ ఉంటుంది. ఒక వేళ బీజేపీ కూటమిలోకి వస్తే.. ప్రధానమంత్రి కూడా ప్రచారానికి వస్తారు. తెలంగాణలో కేసీఆర్ వంద ప్రచార సభల్లో ప్రసంగించారు. రోజుకు మూడు, నాలుగు సభల్లో మాట్లాడారు. అయితే సీఎం జగన్ ఆ వేగం చూపించగలరా అంటే కష్టమేనని చెప్పుకోవాలి. కేసీఆర్ తో పాటు కేటీఆర్, కవిత కూడా ప్రచార బాధ్యతలు పంచుకున్నారు. పార్టీ వ్యవహారాలు చూసుకున్నారు. ఇప్పుడు అంతా ఒంటి చేత్తో సీఎం జగన్ చూసుకోవాల్సి ఉంది. స్టార్ క్యాంపెయినర్లు దూరం కావడంతో.. అనేక సమస్యలు వచ్చి పడుతున్నాయి. సినీ రంగం నుంచి కూడా ఈ సారి వైసీపీకి? మద్దతు లభించే అవకాశాలు కనిపించం లేదు. గతంలో పృధ్వీ నేతృత్వంలో ఓ టీమ్ ప్రచారం చేసింది. ఈ సారి ఆయన కూడా దూరమయ్యారు. అలీ పార్టీలో ఉన్నా.. ఆయనకు టిక్కెట్ ఇవ్వకపోతే.. ఆయన కూడా ప్రచారం చేస్తారో లేదో తెలియదు. ఇక గత ఎన్నికల్లో ప్రచారం చేసిన మోహన్ బాబు కూడా దూరమయ్యారు. ఎలా చూసినా గత ఎన్నికల్లో వైసీపీకి ఉన్న ప్రచార అడ్వాంటేజ్‌లు ఈ సారి పూర్తిగా తగ్గిపోయాయి. జగన్ ఒక్కరే ప్రచార బాధ్యతల్ని మోయాల్సి ఉంది.

## జిల్లా రేషను డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడిగా వెంకటేష్



పెద్దపల్లి : జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా బండారి వెంకటేష్ నాల్గవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యా రు. జిల్లా కేంద్రంలో జరిగిన కార్యవర్గ సమావేశం లో జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా మద్దెల నర్సయ్య ను ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ మాట్లాడుతూ, రేషను డీలర్ల సమస్యల పరిష్కారానికి తనవంతు సహకార మందిస్తానని అన్నారు. ప్రభుత్వం నుండి లభించాల్సిన డిమాండ్ల సాధనకు ముందుండి నడిపిస్తానని భరోసా కల్పించారు. తన నియామకానికి సహకరించిన మండల అధ్యక్ష, కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలిపారు.

## సోనియాగాంధీ రేవంత్ రెడ్డి శ్రీధర్ బాబు చిత్రపటాలకు పాలాభిషేకం



కమాన్ పూర్ ఫిబ్రవరి 29. కాంగ్రెస్ పార్టీ అధినేత్రి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దుదిల్ల శ్రీధర్ బాబు ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క చిత్రపటాలకు రామగిరి మండలం సెంటినరీ కాలనీలో పాలాభిషేకం గురువారం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇచ్చిన ప్రకారం మరో రెండు ఇలాంటి పథకాలను అమలు శ్రీకారం చుట్టి 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు మరియు 500 రూపాయలకే గ్యాస్ కనెక్షన్ ప్రారంభించడంతో కాంగ్రెస్ పార్టీ సెమినార్ కాలనీ టౌన్ అధ్యక్షురాలు పబ్బతి రాధారెడ్డి ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. సందర్భంగా రామగిరి ఎంపీపీ ఆర్ దేవక్క కొమురయ్య గౌడ్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... పేద ప్రజలకు అండగా ఉండేందుకే మేనిఫెస్టో కమిటీ చైర్మన్ దుదిల్ల శ్రీధర్ బాబు పథకాలను రూపొందించడం జరిగిందని అన్నారు. కాగా సిలిండర్ ధర 500 తగ్గించడంతో మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలైన బిజెపి టిఆర్ఎస్ ప్రభుత్వాలతో ధరలు కొండెక్కి కూర్చున్నాయని పేద ప్రజలకు న్యాయం చేసేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం తగ్గించడం జరిగిందని అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను టిఆర్ఎస్ ప్రభుత్వం తీసివేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గంట వెంకటర మణారెడ్డి బీసీ సెల్అధ్యక్షుడు బండారి సదానందం ప్రచార కమిటీ చైర్మన్ ముత్యాల శ్రీనివాస్, ఎంపీటీసీలు కోప్పుల గణపతి ఎస్సీ సెల్ అధ్యక్షుడు సండే పోషం నాయకులు తీగల సమ్మయ్య మోత్కూరి నవీన్ మురళీకృష్ణ శ్రీధర్ వీణ ఆర్చి త్రీ ఉపాధ్యక్షుడు కోట రవీందర్ రెడ్డి ఆరెల్లి విజయ టేక్కోర్ల స్వరూప శ్రీరాముల వనిత తరంగిణి తదితరులు పాల్గొన్నారు.

## టిప్పర్ ఢీకొని ఇద్దరికి తీవ్రగాయాలు

హైదరాబాద్: తారామతి బారదారి సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది. ఒక టిప్పర్ టు వీలర్ పైకి దూసుకెళ్ళింది. దాంతో టూవీలర్ పై ప్రయాణం చేస్తున్న ఇద్దరికీ తీవ్ర గాయాలు అయ్యాయి. వారి పరిస్థితి విషమంగా మారింది. గాయపడ్డ వారిలో మహిళా గర్భవతి. హాస్పిటల్ కి తరలించిన స్థానికులు మిస్ క్యారీ అయినట్లు సమాచారం. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## బీఆర్ఎస్ కౌన్సిలర్ల లో నిస్తేజం

వేములవాడ: రాజన్న సిరిసిల్ల జిల్లా మరో ఏడాదిలో ముగియనున్న మున్సిపల్ వైస్ చైర్మన్ అవిశ్వాసంతో వేములవాడలో రాజకీయాలు వేడెక్కుతున్నాయి. వ్యక్తిగత కారణాలతో వేములవాడ మున్సిపల్ వైస్ చైర్మన్ మధు రాజేందర్ తన పదవికి రాజీనామా చేయడంతో ఖాళీ ఏర్పడింది. వైస్ చైర్మన్ ఎన్నిక కోసం ఫిబ్రవరి 12 ఎన్నిక నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ ప్రకటించిన కూడా, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఎక్సెఫిషియో మెంబర్ గా ఓటు వేయాల్సి ఉండగా, ఆ సమయంలో అసెంబ్లీ సమావేశాలు జరుగుతుండంతో వైస్ చైర్మన్ ఎన్నిక వాయిదా పడింది. అప్పటినుండి ఎలాగైనా కాంగ్రెస్ పార్టీ వైస్ చైర్మన్ పదవిని కైవసం చేసుకోవాలని వేగంగా పావులు కదుపు తున్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీకి ఒక్క కౌన్సిలర్ ఉండగా, బి ఆర్ ఎస్, బిజెపి నుండి కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో చేరడం, కాంగ్రెస్ పార్టీ బలం అరుకు చేరింది. కాగా, వైస్ చైర్మన్ ఎన్నిక ను మాజీ మంత్రి కేటీఆర్ పట్టించుకోకపోవడం, జిల్లా అధ్యక్షులు విప్ జారీ చేసి చేతులు దులుపుకోవడంతో, ఆ పార్టీ కౌన్సిలర్ల లో నిరాశ నెలకొంది. వేములవాడ మున్సిపల్ కౌన్సిలర్లు 28 మందిలో బిఅర్ఎస్ 16 మంది, బీజెపీ 06, కాంగ్రెస్ 01.ఇండిపెండెంట్ లు 05 గురు ఉండగా, వైస్ చైర్మన్ పదవి కోసం బి అర్ ఎస్ నుండి మారం కుమార్, కాంగ్రెస్ నుండి బింగి మహేష్ లు పోటీ లో వుండడంతో, మెజార్టీ కౌన్సిలర్లు కాంగ్రెస్ కౌన్సిలర్ మహేష్ వైపే మొగ్గు చూపుతున్నారు.

# ప్రభాస్ పవర్ఫుల్ లైనప్ మూడేళ్ళలో 6 సినిమాలు




నెంబర్ వన్ పాన్ ఇండియా స్టార్ గా చక్రం తిప్పుతున్న ప్రభాస్ ప్రస్తుతం పవర్ఫుల్ సినిమాలతో సిద్ధమవుతున్నాడు. గతంలో ఎప్పుడూ లేనంత బిజీగా షూటింగ్స్ లో పాల్గొంటున్న ప్రభాస్ తో ఇప్పుడు సినిమా చేయాలని అనుకునే వారికి డేట్స్ అంత త్వరగా దొరికే అవకాశం ఉండకపోవచ్చు. ఎందుకంటే ప్రభాస్ మూడేళ్ల వరకు బిజీగా ఉండేలా సినిమాలను సెట్ చేసుకున్నాడు.దాదాపు 6 సినిమాలు ఇప్పుడు లైన్ లో ఉన్నాయి. మరికొన్ని చర్చల దశలో ఉండగా వాటిపై కూడా త్వరలోనే క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. ఇక ప్రస్తుతం ప్రభాస్ లైన్ లో పెట్టిన సినిమాల వివరాల్లోకి వెళితే.. నెక్స్ట్ అయితే కల్కి మొదటి భాగం రాబోతోంది. మహానటి ఫేమ్ నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాను వైజయంతి మూవీస్ 500 కోట్ల భారీ బడ్జెట్ తో నిర్మిస్తోంది. ఈ సినిమా పాన్ వరల్డ్ రేంజ్ లో విడుదల చేయాలని అనుకుంటున్నారు. ఈసారి ప్రపంచం మొత్తం చూసేలా.. ఇక లిస్టులో మారుతీ దర్శకత్వంలో రాజాసాబ్ అనే సినిమా కూడా ఉంది. ఈ సినిమా సైలెంట్ గా షూటింగ్ స్టార్ట్ చేసుకున్న విషయం తెలిసిందే. ఇదే ఏడాది చివర్లో విడుదల చేయాలని ఆలోచనతో ఉన్నారు. రాజాసాబ్ సినిమా కామెడీ హారర్ బ్యాక్ డ్రాప్ లో రాబోతోంది. ఇక ఆ తరువాత రాబోయే స్పిరిట్ పై అంచనాలు ఇప్పటికే ఒక రేంజ్ లో ఉన్నయి. యానిమల్ సినిమాతో వండర్స్ క్రియేట్ చేసిన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తెరపైకి తీసుకురాబోతున్న ఈ సినిమాలో ప్రభాస్ పవర్ఫుల్ పోలీస్ ఆఫీసర్ గా కనిపించబోతున్నాడు. మొదటిసారి పోలీస్ పాత్రలో ఏ విధంగా కనిపిస్తాడా అని ఫ్యాన్స్ అందరూ కూడా ఎంతో ఆతృతగా ఎదురుచూస్తూ ఉన్నారు. ఇక సలార్ సెకండ్ పార్ట్ షూటింగ్ కూడా త్వరలోనే మొదలవుతుంది అని ఆ మధ్య కొన్ని గాసిప్స్ అయితే వచ్చాయి. ఈ ప్రాజెక్టును ప్రభాస్ వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఆలోచనతో ఉన్నాడు. కృతి శెట్టి అందుకు ఒప్పేసుకుందా..? దర్శకుడు ప్రశాంత్ నీల్ ఇప్పటికే సెకండ్ పార్ట్ కు సంబంధించిన కొన్ని ఎపిసోడ్స్ కూడా షూట్ చేశాడు. అలాగే సీతారామం దర్శకుడు హను రాఘవపూడి తో కూడా ప్రభాస్ ఒక సినిమా చేస్తున్నాడు. ఈ ప్రాజెక్టుపై అఫీషియల్ గా క్లారిటీ ఇవ్వకపోయినప్పటికీ బ్యాగ్రౌండ్ లో మాత్రం వర్క్ జరుగుతూనే ఉంది. మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ సినిమా వార్ బ్యాక్ డ్రాప్ లో లవ్ స్టోరీగా తెరపైకి రానుంది. మరోవైపు కల్కి 2898 పార్ట్ 2 కూడా రానుంది. ఫస్ట్ పార్ట్ విడుదలైన తరువాత మిగతా సినిమాలతో బిజీ కాబోతున్న ప్రభాస్ ఏడాది అనంతరం రెండో భాగంకు సంబంధించిన షూటింగ్ ను పూర్తి చేయనున్నాడు. ఈ విధంగా ప్రభాస్ వచ్చే మూడేళ్ళ వరకు మొత్తంగా ప్రస్తుతానికి ఆరు సినిమాలను లైన్లో పెట్టాడు. మరి ఈ సినిమాలు అనుకున్న సమయానికి పూర్తవుతాయో లేదో

# కృతి శెట్టి అందుకు ఒప్పేసుకుందా..?



ఉప్పెన భామ కృతి శెట్టి ఫస్ట్ సినిమాతో ఎలాగైతే సూపర్ క్రేజ్ తెచ్చుకుందో అదే ఫాం తో ఒక అరడజను సినిమాల దాకా చేసింది. ఆ తర్వాత అనూహ్యంగా అమ్మడికి బ్యాడ్ లక్ వెంటాడింది. చేస్తున్న సినిమాలన్నీ ఫ్లాప్ అవుతుండటంతో కృతి శెట్టికి ఆఫర్లు తగ్గాయి. రామ్ తో చేసిన ది వారియర్ ఇచ్చిన షాక్ తో కృతి శెట్టికి మరో ఆఫర్ కూడా లేకుండా పోయింది. అయితే ప్రస్తుతం శర్వానంద్ 35వ సినిమాలో ఛాన్స్ అందుకుంది కృతి శెట్టి. ఈ సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తుంది ప్రభాస్ పవర్ఫుల్ లైనప్.. మూడేళ్ళలో 6 సినిమాలు శ్రీరాం ఆదిత్య దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ కొంత భాగం ఫారిన్ లో జరుపుకున్నారని తెలుస్తుంది. ఈ సినిమాలో నాలుగేళ్ల బాబు ఇంపార్టెంట్ రోల్ లో నటిస్తున్నాడని తెలుస్తుంది. శ్రీరాం ఆదిత్య తనయుడు ఆ పాత్రలో నటిస్తున్నారట. అందుకే ఈ సినిమాకు అని లేదా మనమే అనే టైటిల్స్ పరిశీలనలో ఉన్నట్టు తెలుస్తుంది. ఇదిలా ఉంటే ఈ సినిమాలో కృతి శెట్టి రొమాంటిక్ రోల్ చేసిందని తెలుస్తుంది. సినిమాలో అమ్మడు లిప్ లాక్ కూడా ఇచ్చిందని టాక్. అవకాశాలు తగ్గుతున్నాయి అనుకున్న టైం లో హీరోయిన్స్ గేరు మార్చక తప్పదు. ఈ క్రమంలో కృతి శెట్టి కూడా ఈమధ్య గ్లామర్ ఫోటో షూట్స్ తో ఫాలోవర్స్ ని అలరిస్తుంది. అది చాలదు అన్నట్టు ఇప్పుడు సినిమాల్లో గ్లామర్ రోల్స్, లిప్ లాక్స్ కి రెడీ అంటుందట. అందులో భాగంగా చేతిలో ఉన్న శర్వానంద్ సినిమాలో కూడా కృతి శెట్టి లిప్ లాక్ ఇచ్చిందని టాక్. . ఈసారి ప్రపంచం మొత్తం చూసేలా.. హీరోయిన్స్ అంతా కూడా ఎవరికి వారు కొన్ని హద్దులు పెట్టుకుంటారు. వాటిని దాటే రిస్క్ చేయరు. కానీ కొంతమంది మాత్రం అవకాశాలు సన్నగిల్లుతున్నాయ్ అనిపించినప్పుడు కాస్త గ్లామర్ డోస్ పెంచుతారు. కృతి శెట్టి కూడా అవకాశాల కోసం ఇన్నాళ్లు పెట్టుకున్న కండీషన్స్ కొన్నిటిని సడలిస్తుందని తెలుస్తుంది. కథల ఎంపిక వల్లనో లేదా అమ్మడి బ్యాడ్ లక్ వల్లో తెలియదు కానీ మొదటి 3 సినిమాలు హిట్ కొట్టిన కృతి శెట్టి ఆ తర్వాత హిట్ సినిమా కోసం యుద్ధం చేస్తుంది. మరి శర్వాతో చేస్తున్న ఈ సినిమా ఆమెను హిట్ ట్రాక్ లో పడేస్తుందా లేదా అన్నది చూడాలి

# ౯౦౦ కోట్ల వసూళ్ల కథని వదిలేసిన రాజమౌళి




ఆ విశేషాలు ఏంటో విజయేంద్ర ప్రసాద్ మాటల్లోనే 'నేను బజరంగీ భాయిజాన్ స్క్రిప్ట్ ని రాజమౌళికి చెప్పాలనుకున్నాప్పుడు అతను కన్నీళ్లు పెట్టుకున్నాడు. సల్మాన్ ఖాన్ కథానాయకుడిగా కబీర్ ఖాన్ తెరెక్కించిన 'భజరంగ్ భాయిజాన్' సినిమా ఎంత పెద్ద విజయం సాధించిందో తెలిసిందే. ఏడేళ్ల క్రితం రిలీజ్ అయిన సినిమా అప్పట్లోనే 900 కోట్లకు పైగా వసూళ్లను సాధించి సల్మాన్ కెరీర్ లో భారీ వసూళ్ల చిత్రంగా రికార్డు సృష్టించింది. మరి ఈ సినిమా కథ అందించింది తెలుగు స్టార్ రైటర్ విజయేంద్ర ప్రసాద్ అన్న సంగతి అందరికీ తెలిసిందే. సరిగ్గా అదే సమయంలో 'బాహుబలి' కథ కూడా ఆయనే అందించారు. ఈ రెండు సినిమాలు (బాహుబలి ది బిగినింగ్) ఒకే ఏడాది ఒకే నెలలో రిలీజ్ అయి సంచలనం సృష్టించా యి. మల్టీప్లెక్స్ ల్లో రెండు అన్న రేంజ్ లో పోటీ కనిపించింది. కానీ అంతిమంగా బాహుబలిలే పై చేయి అయిందనుకోండి. అయితే భజిరంగ్ భాయిజాన్ కథని రాజమౌళి రిజెక్ట్ చేయడంతో బాలీవుడ్ కి వెళ్లింది. అవును ఈ మాట స్వయంగా విజయేంద్ర ప్రసాద్ చెప్పారు. సల్మాన్ ఖాన్‌కి కథ చెప్పడానికి ముందు విజయేంద్ర ప్రసాద్ రాజమౌళిని సంప్రదించి కథ కావాలా? అని అడిగారుట. ఆ విశేషాలు ఏంటో విజయేంద్ర ప్రసాద్ మాటల్లోనే 'నేను బజరంగీ భాయిజాన్ స్క్రిప్ట్ ని రాజమౌళికి చెప్పాలనుకున్నాప్పుడు అతను కన్నీళ్లు పెట్టుకున్నాడు. కథని ఉ అని అంటే అతను మరొకరికి ఇవ్వమని చెప్పాడు. తర్వాత బజరంగీ భాయిజాన్ విడుదలైనప్పుడు రాజమౌళి నా దగ్గరకు వచ్చి 'నువ్వు నన్ను తప్పు సమయంలో అడిగావు. ప్రభాస్ పవర్ఫుల్ లైనప్.. మూడేళ్ళలో 6 సినిమాలు అప్పుడు 'బాహుబలి' క్లైమాక్స్ షూటింగ్ విషయంలో చాలా టెన్షన్ లో ఉన్నాను. కాబట్టి తొందరపడి నో చెప్పాను. మీరు నన్ను కేవలం 10 రోజుల ముందు లేదా 10 రోజుల తర్వాత అడిగి ఉంటే నేను ఆ కథ తీసుకునేవాడిని అన్నాడు' అని తెలిపారు. కొన్ని కథలు కొందరికే రాసి పెట్టి ఉంటాయి. అలా కబీర్ ఖాన్-విజయేంద్ర ప్రసాద్ కాంబినేషన్ కుదిరింది. ప్రస్తుతం 'భజరంగ్ భాయిజాన్' సీక్వెల్ కూడా రెడీ అవు తోంది. దీనికి విజయేంద్ర ప్రసాద్ యధావిధిగా కథ అందిస్తున్నారు.

# ఆపరేషన్ వాలంటైన్.. ప్రభవించే రవిరాజువే




ఆపరేషన్ వాలంటైన్ సినిమా మీద కూడా ఎక్స్ పెక్టేషన్స్ ఎక్కువగానే ఉన్నాయి. ఇదిలా ఉంటే తాజాగా ఈ సినిమా నుంచి ఇంకో సాంగ్ ని రిలీజ్ చేశారు. మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా శక్తి ప్రతాప్ సింగ్ దర్శకత్వంలో తెరకెక్కిన మూవీ ఆపరేషన్ వాలంటైన్ మూవీ. ఈ సినిమా తెలుగులోనే కాకుండా హిందీలో కూడా మార్చి 1న ప్రేక్షకుల ముందుకి రాబోతోంది. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ బ్యాక్ డ్రాప్ లో తెలుగులో వస్తోన్న మొదటి సినిమా ఇదే కావడం విశేషం. మొదట్లోనే సినిమాపై పాజిటివ్ వైబ్రేషన్స్ క్రియేట్ అయ్యాయి. ఈ సినిమాలో వరుణ్ తేజ్ కి జోడీగా మానుషీ చిల్లర్ నటిస్తోంది. పుల్వామా ఘటన తర్వాత జరిగిన పాకిస్థాన్ పై చేసిన ఎయిర్ స్ట్రైక్ బ్యాక్ డ్రాప్ లో ఈ మూవీ కథ ఉండబోతోంది. మిక్కీ జె మియర్ సినిమాకి సంగీతం అందించాడు. సోనీ పిక్చర్స్ తో కలిపి సందీప్ ముద్దా ఈ సినిమాని నిర్మించారు. తెలుగు, హిందీ భాషలలో సినిమా థియేటర్స్ లోకి రాబోతోంది. ఇప్పటికే వచ్చిన ట్రైలర్ కి మంచి పాజిటివ్ టాక్ వచ్చింది. ప్రభాస్ పవర్ఫుల్ లైనప్.. మూడేళ్ళలో 6 సినిమాలు ఆపరేషన్ వాలంటైన్ సినిమా మీద కూడా ఎక్స్ పెక్టేషన్స్ ఎక్కువగానే ఉన్నాయి. ఇదిలా ఉంటే తాజాగా ఈ సినిమా నుంచి ఇంకో సాంగ్ ని రిలీజ్ చేశారు. ప్రభవించే రవిరాజువే.. అంటూ సాగే ఈ సాంగ్ వరుణ్ తేజ్ క్యారెక్టర్ ఎలివేట్ చేసే విధంగా ఉంది. ఈ పాటని రామజోగయ్య శాస్త్రీ రాయగా అనురాగ్ కశ్యప్ ఆలపించారు. సాంగ్ మంచి ఉత్తేజకరంగా ఉండటం విశేషం. ఈ సాంగ్ కి యుట్యూబ్ లో మంచి రెస్పాన్స్ వస్తోంది. తెలుగులో హీరోయిక్ ఎలివేషన్, దేశభక్తి సాంగ్స్ బాగా క్లిక్ అవుతాయి. అలాగే ఈ సాంగ్ కి కూడా స్పందన వస్తోంది. మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ కి సరిపోయే పెర్ఫెక్ట్ స్టోరీగానే ఆపరేషన్ వాలంటైన్ ఉండబోతోందని తెలుస్తోంది. గని, గాండీవదారి అర్జున సినిమాలు డిజాస్టర్ కావడంతో ఈ సినిమాతో కచ్చితంగా సక్సెస్ అందుకోవాలని వరుణ్ తేజ్ అనుకుంటున్నారు. దృశ్యం.. ఈసారి ప్రపంచం మొత్తం చూసేలా.. ఈ మూవీ హిట్ అయితే హిందీలో కూడా వరుణ్ తేజ్ కి మంచి మార్కెట్ క్రియేట్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇలాంటి కథలని నార్త్ ఇండియన్ ఆడియన్స్ బాగానే ఆదరిస్తారు. రియలిస్టిక్ సంఘటనల స్ఫూర్తితో తెరకెక్కిన ఈ మూవీ ఫలితం ఎలా ఉండబోతోంది తెలియాలంటే మరొక్క రోజు వెయిట్ చేయాల్సిందే. ఇక ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద 17 కోట్ల వరకు ప్రీ రిలీజ్ బిజినెస్ చేసింది. అంటే 18 కోట్ల షేర్ కలెక్షన్స్ అందుకుంటేనే హిట్టయినట్లు లెక్క. పోటీగా ప్రస్తుతం పెద్ద సినిమాలు ఏమి లేవు కాబట్టి ఏమాత్రం పాజిటివ్ టాక్ వచ్చినా సాలీడ్ కలెక్షన్లు వచ్చే అవకాశం ఉంది

# సౌత్ మార్కెట్ కోసం జాన్వి మాస్టర్ ప్లాన్..?



దేవర రిలీజ్ అవ్వకుండానే చరణ్ బుచ్చి బాబు కాంబినేషన్ లో వస్తున్న సినిమాలో కూడా జాన్వి ఛాన్స్ అందుకుందని తెలుస్తుంది. శ్రీదేవి తనయ జాన్వి కపూర్ సౌత్ మార్కెట్ మీద పూర్తి ఫోకస్ చేస్తుంది. బాలీవుడ్ లో వరుస సినిమాలు చేస్తున్న అమ్మడు తెలుగులో ఎన్.టి.ఆర్ తో దేవర సినిమాకు సైన్ చేసిన విషయం తెలిసిందే. కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో జాన్వి పాత్ర కూడా ఆడియన్స్ ని అలరిస్తుందని అంటున్నారు. దేవర రిలీజ్ అవ్వకుండానే చరణ్ బుచ్చి బాబు కాంబినేషన్ లో వస్తున్న సినిమాలో కూడా జాన్వి ఛాన్స్ అందుకుందని తెలుస్తుంది. మైత్రి మూవీ మేకర్స్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న 16 వ సినిమాలో కూడా జాన్వి నటించడం ఆ సినిమాతో ఆమెకు ఆమెతో ఆ సినిమాకు ప్లస్ అవుతుందని చెప్పొచ్చు. ఇక ఈ సినిమాలతో పాటుగా సౌత్ ఆడియన్స్ ని మరింత ఆకట్టుకునేందుకు సోలో ప్రయత్నాలు చేస్తుంది జాన్వి కపూర్. సౌత్ సినిమాల్లో కమర్షియల్ సినిమాలతో పాటుగా ఫిమేల్ సెంట్రిక్ సినిమాలకు డిమాండ్ ఉంటుంది. అందుకే జాన్వి కూడా అలాంటి ఒక ప్రయోగాన్ని చేయాలని చూస్తుందట. ప్రభాస్ పవర్ఫుల్ లైనప్.. మూడేళ్ళలో 6 సినిమాలు కేవలం కమర్షియల్ సినిమాల్లో నటించినంత మాత్రాన స్టార్ క్రేజ్ వస్తుందని చెప్పడం కష్టం. కెరీర్ కొన్నాళ్లు సక్సెస్ ఫుల్ గా కొనసాగించాలంటే డిఫరెంట్ అటెంప్ట్ చేయాల్సి ఉంటుంది. అందుకే జాన్వి కపూర్ కూడా లేడీ ఓరియెంటెడ్ సినిమాలతో అలరించాలని చూస్తుంది. తన మేనేజర్ కి సౌత్ నుంచి ముఖ్యంగా తెలుగు నుంచి కథానాయికా ప్రాధాన్యత ఉన్న కథలు వచ్చినా సరే తాను చేస్తానని చెప్పిస్తుందట. తెలుగులో శ్రీదేవి తన అభినయంతో స్టార్ రేంజ్ తెచ్చుకున్నారు. ఆమె పంథాలోనే జాన్వి కపూర్ అలాంటి ప్రయోగాలే చేయాలని చూస్తుంది. జాన్వి అలాంటి అటెంప్ట్ చేస్తే ఆమె సౌత్ కెరీర్ కి మంచి మైలేజ్ వచ్చే అవకాశం ఉంటుంది. జాన్వి కపూర్ దేవర, ఆర్సీ 16 సినిమాలతో పాటుగా ఫిమేల్ సెంట్రిక్ సినిమాలకు కూడా ఓకే అనేస్తుంది.

# ఒంగోల్లో జరగబోవు సిద్ధం సభను విజయవంతం చేద్దాము

## టీటీడీ చైర్మెన్, ఎమ్మెల్యే భూమన పిలుపు

### ఒంగోలు సిద్ధంకు తిరుపతి నుండి 15వేల మంది వెలదాం ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్






తిరుపతి నగరం: టీటీడీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి అధ్యక్షతన, తిరుపతి అసెంబ్లీ నియోజక వర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్ రెడ్డి పర్యవేక్షణలో గురువారం సాయంత్రం తిరుపతిలోని ఎస్.ఆర్ కన్వెన్షన్ హాల్లో ఈ నెల 10వ తేది ఒంగొల్లో జరగబోవు సిద్ధం సభను విజయవంతం చేయాలనే సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిద్ధం పోస్టర్లను ఆవిష్కరించి, పార్టీ శ్రేణులకు దిశానిర్ధేశం చేసిన భూమన కరుణాకర రెడ్డి, భూమన అభినయ్ రెడ్డి. ఈ కార్యక్రమంలో తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ డాక్టర్ శిరీష, డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ, తిరుపతి నగర వైసిపి అధ్యక్షులు పాలగిరి ప్రతాప్ రెడ్డి, కార్పొరేటర్లు, వివిధ విభాగాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూమన కరుణాకర రెడ్డి మాట్లాడుతూ భీమిలి, పశ్చిమ గోదావరి, అనంతపురం ప్రాంతాల్లో మూడు సిద్ధం సభలు బ్రహ్మాండంగా జరిగాయని, ప్రత్యేకించి రాప్తాడు సభ దేశంలోనే అతి పెద్ద బహిరంగ సభగా చరిత్ర కెక్కిందని, ఒంగోలులో జరగనున్న సిద్ధం సభను 14 నుంచి 15 లక్షల మందితో నిర్వహించే లక్ష్యంతో ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు.మొదట జరిగిన సిద్ధం సభకే తెలుగుదేశం వాళ్ల గుండెలు అదిరిపోయయన్నారు. జగనన్న మినహా ప్రపంచంలోనే మరే నాయకులు కూడా మూడున్నర లక్షల కోట్ల రూపాయలు నేరుగా పంచిన నాయకులు లేరని, అందువల్లే మన పార్టీకి ప్రజల్లో విశేష ఆదరణ లభిస్తోందన్నారు. ఈ రోజు ఎన్నికలు జరిగినా మనకు 142 నుంచి 144 స్థానాలు వస్తాయని సర్వేలన్నీ స్పష్టం చేస్తున్నాయని, వంద శాతం మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి అవుతారని విశ్వాసం వ్యక్తం చేసారు. తిరుపతి అభివృద్ధి గురించే ఇప్పుడు దేశమంతా చర్చ జరుగుతోందన్నారు. టీటీడీలో పనిచేస్తున్న అన్ని స్థాయిల ఉద్యోగులు సంతోషంతో మునిగి తేలేలా పాలక మండలిలో నిర్ణయాలు తీసుకున్నామని, విశ్రాంత ఉద్యోగులతో సహా 7,500 మందికి సొంతింటి కల నేరవేర్చామని, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సహా 21వేల మందికి కనీసం 5 వేల రూపాయలకు తగ్గకుండా జీతాలు పెంచామని గుర్తు చేసారు. తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి మాట్లాడుతూ జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రి చేసేందుకు సిద్ధంగా వుండాలని, ఒంగోల్ సిద్ధం సభకు తిరుపతి నుంచి 15 వేల మందికి తగ్గకుండా వెళ్దామన్నారు. సుమారు 250 నుంచి 260 బస్సులు తిరుపతి నుంచి బయలు దేరేందుకు సిద్ధంగా ఉంటాయన్నారు. ఇక అభివృద్ధిలో తిరుపతి రూపురేఖలు మార్చేశామని, ఇప్పటికే నేను సుమారు 270 సంఘాలను కలిశానని, జగనన్న పాలనలో ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరిందని, మంచి మెజారిటీతో మనం గెలుస్తామని, ఎలాంటి పొరబాట్లు చేయకుండా, చివరి దాకా చిత్తశుద్ధితో పని చేయడమే మన పని అని భూమన అభినయ్ రెడ్డి అన్నారు

# గిరిజనులకు పెద్దపీట వేసింది కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం..

### రాష్ట్రపతిగా గిరిజనబిడ్డ, సమ్మక్క సారలమ్మల పేరిట జాతీయ యూనివర్సిటీ ఏర్పాటు చేసినం సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు.



ములుగు ఫిబ్రవరి 29 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): ములుగులో బిజెపి ఆధ్వర్యంలో విజయసంకల్ప యాత్ర లో భాగంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో అట్టడుగు వర్గాలకు అన్నిరంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత కేంద్రంలోని ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వమేనని, రాష్ట్రపతిగా గిరిజనబిడ్డకు ప్రాధాన్యతనివ్వడం గర్వకారణమని బీజేపీ నేత, సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు స్పష్టం చేశారు. పేద గిరిజన బిడ్డలకు న్యాయం జరగాలంటే మరోసారి కేంద్రంలో మోదీ సర్కారు రావాలని పిలుపునిచ్చారు. బీజేపీ విజయ సంకల్ప యాత్ర గురువారం ములుగు మండలం మల్లంపల్లి నుంచి ప్రారంభమై గట్టమ్మతల్లికి మొక్కులు చెల్లించుకున్న నేతలు బీజేపీ జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం ఆధ్వర్యంలో ములుగులో కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేశారు. బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు గరికపాటి మోహన్ రావు, యాత్ర ఇన్‌చార్జి మార్తినేని ధర్మారావులతో కలిసి ఎమ్మెల్యే హరీష్‌బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వనదేవతలు సమ్మక్క, సారలమ్మల పేరుతో జాతీయ గిరిజన విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసి రూ.900ల కోట్లు కేటాయించడం గర్వకారణమన్నారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి తరగతులు ప్రారంభమవుతాయని, వెయ్యి మంది గిరిజన బిడ్డలు ఉన్నత విద్య చదివే అవకాశం ఉందన్నారు. జాతీయ గిరిజన విశ్వవిద్యాలయంకు పార్లమెంటు ఎన్నికల అనంతరం ప్రధానమంత్రి శంకుస్థాపన చేస్తారని వెల్లడించారు. భారత్? ను ప్రపంచంలో నెంబర్ వన్‌గా నిలిపే బలమైన నాయకుడు ప్రధాని మోదీ మాత్రమేనని, అలాంటి నేతను మళ్లీ మూడోసారి నిలబెట్టుకొని బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విజయ్ సంకల్ప్ యాత్ర సహ ఇన్‌చార్జి చాడ శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం, అసెంబ్లీ ఇన్‌చార్జి పి.నరోత్తంరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అజ్మీర కృష్ణ వేణి నాయక్, బీజేపీ ఎస్టీమోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నగరపు రమేష్, అల్లె శోభన్, భూక్య జవహర్ లాల్, గాదం కుమార్, జినుకల కృష్ణాకర్ రావు, చల్లూరి మహేందర్ పైడాకుల మల్లేష్, మద్దినేని తేజరాజు యాదవ్, మల్లెల రాంబాబు, గాడి శేఖర్, జాడి వెంకట్,పోల్సాని సునీల్ రావు,శేఖర్, సత్యం, సతీష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

## కలెక్టర్ జితేష్ వి.పాటిల్



కామారెడ్డి, ఫిబ్రవరి 29, (విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి): ఇంటర్మీడియట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తనిఖీ చేశారు. పరీక్షకు హాజరైన విద్యార్థుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్ష కేంద్రంలో ఏర్పాటుచేసిన మౌలిక వసతులపై సంతృప్తిని వ్యక్తం చేశారు. మాల్ ప్రాక్టీస్ జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హేమచంద్ర, ఎమ్మార్వో మహేందర్, అధికారులు పాల్గొన్నారు

# బిజెపి విజయసంకల్ప యాత్రను విజయవంతం చేయండి

## కిసాన్ మోర్చా జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి

కామారెడ్డి, ఫిబ్రవరి 29, (విజన్ ఆంధ్రజిల్లా ప్రతినిధి): కామారెడ్డి జిల్లా కేంద్రంలో శుక్రవారం జరిగే బిజెపి విజయ సంకల్పయాత్ర లో జిల్లా బిజెపి నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు గోల్కొండ శ్రీనివాసరెడ్డి కోరారు.గురువారం భిక్కనూర్ మండల నాయకులు విలేకరులతో మాట్లాడుతూ జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా శుక్రవారం రోజున కామారెడ్డి జిల్లాలో విజయసంకల్ప (బస్సు) యాత్రను నిర్వహిస్తారని ఈ కార్యక్రమాన్ని గర్గుల్ గ్రామం నుండి కామారెడ్డి JPNచౌరస్తా వరకు బైక్ ర్యాలీ అనంతరం JPN చౌరస్తాలో బహిరంగ సమావేశం ఉంటుందని. కామారెడ్డి జిల్లాలో బిజెపి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి గెలిచిన మొదటి బహిరంగ సమావేశాన్ని కామారెడ్డి జిల్లా కార్యకర్తలు ప్రజలు ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని. బిజెపి నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు గోల్కొండ శ్రీనివాస్ రెడ్డి, భిక్కనూర్ మండల ప్రధాన కార్యదర్శి వల్లకొండ రవీందర్ రెడ్డి, భిక్కనూర్ మండలం ఉపాధ్యక్షుడు అరిగే నర్సింలు, భిక్కనూర్ మండల కార్యవర్గ సభ్యులు నాగర్తి నరేందర్ రెడ్డి, భిక్కనూర్ ఉపాధ్యక్షుడు గంధం రాజు,భిక్కనూర్ ఓబిసి మండల అధ్యక్షుడు ఉప్పరి రమేష్ పాల్గొన్నారు.

# రైతులు వ్యవసాయంతో పాటు చేపల పెంపకం చేపట్టి అధిక లాభాలు ఆర్జించవచ్చు

## కలెక్టర్ అజితేష్ వి.పాటిల్



కామారెడ్డి, ఫిబ్రవరి 29, (విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి): రైతులు వ్యవసాయంతో పాటు చేపల పెంపకం చేపట్టి లాభాలు సాధించాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. రామారెడ్డి మండలం పోసానిపేటలో మహిళా రైతులక్ష్మి తన పొలంలో ఫిష్ పాండ్ ఏర్పాటుచేసి చేపల పెంపకం చేపట్టారు. ఫిష్ ఫండ్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడారు. రైతులు వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాలైన పాడి పశువులు, చేపల పెంపకం చేపట్టి ఆదాయాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. మహిళలు ఆర్థిక పరిపుష్టిని సాధించాలని కోరారు. రైతులక్ష్మి చేపల పెంపకానికి పెట్టిన పెట్టుబడి వివరాలు, వచ్చిన ఆదాయం వివరాలను తెలియజేశారు. చేపల పెంపకంలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో డిఆర్డిఓ చందర్, ఎంపీడీవో సవిత రెడ్డి, డిపిఎం రమేష్ బాబు, ఏపీఎం ప్రసన్నకుమార్, సమన్వయకర్తలు దుర్గా దాస్, ప్రతాప్, భూమేష్, వివో ఏలు పాల్గొన్నారు.

# అభివృద్ధికి కృషి చేసింది సర్పంచులే

## ఎంపీపీ కొత్త వినిత శ్రీనివాస్ రెడ్డి...



చిగురుమామిడి, ఫిబ్రవరి 29(విజన్ ఆంధ్ర): ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులకు పదవీ విరమణ ఉండదని ఎంపీపీ కొత్త వినిత శ్రీనివాస్ రెడ్డి అన్నారు.చిగురుమామిడి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం 2019-2024 వరకు సర్పంచ్ పదవి బాధ్యతలు నిర్వహించిన సర్పంచ్ ల ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని ఎంపీపీ కొత్త వినిత శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.ఈ అయిదేళ్ళ కాలంలో సర్పంచులు అధికారులతో సమన్వయంగా పనిచేస్తూ జిల్లాలో అభివృద్ధిలో మూడవ స్థానంలో నిలుపడానికి సర్పంచ్ ల కృషి మరువలేనిదని అన్నారు.ప్రజా సేవ చేయడంలో ఎంతో సంతృప్తి కలుగుతుందని,ప్రజా సమస్యలను పరిష్కరించినప్పుడే ఆనందం కలుగుతుందని మండలంలోని ఆయా గ్రామాల మాజీ సర్పంచ్ లు తెలిపారు.ఈ అయిదేళ్ళ కాలంలో భయంకరమైన కరోనా వ్యాధి వ్యాప్తి తమను ఎంత ఇబ్బందులకు గురిచేసినా తాము ప్రజా సమస్యలపై పని చేశామని,గ్రామాల్లో ప్రజలందరు తమకు సహకారాన్ని అందించారన్నారు.గ్రామాల అభివృద్ధికి ప్రజలతోపాటు మండల అధికారులు,పంచాయతీ కార్యదర్శులు అందరు సహకరించారని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో మధుసుదన్ మాట్లాడుతూ ప్రాణాలకు తెగించి ప్రజా సేవ చేసిన సర్పంచ్ ల కు పెండింగులో ఉన్న అభివృద్ధి బిల్లుల విషయంలో అధైర్యపడవద్దని అన్నారు.పెండింగ్ బిల్లుల సమస్యలు పరిష్కరించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న జడ్పీటీసీ గీకుర్ రవీందర్ మాట్లాడుతూ రాజకీయ విభేదాలు ఉన్నప్పటికీ సర్పంచులు అధికారులు సమన్వయంతో పనిచేశారని అన్నారు.ఈ సందర్భంగా బదిలీపై మానకొండూర్ కు వెళ్లిన ఎంపీడీవో నరసయ్య,ఆయా గ్రామాల సర్పంచులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బేతి రాజిరెడ్డి,తహశీల్దార్ ఇ నరేందర్,మానకొండూర్ ఎంపీడీవో ఎం నరసయ్య,ఎంపీవో శ్రావణ్ కుమార్,మండల పరిషత్ కార్యాలయం సూపరింటెండెంట్ ఖాజా మొయినోద్దీన్,ఆయా గ్రామాల ఎంపీటీసీలు,మాజీ సర్పంచులు,పంచాయతీ కార్యదర్శులు,కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సౌమ్య రెండో నెల నుంచి మూడు నెలలకు అడుగు పెట్టబోతున్న సౌమ్యకు శుభాకాంక్షలు



గద్వాల ఫిబ్రవరి 29 (విజన్ ఆంధ్ర ప్రతినిధి ): జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కుంట వీధి 34 వ వార్డుకు చెందిన జర్నలిస్టు కే రవి కుమార్ శ్రీమతి కమలా బాయ్ దంపతుల మొట్టమొదటి ముద్దుల మనుమరాలు సౌమ్య రెండవ నెల పూర్తి చేసుకున్న సందర్భంగా ఎన్నటికీ తరగని ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సుఖశాంతులను ప్రసాదించాలని ఆ భగవంతుని మనస్ఫూర్తిగా కోరుకుంటూ.హృదయ పూర్వక మూడవ నెల శుభాకాంక్షలు

# ఆశిష్ ఆయిల్ అక్రమ రవాణా చేస్తున్న వృద్ధుడు అరెస్టు

## 5,00,000 విలువగల ఒక లీటర్ హాషిష్ ఆయిల్ స్వాధీనం చేసుకున్న మేడ్చల్ ఎస్ ఓ టి పోలీసులు.




కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 29 (విజన్ ఆంధ్ర) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనకాపల్లికి చెందిన కుర్రు శంకర్ రావు అనే 71 సంవత్సరాల వృద్ధుడు దుండిగల్ పోలీస్ స్టేషన్ ప్రాంతంలోని గండ్డిమైసమ్మ వద్ద అనుమానంగా తచ్చాడు తుండగా మేడ్చల్ ఎస్ఓటి బృందం పట్టుకుంది. అనంతరం అతనిని విచారించగా అనుమానం రాకుండా కొత్త తరహాలో స్వీట్ బాక్స్ లో దాచిన 5,00,000 విలువగల ఒక లీటర్ హాశీష్ ఆయిల్ ఉన్నట్లు తెలిసింది. అంతేకాకుండా ఇతనిపై గతంలో ఎన్ సి బి వారు 1.3.2019 న 744.2 కిలోల గంజాయి తో రాజేంద్రనగర్ ఔటర్ రింగ్ రోడ్ దగ్గర పట్టుకుని అరెస్ట్ చేసినట్లు విచారణలో బయటపడ్డది. 4 సంవత్సరాల 7 నెలలు జైలు జీవితం గడిపి గత అక్టోబర్ లో రీలీజ్ ఆయి మళ్లీ హాషీష్ ఆయిల్ స్మగ్లింగ్ చేస్తూ పట్టుబడటం జరిగిందని పోలీసులు తెలిపారు. ఎవరికి అమ్మటానికి ఇక్కడకు వచ్చాడు అనే విషయం దుండ్డిగల్ పోలీసులు విచారిస్తున్నారు. మిగతా వివరాలు తెలియాల్సి ఉంది.

# మీడియా అకాడమీ చైర్మన్‌గా కె.శ్రీనివాస్ రెడ్డి బాధ్యతలు స్వీకరణ



వనపర్తి జిల్లా ఫిబ్రవరి 29 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ గా గురువారం పదవీ బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసరెడ్డిని తెలంగాణ రాష్ట్ర ఐజేయు అధ్యక్షులు వీర హత్ అలీ,వనపర్తి జిల్లా ఐజేయు అధ్యక్షులు మధు గౌడ్, మాజీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, సీనియర్ పాత్రికేయులు మల్యాల బాలస్వామి, హైదరాబాదులో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందించారు. జర్నలిస్టుల గూర్చి అపార అనుభవం ఉన్న శ్రీనివాస్ రెడ్డి మీడియా అకాడమీ చైర్మన్ గా నియమాకం కావడం జర్నలిజనికే పెద్ద గుర్తింపు అని వారు అన్నారు. జర్నలిస్టుల సమస్యల పట్ల ప్రభుత్వంతో మాట్లాడి సమస్యలను తీర్చాలని వారు ఆయనను కోరారు.

# ధరణి దరఖాస్తులను మార్చి, 9 వరకు పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్

గద్వాల ఫిబ్రవరి 29(విజన్ ఆంధ్ర): నిర్దేశించిన సమయంలో ధరణి దరఖాస్తులను మార్చి, 9 వరకు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్ అన్నారు.గురువారం కలెక్టర్ కార్యాలయంలోని కన్ఫరెన్స్ హాలులో అన్ని మండలాల తహసీల్దారులు, డిప్యూటీ తాసిల్దారులతో ధరణి పెండింగ్ కేసులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ధరణి సమస్యల సత్వర పరిష్కారం కోసం అధికారాలను బదలాయించి తాసిల్దారులు, ఆర్డీవోలకు బాధ్యతలు అప్పుజెప్పినట్లు ఆయన తెలిపారు. సమస్యాత్మక ధరణి కేసులు మాత్రమే జిల్లా కలెక్టర్ పరిశీలిస్తారని అన్నారు. మార్చి, 9వ తేదీ వరకు తహసీల్దార్ లాగిన్ లో ఉన్న అన్ని ధరణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. అందుకు అవసరమైన టీమ్ లను ఏర్పాటు చేసుకొని పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మండలాల వారిగా పెండింగ్లో ఉన్న ధరణి దరఖాస్తులను కలెక్టర్ సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ( రెవెన్యూ ) మునిని వెంకటేశ్వర్లు, కలెక్టర్ కార్యాలయం ఏ ఓ భద్రప్ప, అన్ని మండలాల తహసీల్దార్ లు డిప్యూటీ తహసీల్దార్ లు పాల్గొన్నారు.




EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.